Volume-6 Issue-3

అమెరికా
# తెలుగు పత్రిక
తెలుగువారి మానస పుత్రిక

AMERICA TELUGU PATRIKA

తెలుగువారి సేవలో ముప్పై ఎనిమిది వసంతాలు
38 YEARS

FREE COPY
www.telugupatrika.net
MARCH 2022

**అమెరికాలో ప్రచురితమవుతున్న తొలి తెలుగు సంపూర్ణ, సచిత్ర, సంప్రదాయ, సాంస్కృతిక మాసపత్రిక**



## సమతామూర్తి ఆధ్యాత్మిక ఖ్యాతి
లోపలి పేజీల్లో..

## ఘన ఫాల్గుణం
మాసం.. విశేషంలో..

## శివ మహా మంత్రాలు
లోపలి పేజీల్లో..

SLR MORTGAGE

Real Taste of Homeland

DESI BROTHERS
FARMERS MARKET

INDIACO
NOBODY GIVES YOU INDIA LIKE WE DO!

ఇది మన పత్రిక ఆదరించండి! ఆశీర్వదించండి!! అభిప్రాయాలు తెలపండి!!!

International Groceries ▸ Garden Fresh Vegetables ▸ Pooja Samagri ▸ Frozen Foods from all Leading brands ▸ Unmatched Selection and Service

Suvidha
INTERNATIONAL MARKET
The convenience you can trust!

3495 Peachtree PKWY, Suite 105
Suwanee, GA - 30024, Ph: 770-292-1992

2821 Chastain Meadow PKWY,
Marietta, GA 30066. Ph: 770-419-7112

10008 University City Blvd,
Charlotte, NC 28213, Ph: 704-837-1570

3735 Davis Drive, Ste 101, Morrisville,
NC 27560, Ph: 919-650-1436

670 N Main Street, Suite 113,
Alpharetta, GA 30009, Ph: 770-999-9585

# It's love at first sight at Highglow!





Highglow

Follow us @highglowus

**ATLANTA**
1709 CHURCH STREET. SUITE C.
DECATUR. GEORGIA 30033
Call: 404-296-2714

**DETROIT**
28231 FORD ROAD.
GARDEN CITY. MICHIGAN 48135
Call: 734-422-6810

**LOS ANGELES**
18644-A PIONEER BOULEVARD.
ARTESIA. CALIFORNIA 90701
Call: 562-402-0112


www.telugupatrika.net

# FAMILY PRACTICE CENTER

## *"The Highest-Rated Primary Care Practice In Georgia"*

## *Same Day Appointments*

### *We Offer:*

*Annual physical/Wellness Exam, Medicare Wellness , Diabetes*
*Hypertension, High Cholesterol , Thyroid problems,*
*Smoking cessation, ADHD/Anxiety/Depression*
*Weight management, Acute and chronic medical care*
*Joint injections , Skin lesion removal*
*Immunizations including Flu and Moderna COVID vaccines*
*Telehealth and Same day appointments available*
*On site X-ray and blood work*
*In house Ultrasound and Echocardiogram available*

FamilyPracticeCenterPC.com . 404.256.1727
Sandy Springs | Alpharetta | Canton | Cumming

2860 Ronald Reagan Blvd
Suite 200 Cumming, GA 30041



**Parth Bhavsar, MD (Cumming)**

**Preventative Care**
**Chronic Medical Conditions**
**Behavioral Health**
**Full Spectrum Family Medicine**
**Speaks Hindi, Gujarati and Urdu**

**Contact Family Practice Center to schedule an appointment with Dr. Bhavsar today!**

www.telugupatrika.net

# Shipping to INDIA?

**Universal Relocations**
*the 'ONE-STOP' relocation service*



USA ❖ GEORGIA ❖ TEXAS ❖ NEW JERSEY ❖ CALIFORNIA ❖ MARYLAND

INDIA: ❖ Hyderabad ❖ Delhi ❖ Banglore ❖ Chennai ❖ Mumbai



Moving Boxes/ Furniture/ TV to India



Door to Door Service at affordable price.

*Email to:* usasales@universalrelocations.com

*Website :* www.universalrelocations.com




***Start booking now***
***Call us..***
***USA Toll Free :***
**1-888-323-7356**

AMSA American Moving & Storage Association · FAIM PLUS FIDI ACCREDITED INTERNATIONAL MOVER · CERTIFIED PROMOVER · IAM · IPATA · A+ BBB ACCREDITED BUSINESS

www.telugupatrika.net




www.telugupatrika.net




www.telugupatrika.net

## WE CLOSE ON MOST HOME LOANS IN 30 DAYS OR LESS.

- Get into your dream home faster
- Reduce unnecessary stress and anxiety
- Peace of mind knowing your low rate won't change

## GIVE US A CALL TODAY.



Gautam Kota
(w) 770-702-0291
(c) 214-725-1619
info@surefundmortgage.com
www.surefundmortgage.com
NMLS: 293014

EQUAL HOUSING LENDER

SURE FUND MORTGAGE INC, 35653, 768442, 3971 NEMOURS TRL NW, KENNESAW, GA 30152, SREENIVASA G KOTA, RESIDENTIAL MORTGAGE LOAN ORIGINATOR, 49034, 293014, 3971 NEMOURS TRL NW, KENNESAW, GA 30152, SURE FUND MORTGAGE INC, 4433 PUNJAB WAY, SUITE 302, FRISCO, TX 75033, 768442 , RESIDENTIAL MORTGAGE LOAN COMPANY, SREENIVASA G KOTA, RESIDENTIAL MORTGAGE LOAN ORIGINATOR, 293014, SURE FUND MORTGAGE INC, 4433 PUNJAB WAY, SUITE 302, FRISCO, TX 75033.THE PRINCIPAL, INTEREST AND MI PAYMENT ON A $200,000 30-YEAR FIXED-RATE LOAN AT 2.75% AND 97% LOAN-TO-VALUE (LTV) IS $889.81. THE ANNUAL PERCENTAGE RATE (APR) IS 3.230% WITH ESTIMATED FINANCE CHARGES OF $5,600. . THE PRINCIPAL AND INTEREST PAYMENTS, WHICH WILL CONTINUE FOR 360 MONTHS UNTIL PAID IN FULL, DO NOT INCLUDE TAXES AND HOME INSURANCE PREMIUMS, WHICH WILL RESULT IN A HIGHER ACTUAL MONTHLY PAYMENT. RATES CURRENT AS OF 8/16/2021. SUBJECT TO BORROWER APPROVAL.




www.telugupatrika.net

www.telugupatrika.net



"భక్తి,
జ్ఞానం, నిర్వ్యామోహం,
ఆత్మశరణాగతి,
ఆత్మసాక్షాత్కారం మొదలైన
విషయాల సమ్మిళితమే నా
రూపం. నన్ను నిరంతరం
ధ్యానిస్తే తొలుత గురువుపై, తదుపరి
భగవంతునిపై గురి కుదురుతుంది"

– శ్రీ షిర్డీ సాయిబాబా

## మార్చి 2022 – ముఖ్య తేదీలు

| | |
|---|---|
| మార్చి 1 | మాస శివరాత్రి |
| | మహా శివరాత్రి |
| | కృష్ణాంగరక చతుర్దశి |
| మార్చి 2 | అమావాస్య |
| | ద్వాపర యుగాది |
| మార్చి 3 | ఫాల్గుణ మాసం ఆరంభం |
| | చంద్ర దర్శనం |
| మార్చి 4 | రామకృష్ణ పరమహంస జయంతి |
| మార్చి 5 | పూర్వాభాద్ర కార్తె |
| మార్చి 6 | చతుర్థి |
| | పుత్ర గణపతి వ్రతం |
| | తిల చతుర్థి |
| మార్చి 7 | శ్రీ కంఠ జయంతి |
| మార్చి 8 | స్కంధ షష్టి |
| | అంతర్జాతీయ మహిళా దినోత్సవం |
| మార్చి 14 | అమలకి ఏకాదశి |
| | నృసింహ ద్వాదశి |
| | మీన సంక్రమణం |
| మార్చి 15 | ప్రదోష వ్రతం |
| | నృసింహ ద్వాదశి |
| | గోవింద ద్వాదశి |
| మార్చి 16 | దక్షిణ భారత కామ దహనం |
| | పొట్టి శ్రీరాములు జయంతి |
| మార్చి 17 | చోటీ హోళీ (హోళికా దహన్) |
| | లలిత కాంత్యాఖ్య దేవీ వ్రతం |
| మార్చి 18 | హోళీ పౌర్ణమి |
| | వసంత పూర్ణిమ |
| | శ్రీలక్ష్మీ జయంతి |
| | చైతన్య మహాప్రభు జయంతి |
| మార్చి 21 | సంకష్టహర చతుర్థి |
| | గురుమౌఢ్యమి త్యాగం |
| మార్చి 22 | రంగ పంచమి |
| మార్చి 24 | త్రిస్రోష్టకములు |
| మార్చి 28 | పాప విమోచన ఏకాదశి |
| | కామద ఏకాదశి |
| మార్చి 29 | ప్రదోష వ్రతం |
| మార్చి 30 | మాస శివరాత్రి |




## ఉత్తరాయణం

### భీష్మ నీతి

కళ్లెదుట అన్యాయం జరుగుతుందని తెలుసు.. కానీ, దుర్యోధనుడి ఉప్పు తిన్న పాపానికి పాండవులకు న్యాయం చేయలేని దైన్యం.. అంపశయ్యపై మృత్యువు కోసం ఎదురుచూపు.. చివరకు ధర్మం నెరిగిన భీష్మ పితామహుడు పాండవులకు రాజనీతిని, రాజధర్మాలను బోధించిన తీరు అమోఘం. తెలుగు పత్రిక ఫిబ్రవరి సంచికలో అందించిన భీష్మ ఏకాదశి పర్వాల విశేషాలు ఎంతగానో బాగున్నాయి.

**– విజయ్‌భాస్కర్, చందుపట్ల వెంకట మోహన్‌కృష్ణ, ఎస్.రామ్మోహనరావు, ఎస్ఎస్ఆర్ అనిల్‌కుమార్, శశిధర్, మరికొందరు ఆన్‌లైన్ పాఠకులు**

### అమోఘం..

తెలుగు పత్రిక ఫిబ్రవరి సంచికలో ప్రతి పేజీలో అందించిన సూర్య భగవానుడి విశేషాలు బాగున్నాయి. మాఘ మాసం స్నానాల ప్రాముఖ్యం, రథ సప్తమి సంగతులు చదివి కొత్త విషయాలు తెలుసుకున్నాం. ప్రతి సంచికను ప్రత్యేకంగా తీసుకువస్తున్నందుకు అభినందనలు.

**– కృష్ణమిలన్– అట్లాంటా, మాధవరావు– విశాఖపట్నం, ధర్మసాగర్– హైదరాబాద్,**

### మాఘ రామాయణం

రామాయణంలోని ముఖ్య ఘట్టాలన్నీ మాఘ మాసంలోనే చోటుచేసుకున్నాయనే వివరాలు బాగున్నాయి.

**– చంద్రశేఖర్, తిరుపతి**

## ఈ నెల సంచికలో


మంథర
రామాయణంలో ఓ దుష్ట పాత్ర. 16

కోటప్పకొండకు వస్తానని.. 18

నైవేద్యం.. పంచామృతం 20





శివ మహా మంత్రాలు 22

భరతుడిని అందించిన ధన్యుడు 24





సమతామూర్తి ఆధ్యాత్మిక ఖ్యాతి 25

ఓరి దేవుడో..!? 42

శివుడు శ్మశానవాసుడెందుకయ్యాడు? 48

రోకలికి చిగుళ్లు మొలుస్తాయా? 52

ఘన ఫాల్గుణం 56

మహేశా పాపవినాశా 66

ప్రేమంటే.. ఏమిటంటే.. 67



### Disclaimer Notice

Vidya Graphics Inc and / or Telugu Patrika, reserves the right to refuse advertisements for any reason. All prices of Advertisement are subject to change and on availability. The publishers of this magazine assume no responsibility for statements made by their advertisers, nor do they assume responsibility for statements / opinions expressed or implied in the columns / articles of the magazine. No part of this publication may be reproduced or transmitted in any form or by any mans, electronic or mechanical, without the permission from Vidya Graphics Inc or Telugu patrika. Advertising copy, logos, photos, and artwork appearing in the advertisements are the sole responsibility of individual advertisers, not of Vidya Graphics Inc or Telugu Patrika Magazine. All ediotorial photos are licensed under their respective owners.




ధైర్యం లేకుంటే మనిషి ఏరంగంలోను విజయం సాధించలేడు.




www.telugupatrika.net

www.telugupatrika.net March 2022 Volume:6 Issue:3

అమెరికా తెలుగు పత్రిక
తెలుగువారి మానస పుత్రిక

మన తెలుగు... మన వెలుగు

ఎడిటర్: డా॥ కుమార్ అన్నవరపు Ph.D. (Journalism)
అసోసియేట్ ఎడిటర్: రాజేశ్వరి అన్నవరపు M.A. (Telugu)

సంపాదకీయం

# విశ్వమంతా ఈశ్వర రూపమే!

అమావాస్య ముందు వచ్చే కృష్ణ పక్ష చతుర్దశి శివుడికి మహా ప్రీతికరమైన రోజు. అందుకే ప్రతి మాసంలోనూ వచ్చే కృష్ణ పక్ష చతుర్దశిని మాస శివరాత్రిగా వ్యవహరిస్తారు. ఆ రోజు శివుడిని భక్తితో కొలుస్తారు.

ఇక, ఏడాది పొడవునా వచ్చే శివరాత్రులలో మాఘ మాసంలో వచ్చే శివరాత్రి మహిమాన్వితమైనది.

కాబట్టి దీనిని మహా శివరాత్రి అంటారు.

దీనిని పెద్ద పండుగలా జరుపుకుంటారు.

సాధారణంగా పండుగలంటే ప్రతి ఇంటా పిండివంటలు ఘుమఘుమలాడుతాయి.

కానీ, మహా శివరాత్రి మానసిక పర్వం. ఆ రోజున ఉండే ఉపవాస, జాగరణలతో మనసు శివ సాయుజ్యానికై తపిస్తుంది.

స్కంద పురాణం ప్రకారం– శివరాత్రులు ఐదు రకాలు–

1. నిత్య శివరాత్రి, 2. పక్ష శివరాత్రి, 3. మాస శివరాత్రి, 4. యోగ శివరాత్రి, 5. మహా శివరాత్రి.

వీటిలో మహా శివరాత్రి శివపూజకు ఉద్దిష్టమైనది.

మనకున్న దైవాలలో, దేవుళ్లలో పరమశివుడు భోళా శంకరుడు.

పరమేశ్వరుడు సర్వవ్యాప్తమై ఉన్నాడు.

అందరు దేవతలను మనేం ఆలయాల్లో విగ్రహాల రూపంలో పూజిస్తాం. కానీ,



శివుడిని లింగ రూపంలో పూజిస్తాం.

శివుడిని లింగరూపంలో పూజించడానికి కారణం– శివుడికి ఒక ముఖం అంటూ లేదు. పంచభూతాల్లోనూ ఆయన ఇమిడి ఉన్నారు. అంటే, విశ్వమంతటా ఆయన రూపంలో వ్యాపించి ఉంది. అందుకే ఆయన ఉనికికి గుర్తుగా వాయులింగం, అగ్ని లింగం, జలలింగం, పృథ్వీలింగం, ఆకాశ లింగం.. రూపాల్లో ఆయనను కొలుస్తారు.

శివుడు శుభకరుడు... సుందరుడు.. సత్య స్వరూపుడు. శివం అంటే శుభం. చైతన్యం కూడా.

ఆధ్యాత్మిక సాధకుడికి నిత్య సుఖాన్ని, ఆనందాన్ని, అద్భుతమైన శక్తిని ఇచ్చే వాడు శివుడే. కాలకూటాన్ని కంఠంలో పెట్టుకున్న ఆయన కథలు, లీలలు మనసును ఆధ్యాత్మిక జగత్తులో విహరింప చేస్తాయి.

శివుడంటే కైలాసంలో కూర్చుండే వాడు కాదు. నీలో, నాలో, మనందరిలో చైతన్య రూపంలో ఉన్న వాడే శివుడు. అందుకే, ఈశావస్యోపనిషత్తులో– 'ఈశావాస్య మిదం సర్వం యత్కించ జగత్యాం జగత్' అని వర్ణించారు.

**అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు**

– కుమార్ అన్నవరపు
రాజేశ్వరి అన్నవరపు

www.telugupatrika.net

email: vidyagraphicsusa@gmail.com, telugupatrikausa@gmail.com
**Telugu patrika** (USPS # pending), March 2022, Volume 6, Issue 3 is published monthly by Telugu Patrika, 2105 Matthews view, Cumming, GA 30041. Application to Mail at Periodicals Prices Pending at Cumming, GA.
POSTMASTER: Send address changes to Telugu Patrika, 2105 Matthews View, Cumming GA 30041.

# Immigration Attorneys

MANJI LAW, P.C.

315 W. Ponce de Leon Ave.
Suite 400
Decatur, GA 30030

## EMPLOYMENT BASED IMMIGRATION:

- H-1B
- L1
- Labor Certification (PERM) Process
- I-140 Petition
- Adjustment of Status
- National Interest Waiver
- E-1/E-2 (Treaty Trade/Investor)
- EB-5
- B-1/B2 (Business/Visitor)
- F-1 Status

## FAMILY BASED IMMIGRATION:

- Marriage- Based Green Card
- Adjustment of Status through Family
- Consular Process
- Special Categories (VAWA, K or V Visa, or Widow(er) of USC)

## NATURALIZATION - BECOME A NATURALIZED U.S. CITIZEN:

- If you Have Been a Lawful Permanent Resident ("LPR") for Five Years
- Are a LPR Married to a U.S. Citizen ("USC") for 3 Years
- U.S. Military Members are often Eligible for Expedited Naturalization
- Through your parents

## REMOVAL DEFENSE - YOU MAY BE ELIGIBLE FOR:

- Relief from Removal
- Bond or Parole
- Cancellation Under the Violence Against Women Act ("VAWA")
- Protection Under the Convention Against Torture ("CAT")
- or Other Defenses

**Email attorney Navneet Sharma at navneet@manjilaw.com or call (470) 231-2669 to book a consultation.**





www.telugupatrika.net

అమెరికా **తెలుగు పత్రిక**

తెలుగువారి మానస పుత్రిక

www.telugupatrika.net

2022 2022

# మార్చి - 2022

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
|  |  | **1**<br>మాఘము<br>బ.చతుర్దశి.14:30<br>ధనిష్ఠ.17:18<br>దు.09:24-10:10<br>23:34-00:24+<br>వ.00:09(+)-<br>01:40+ | **2** ●<br>మాఘము<br>బ.అమావాస్య.12:34<br>శతభిష.16:07<br>దు.12:27-13:13<br>వ.22:20-23:54 | **3**<br>ఫాల్గుణము<br>శు.పాడ్యమి.11:06<br>పూర్వాభాద్ర.15:26<br>దు.10:54-11:40<br>15:31-16:17<br>వ.01:00(+)-<br>02:36+ | **4**<br>ఫాల్గుణము<br>శు.విదియ.10:15<br>ఉత్తరాభాద్ర.15:22<br>దు.09:21-10:07<br>13:13-13:59<br>వ.03:40(+)-<br>05:19+ | **5**<br>ఫాల్గుణము<br>శు.తదియ.10:05<br>రేవతి.15:59<br>దు.07:01-07:47<br>07:47-08:34 |
| **6**<br>ఫాల్గుణము<br>శు.చతుర్థి.10:41<br>అశ్విని.17:21<br>దు.17:05-17:52<br>వ.13:07-14:49<br>03:46(+)-05:31+ | **7**<br>ఫాల్గుణము<br>శు.పంచమి.12:02<br>భరణి.19:24<br>దు.13:12-13:59<br>15:32-16:19 | **8**<br>ఫాల్గుణము<br>శు.షష్ఠి.14:01<br>కృత్తిక.22:01<br>దు.09:18-10:05<br>23:34-00:23+<br>వ.08:43-10:29 | **9**<br>ఫాల్గుణము<br>శు.సప్తమి.16:26<br>రోహిణి.01:00+<br>దు.12:25-13:12<br>వ.16:01-17:49 | **10**<br>ఫాల్గుణము<br>శు.అష్టమి.19:04<br>మృగశిర.04:06+<br>దు.10:50-11:37<br>15:33-16:20<br>వ.07:19-09:08 | **11**<br>ఫాల్గుణము<br>శు.నవమి.21:37<br>ఆరుద్ర.పూర్తి<br>దు.09:15-10:02<br>13:11-13:59<br>వ.13:31-15:19 | **12**<br>ఫాల్గుణము<br>శు.దశమి.23:51<br>ఆరుద్ర.07:02<br>దు.06:52-07:39<br>07:39-08:27<br>వ.20:19-22:05 |
| **13**<br>ఫాల్గుణము<br>శు.ఏకాదశి.02:35+<br>పునర్వసు.10:36<br>దు.18:09-18:56<br>వ.19:17-21:01 | **14**<br>ఫాల్గుణము<br>శు.ద్వాదశి.03:42+<br>పుష్యమి.12:38<br>దు.14:11-14:59<br>16:34-17:22<br>వ.02:11(+)-<br>03:53+ | **15**<br>ఫాల్గుణము<br>శు.త్రయోదశి.4:09+<br>ఆశ్లేష.14:03<br>దు.10:11-10:59<br>00:34(+)-01:22+<br>వ.02:27(+)-<br>04:06+ | **16**<br>ఫాల్గుణము<br>శు.చతుర్దశి.03:59+<br>మఖ.14:51<br>దు.13:22-14:10<br>వ.22:55-00:32+ | **17** ○<br>ఫాల్గుణము<br>శు.పౌర్ణమి.03:17+<br>పూ.ఫల్గుని.15:04<br>దు.11:46-12:34<br>16:35-17:23<br>వ.22:11-23:46 | **18**<br>ఫాల్గుణము<br>బ.పాడ్యమి.02:07+<br>ఉత్తర.ఫల్గుని.14:48<br>దు.10:09-10:57<br>14:10-14:58<br>వ.22:58-00:31+ | **19**<br>ఫాల్గుణము<br>బ.విదియ.00:36+<br>హస్త.14:08<br>దు.07:43-08:31<br>08:31-09:19<br>వ.21:49-23:21 |
| **20**<br>ఫాల్గుణము<br>బ.తదియ.22:50<br>చిత్త.13:10<br>దు.18:12-19:01<br>వ.18:30-20:01 | **21**<br>ఫాల్గుణము<br>బ.చతుర్థి.20:54<br>స్వాతి.12:01<br>దు.14:09-14:58<br>16:35-17:24<br>వ.17:19-18:50 | **22**<br>ఫాల్గుణము<br>బ.పంచమి.18:51<br>విశాఖ.10:44<br>దు.10:05-10:54<br>00:33(+)-01:20+<br>వ.14:30-16:01 | **23**<br>ఫాల్గుణము<br>బ.షష్ఠి.16:46<br>అనురాధ.09:23<br>దు.13:20-14:09<br>వ.14:39-16:10 | **24**<br>ఫాల్గుణము<br>బ.సప్తమి.14:39<br>జ్యేష్ఠ.08:00<br>మూల.06:37+<br>దు.11:41-12:30<br>16:36-17:25<br>వ.15:32-17:03<br>05:07(+)-06:37+ | **25**<br>ఫాల్గుణము<br>బ.అష్టమి.12:34<br>పూర్వాషాడ.05:17+<br>దు.10:02-10:51<br>14:08-14:58<br>వ.15:41-17:12 | **26**<br>ఫాల్గుణము<br>బ.నవమి.10:31<br>ఉత్తరాషాడ.04:02+<br>దు.07:33-08:22<br>08:22-09:12<br>వ.12:52-14:23 |
| **27**<br>ఫాల్గుణము<br>బ.దశమి.08:34<br>ఏకాదశి.06:45+<br>శ్రవణ.02:54+<br>దు.18:16-19:05<br>వ.07:51-09:22<br>06:45(+)-08:17+ | **28**<br>ఫాల్గుణము<br>బ.ద్వాదశి.05:08+<br>ధనిష్ఠ.01:58+<br>దు.14:08-14:57<br>16:37-17:26 | **29**<br>ఫాల్గుణము<br>బ.త్రయోదశి.03:49+<br>శతభిష.01:19+<br>దు.09:58-10:48<br>00:33(+)-01:19+<br>వ.08:58-10:32 | **30**<br>ఫాల్గుణము<br>బ.చతుర్దశి.02:52+<br>పూర్వాభాద్ర.01:01+<br>దు.13:17-14:07<br>వ.07:38-09:13 | **31** ●<br>ఫాల్గుణము<br>బ.అమావాస్య.02:23+<br>ఉత్తరాభాద్ర.01:10+<br>దు.11:37-12:27<br>16:37-17:27<br>వ.10:40-12:17 | | |

## పండగలు

1. శివరాత్రి 4.రామకృష్ణ పరమహంస జయంతి 8. స్కంధ షష్ఠి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం, 16.దక్షిణ భారత కామ దహనం, పొట్టి శ్రీరాములు జయంతి, 18. హెూలీ పౌర్ణమి, వసంత పూర్ణిమ, 22. రంగ పంచమి

www.telugupatrika.net



చేసిన మేలుకి కీడును తలపెట్టడం రాక్షసత్వం.

# REFINANCE AT A LOWER RATE



## Mortgage Interest Rates Drop to Historic Lows!

Act quickly -before rates go back up.
**CALL TODAY!**

**Ramesh Bodhireddy**
Mortgage Loan Originator, NMLS: 1837505
SLR Mortgage, Inc.
Tel: **678-982-5858**
Ramesh@SLRMortgage.com
4080 McGinnis Ferry Rd, Suite 1308,
Alpharetta GA 30005
www.SLRMortgage.com

SLR MORTGAGE

Now is the perfect time to refinance into a low 30-year fixed rate mortgage. If you have an ARM, a higher fixed-rate mortgage, or a first and second mortgage that you'd like to consolidate into one loan, then you should call immediately!

### Call Today for Pre-Approval or for free rate quotes on your

- Purchases
- Refinances
- New Construction Loans
- Zero Closing cost Loans
- Commercial Loans

**www.SLRMortgage.com**
is your online resource for personalized mortgage solutions, fast customized quotes, great rates, & service with integrity. We will help you navigate the Mortgage maze,make sure all the legalities are competently handled so that the closing goes smoothly and you can take possession of your new castle!

www.telugupatrika.net



ముద్దులొలికే పిల్లలకు ముద్దు ముద్దు అయిన పేర్లు పెడితే.. ఆ పేర్లతో పిలిస్తే లభించే మురిపమే వేరు. అందుకే మీ కోసం దేవతా స్తోత్రాలు, శ్లోకాలు అన్వేషించి, దైవ సంబంధమైన పేర్లను అందిస్తున్నాం. ఇవి మీ పిల్లల అందాన్ని మరింత ఇనుమడింప చేయడమే కాదు.. మీ పిల్లలకు, మీకు కూడా మరింత 'పేరు' తెస్తాయి. ప్రయత్నించి చూడండి..

# జ్ఞాపిక.. గీతిక.. తన్విక

www.telugupatrika.net

| | | | | | |
|---|---|---|---|---|---|
| అనూస్ | ఇందూజ | కౌశల్ | జాన్వి | ప్రణవి | రేస్వంత్ |
| అభి | ఇందు | గగన్ | జస్విత | భవేష్ | రిత్విక్ |
| అవిష్ | ఈశ్ | గీర్వాని | జోస్య | భవేషి | రిషిత |
| అలంకృత | ఈషా | జ్ఞానాశ్రిత | తన్మయ్ | భావని | రేష్మా |
| కృతి | ఈషన్ | గీతిక | తమన్ | భావన | రిత్విక |
| అర్చిత | ఈక్ష | జ్ఞాపిక | తన్వి | భువి | రూపాలి |
| అమీర | ఈస్వరిత | గ్రితిక | త్రిలేఖ | భవ్య | |
| అనిక | ఉజ్జిత్ | చక్రి | తన్విక | భువిక | |
| ఆద్విక్ | ఉజ్వల్ | చర్విత | నిషిక్ | యువ | |
| ఆయుష్ | ఉదయ | చేతన | నిశాంత్ | యశ్వంత్ | |
| ఆహాస్ | ఉపాసన | చైత్ర | ప్రణీత | యామిని | |
| హాస్ | ఉపజ్ఞ | జగత్ | ప్రణీత్ | యసిక | |
| ఆద్య | ఓంకారి | జయ్ | పీయూష్ | యుక్త | |
| ఆశ | ఐక్య | జితిన్ | ప్రణతి | యషిత | |
| ఆద్విక | చిహ్నా | జోష్ | పరిమ | రోహన్ | |
| ఆహ్నా | క్రిష్ | జై | పరిమళ | రిషి | |
| ఆన్వి | క్రుతిక | జాను | పుష్ప | రణ్వీర్ | |







మార్పుకి మొదటి మెట్టు ఆత్మవిమర్శ.




- Purchases
- Refinances
- Commercial Loans

Shiva Vure
MLO, NMLS#1876791-GA#68098
Cell: 424.225.1656
www.sslendinginc.com
sslendinginc@gmail.com

SS Lending Inc
Connecting the Dots..

1770 Dahlia Dr, Cumming, GA -30040 NMLS#1885335-GA#68077 Ph:678.956.5969

www.telugupatrika.net

# మంథర



మంథర రామాయణంలో ఓ దుష్ట పాత్ర. దశరథుని భార్య కైకేయికి ఈమె సేవకురాలు. దశరథునితో పెళ్లి కాక ముందు నుంచే మంథర కైకేయికి పరిచారికగా ఉండేది. వివాహానంతరం కూడా కైకేయి ఈమెను అయోధ్యకు తెచ్చుకుంది.

మంథర ఆలోచనలన్నీ భయంకరంగా ఉంటాయి. స్వభావం అసహ్యకరమైనది. కపటబుద్ధి గల మహిళ. తన వాక్చాతుర్యంతో కపటాలను, కుతంత్రాలను విషంలా ఎక్కించడంలో మేటి. తను అనుకున్నది సాధించడానికి లేదా పొందడానికి తన మాయ మాటలతో ఎటువంటి మార్గాన్ని అయినా తనకు అనుకూలంగా మలచుకోవడంలో దిట్ట. తను అనుకున్న దానికి బలం చేకూర్చడానికి నిరంతరం పథకాలు పన్నుతూనే ఉంటుంది.

దశరథుడికి తన భార్యలందరిలో కౌసల్య అంటే అమిత ప్రేమ. కైకేయి నిరాదరణకు గురైతే తనకు దశరథుని కొలువులో స్థానం ఉండదనే దుగ్ధతో ఆమె నిరంతరం కైకేయికి పాడు మాటలు నూరిపోస్తుండేది. కౌసల్యతో ఎప్పటికైనా ముప్పేనని చెబుతూ ఆమె పట్ల కైకేయిలో అభద్రతను, అసూయను కలిగిస్తుండేది. అందుకోసం ఏం మాట్లాడటానికైనా వెనుకాడేది కాదు.

ఒకరోజు దశరథుని నలుగురు పుత్రులు పుల్ల బాణాలతో ఆడుకుంటున్నారు. ఆటలో భాగంగా రాముడు చిన్న తమ్ముడైన భరతుడితో పరుషంగా మాట్లాడతాడు. అది గమనించిన మంథర రాముడిని వారిస్తుంది. సేవకురాలైన మంథర తనతో మాట్లాడిన తీరు నచ్చని బాల రాముడు ఆమెను పుల్ల బాణంతో వెనుక నుంచి కొట్టి , ఆమె రూపాన్ని వెక్కిరిస్తాడు. దీంతో మనస్తాపానికి గురైన మంథర కంటతడి పెడుతూ తన నివాసానికి వెళ్లిపోతుంది. అయితే ఇంత జరుగుతుందని ఊహించని చిన్ని రాముడు, పశ్చాత్తాపంతో 'విషయం ఎంత చిన్నగా లేదా అప్రధానంగా కనిపించినా, అన్ని జీవులతో ఎల్లప్పుడూ దయ చూపిస్తాను' అని ప్రమాణం చేస్తాడు. కానీ, మంథర శాంతించకపోగా, రాముడిపై మరింత కోపం పెంచుకుంటుంది.

రాముడు పెద్దవాడైతే సింహాసనాన్ని తప్పక అధిష్టిస్తాడని భావించిన ఆమె అందుకు ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తుంది. ఈ క్రమంలోనే కైకేయిని వివాహం చేసుకున్నప్పుడు దశరథుడు, ఆమెకు పుట్టిన కుమారుడినే రాజును చేస్తానని రహస్యంగా వాగ్దానం చేస్తాడు. ఇది కైకేయి ఓ సందర్భంలో మంథరకు చెబుతుంది. దీంతో మంథర ఆ వాగ్దానం విషయాన్ని కైకేయికి గుర్తుచేసి, ఆమె మనసు విరుస్తుంది. రాముడికి పట్టాభిషేకం జరుగుతున్న సమయంలో తన కుతంత్రాన్ని పారించి భరతుడికి పట్టాభిషేకం చేయించాలని దశరథుడిని కోరాలని కైకేయిపై ఒత్తిడి తెస్తుంది. ఈ విధంగా మంథర తన కుయుక్తులతో కైకేయి మనసు విరిచి, శ్రీరాముడు పద్నాలుగేళ్ల వనవాసానికి వెళ్లేలా చేస్తుంది. ఈ విధంగా రాముడు అరణ్యవాసం చేయడానికి ప్రధాన కారణంగా మంథర నిలిచిపోయింది.

## ఓం నమ: శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

## శివుడి తల్లి ఎవరు?




మహిళ మూలకంగా శివుడు పుట్టలేదు. మరి బాల్యంలో ఆయన ఆలనపాలన ఎవరు చూశారు? కృష్ణుడికి యశోద మాదిరిగా శివుడికీ ఓ పెంపుడు తల్లి ఉంది. ఆమె- బొజ్జ మహాదేవి. ఆమెనే ముత్తవ్వ అనీ అంటారు. బొజ్జ మహాదేవి అభవుడైన శివుడిని చేరదీసి, తల్లి లేని శివుడికి తానే తల్లిలా మారి సపర్యలు చేసింది. ఆ అమ్మకు శివుడు ఒక పరీక్ష పెడతాడు. కావాలనే నోటికి ముల్లు రోగం తెచ్చుకుని విలవిల్లాడి పోతాడు ఒకసారి. తల్లి పాలు తాగడానికి కూడా నోరు తెరవడం లేదు. దీంతో బొజ్జ మహాదేవి తల్లడిల్లుతుంది. పాలు తాగకుంటే బిడ్డ బతకడు. బిడ్డ లేని బతుకెందుకని ఆమె ప్రాణ త్యాగానికి సిద్ధపడుతుంది. ఆమె ప్రేమకు లొంగిపోయిన శివుడు తన నిజ రూపాన్ని ప్రదర్శించి, నీ అమ్మ ప్రేమ ముందు నేను ఓడిపోయాను.. ఏ వరం కావాలో కోరుకో' అంటాడు. నిండు నూరేళ్లు నువ్వు చల్లగా ఉంటే చాలని ఆ తల్లి అంటుంది. దీంతో, నీలాంటి తల్లి ఏ బిడ్డ పక్కనుంటే ఆ బిడ్డకు ఎలాంటి రోగాలు దరిచేరవని, మూడు లోకాలకు తండ్రినైన తనకే నువ్వు తల్లివయ్యావు కాబట్టి నువ్వు 'ముత్తవ్వ'గా ప్రసిద్ధి చెందుతావని శివుడు బొజ్జ మహాదేవికి వరమిచ్చాడు.

www.telugupatrika.net



ధనికులను నిర్మూలిస్తే పేదలు అభివృద్ధి చెందుతారన్నది అసందర్భం.

**ITA IncorpTaxAct**

Fast | Accurate | Professional

The Legal process of creating a company can be lengthy and complicated. We will handle the many forms and requirements of legal documents allowing you to focus on the other aspects of your new business.

Want to open a INC., LLC., or Non-profit? Let us handle the legal process!

Create your new company for only $150!



Umang Thakkar

**Call 770-682-3119 to schedule a FREE CONSULTATION and FREE TAX PLANNING Session today**



- Individual Taxes
- Corporate Taxes
- Tax Planning
- Representation
- Audit Support
- Foreign Assets & Income Reporting
- Accounting services
- Payroll Services
- Sales Tax Returns
- Incorporation
- Corporate Compliance
- Registered Agent

www.incorptaxact.com
umang@incorptaxact.com

4080 McGinnis Ferry Road, Ste 204, Alpharetta, Georgia 30005



**payroll 360**

***Payroll & HR Services Simplified***

Accurate | Affordoble | Timely

- Comprehensive Payroll Processing & HR support
- Quarterly & End of year Payroll Tax Returns End of year W-2s and 1099s
- Direct Deposit, Individual Employee login & Master Employer Access
- Filling Workers Compensation Audit
- Support with DOL & Payroll Returns Audit
- New Employer Withholding & DOL Registrations
- Multi-state Payroll and Tax Return Fillings
- HR Support with Employee On-boarding,E-Signing of I-9 and W4
- Online Offer Letters, Online Timeclock and Online Time-off Request Overtime calculations
- Online Employee Files



payal@payroll360.pro

***Contact us today!***

4080 Mcginnis Ferry Rd,
Bldg 200 , Ste 204
Alpharetta , GA 30005
(678) 894-9230
payroll@payroll360.pro


www.telugupatrika.net

# కోటప్పకొండకు వస్తానని..



## ఓం నమః శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

## శివుడికీ ఉంది విశ్వరూపం



శ్రీకృష్ణుడే కాదు.. శివుడూ విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. శివ పురాణం ఉమా సంహిత మొదటి అధ్యాయంలో శివుని విశ్వరూపం వివరాలు ఉన్నాయి. శ్రీకృష్ణుడు సంతానం కోసం ఈశ్వరుడిని ప్రార్థించేందుకు కైలాసానికి వెళ్లాడు. అక్కడ కృష్ణుడికి పరమ శివభక్తుడైన ఉపమన్యు మహర్షి కనిపించాడు. మాటల మధ్యలో ఆ మహర్షి శివుడి దివ్య రూపం గురించి కృష్ణుడికి ఇలా వివరించాడు–

‘ఆ స్వామి నిత్యానంద స్వరూపుడు. ఎప్పటికీ నాశనం లేని వాడు. ఆయన ఒక అంశలో జగద్రూపంతో ఉంటాడు. అంటే జగత్తంతా ఆయన స్వరూపమే. ఆయనకు మరో రూపం కూడా ఉంది. పెద్ద కోరలు, మంటలను మింగే నోళ్లతో ఉంటాడు. రెండు వేల సూర్యుల కిరణాల కాంతితో ప్రకాశిస్తుంటాడు. ఆయన చేతుల్లో శ్రేష్ఠమైన అస్త్రాలన్నీ ఉంటాయి. అనేక నేత్రాలు, అసంఖ్యాక పాదాలతో ఉండే ఆయన ఎడమ పక్క హంసలను పూన్చిన దివ్య విమానంపై బ్రహ్మ, ఆ పక్కనే గరుడ వాహనంపై విష్ణువు ఉంటారు. పార్వతి, ప్రమథ గణాలన్నీ ఆయనతోనే ఉంటాయి. కల్పాంతంలో జగత్తునంతటినీ ఉపసంహరించేది శివుడికి సంబంధించిన విరాడ్రూపమే’ అని ఉపమన్యు మహర్షి కృష్ణుడికి చెబుతాడు.

www.telugupatrika.net

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా నరసారావుపేటకు సమీపంలో కోటప్ప కొండ క్షేత్రం ఉంది. ఇక్కడ శివుడు దక్షిణామూర్తిగా వెలిశాడు. శివుడు దక్షిణామూర్తి స్వరూపంతో ఉన్న ఏకైక క్షేత్రం ఆంధ్రప్రదేశ్‌లో ఇదొక్కటే. దక్ష యజ్ఞాన్ని భగ్నం చేశాక శివుడు చిన్న బాలుడిగా మారి కైలాసంలో దక్షిణామూర్తిగా తపస్సు చేస్తాడు. బ్రహ్మ ఆయనను దర్శించి, తనకు జ్ఞానబోధ చేయాలని కోరతాడు. త్రికుటాచలానికి



వస్తే జ్ఞానాన్ని ప్రసాదిస్తానని శివుడు అంటాడు. బ్రహ్మ ఇతర దేవతా పరివారంతో కలిసి వెళ్లి అక్కడ జ్ఞానం పొందుతాడు. ఆ ప్రదేశమే పాత కోటప్పకొండ. ఈ కొండను ఎటువైపు చూసినా మూడు శిఖరాలు కనిపిస్తాయి. వీటిని త్రిమూర్తి స్వరూపంగా భావిస్తారు. అందుకే ఈ కొండను త్రికుటేశ్వరంగానూ, ఇక్కడ కొలువైన స్వామిని త్రికుటాచలేశ్వరుడని, త్రికోటేశ్వరుడని పిలుస్తారు.

త్రికుటేశ్వర పర్వతాలకు సమీపంలోని కొండకావూరులో సుందుడు అనే యాదవుడు భార్య కుందిరితో కలిసి జీవించే వాడు. ఒకరోజు సుందుడు పశువులను కాచుకుంటూ త్రికుటేశ్వరుడిని దర్శించి సేవిస్తాడు. తరువాత సుందుడు ఇంట కుమార్తె పుడుతుంది. ఆమెకు గొల్లభామ అని పేరు పెడతారు. ఆమె జన్మించిన తరువాత సుందుడి కుటుంబం సిరి సంపదలతో జీవిస్తుంది.

గొల్లభామ పరమ శివభక్తురాలు. రోజూ కొండపై ఉన్న శివుడిని పూజించేది. ఒకసారి ఆమెను పరీక్షించదలిచిన శివుడు.. ఆమెకు గర్భాన్ని ప్రసాదిస్తాడు. నిండు గర్భిణి అయి ఉండి కూడా ఆమె శివుడిని కొలిచేందుకు కొండకు వస్తుంది. ఒకరోజు శివుడికి చల్లకుండలో పెరుగును నైవేద్యంగా తెస్తూ.. ఆయాసంతో కొండ మెట్లపై కూర్చుంటుంది. ఈలోగా ఒక కాకి ఆ కుండపై వాలి పెరుగును నేలపాలు చేస్తుంది. విచారగ్రస్తురాలైన గొల్లభామ వద్దకు వృద్ధ బ్రాహ్మణుడి రూపంలో శివుడు వచ్చి.. ఆమె విచారానికి కారణమైన కాకులు ఇకపై ఈ కొండపై వాలవని వరమిస్తాడు. అప్పటి నుంచి కోటప్పకొండపై కాకులు వాలవని పురాణ కథనం.

కాగా, గర్భంతో ఉన్న గొల్లభామ– రోజూ నీ దర్శనానికి పాత కొండపైకి రాలేకపోతున్నానని, నువ్వే కిందికి దిగి రావాలని శివుడిని కోరుతుంది. సరేనన్న శివుడు– నువ్వు వెళ్లే దారిలో వెనక్కి తిరిగి చూడవద్దని అంటాడు.

కానీ, గొల్లభామ కొంత దూరం వెళ్లాక భీకర శబ్దాలు వినబడటంతో భయంతో వెనక్కి తిరిగి చూస్తుంది. దీంతో శివుడు అక్కడే జంగందేవరకొండపై ఉన్న గుహలో శివలింగంగా మారిపోతాడు. ఆ ఆలయమే నేటి కొత్త కోటేశ్వర ఆలయంగా ప్రసిద్ధి చెందింది. కోటప్పకొండ గుంటూరుకు 60 కి.మీ. దూరంలో, నరసరావుపేటకు 15 కి.మీ. దూరంలో ఉంది. రోడ్డు రవాణా మార్గాల ద్వారా ఇక్కడకు సులువుగా చేరుకోవచ్చు.



ఆత్మవిశ్వాసంతో ముందుకు అడుగు వేస్తే ఏదైనా సాధించగలం.




# PATEL® BROTHERS

*"Celebrating Our Food.. Our Culture"*



**One Stop Shop for Fresh & Finest Products**

- Fresh Vegetables
- Fresh Sweets
- Ayurvedic Medicines
- Spices
- Dairy
- Frozen Products
- Cookware
- Ready to Eat Items etc.,

BEST TASTE® SWAD IN TOWN

**Winter hours: Sunday to Thursday 10.00 am to 8.00 pm.**
**Friday & Saturday 10.00 am to 8.30 pm.**

**Phone: 770-781-6557, Fax: 770-781-6577**

**email.: suwanee@patelbros.com**

*With Best Compliments from*

**Patel Brothers**
1709 Church Street
Suite #F
Decatur, GA

**Patel Brothers**
3230 Caliber Street
Suite B 100
Suwanee, GA 30024

**Patel Brothers**
2646 George Busbee
Pkwy NW
Kennesaw,
GA 30144


www.telugupatrika.net

# నైవేద్యం.. పంచామృతం

సాధారణంగా శివుడికి పాలతో తయారుచేసిన పదార్థాలు, తీపి పదార్థాలు అంటే ఇష్టమని పెద్దలు చెబుతారు. కొందరు పెరుగుతో చేసిన పదార్థాలను కూడా నివేదిస్తుంటారు. ప్రత్యేకించి శివుడికి దద్ధోజనం, పాయసం అంటే అమితమైన ప్రీతి అని చెబుతారు. ఇంకా ఈయనకు ఎండు ఖర్జూరం, కొబ్బరికాయ, కిస్మిస్ పండ్లు, ద్రాక్ష పండ్లు, పులిహోర వంటివీ నైవేద్యంగా సమర్పిస్తుంటారు. మహ శివరాత్రి (మార్చి 1, మంగళవారం, 2022) సందర్భంగా మహ దేవుడికి నివేదించే మహ నైవేద్యాల పరిచయం..



✶ శివరాత్రి నాటి లింగోద్భవ సమయంలో చేసే అభిషేకాలు విశేషమైనవి. రాత్రి జాగరణ చేస్తూ నాలుగు జాముల్లోనూ నాలుగు సార్లు, నాలుగు రకాలుగా శివుడికి అభిషేకాలు చేయాలి. మొదటి జాములో పాలతో అభిషేకించి, పద్మాలతో పూజ చేసి పెసరపప్పు. బియ్యం కలిపి పులగం వండి శివుడికి నైవేద్యంగా పెట్టాలి.



✶ రెండో జాములో పాయసాన్ని శివుడికి నివేదించాలి.

✶ మూడో జాములో నువ్వుల పొడి కలిపిన తిను బండారాలను నివేదించాలి.

✶ నాలుగో జాములో శివుడికి అన్నం నివేదించాలి.

శివుడికి ఇష్టమైన దద్దోజనాన్ని నైవేద్యంగా పెట్టి మనసులోని కోరికలు చెప్పుకుంటే నెరవేరుతాయని అంటారు. శివుడు పాలతో చేసిన పదార్థాలను ఎంతో ప్రేమగా స్వీకరిస్తాడని అంటారు. కుంకుమపువ్వును కలిపి చేసిన పదార్థాలు కూడా శివుడికి ప్రీతిపాత్రమే. శివుడికి నివేదించే వాటిలో ఎక్కువ తియ్యటి పదార్థాలే ఉంటాయి. శివుడికి నివేదించే పదార్థాలలో ఎక్కువగా పంచామృతాలను వినియోగించాలి. ఎందుకంటే పంచామృతాలతో చేసే అభిషేకాలకు శివుడు ప్రీతిపాత్రుడవుతాడు. పాలు, పెరుగు, పంచదార, తేనె, నెయ్యి.. వీటన్నిటినీ కలిపి చేసేదే పంచామృతం. కొంతమంది పాలు, పెరుగుతో చేసిన పదార్థాలను ఆయనకు నివేదిస్తుంటారు.

ఇక, ఫలాలలో శివుడికి ఇష్టమైనది ఉసిరి. ఈ కారణంగానే కార్తీక మాసంలో, మహ శివరాత్రి ముందు వచ్చే మాఘ మాసంలో ఉసిరిని ఎక్కువగా తీసుకుంటారు. ఇది మంచి ఔషధ లక్షణాలు కలిగిన ఫలం. దీనిని వివిధ ఆహార పదార్థాలలో కలిపి తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పొందవచ్చు. వడపప్పు - పానకంతో పాటు మినుములతో చేసే గారెలు, బూరెలు కూడా శివుడికి నైవేద్యంగా పెడుతుంటారు. శివుడికి ఇష్టమైన ఆహార పదార్థాలలో చిమ్మిలి ఒకటి. దీనిని నువ్వులు, బెల్లంతో కలిపి చేస్తారు. కందగడ్డతో చేసిన పదార్థాలనూ నైవేద్యంగా పెట్టవచ్చు.



## ఓం నమః శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

## శివుడికి దద్దోజనం



**కావాల్సిన పదార్థాలు:**

బియ్యం- ఒకటిన్నర కప్పు, మినపప్పు- రెండు చెంచాలు, శనగపప్పు- రెండు చెంచాలు, పెరుగు- 500 గ్రాములు, ఆవాలు, జీలకర్ర, మిరియాలు, ఎండుమిర్చి, పచ్చిమిర్చి, కొత్తిమీర, కరివేపాకు, ఇంగువ, ఉప్పు, నూనె, అల్లం.. ఇవన్నీ తగినంత

**తయారీ విధానం:**

ముందుగా బియ్యాన్ని చాలా మెత్తగా ఉడికించుకోవాలి. ఉడికించిన అన్నాన్ని అక గిన్నెలోకి తీసుకోవాలి. అన్నంలో పెరుగును బాగా కలపాలి. తగినంత ఉప్పు వేయాలి. పొయ్యి మీద కళాయి పెట్టుకుని నూనె పోయాలి. కొద్దిగా వేడి అయిన తరువాత అందులో ఆవాలు, జీలకర్ర వేయాలి. అనంతరం రెండు చెంచాల మినపప్పు, రెండు చెంచాల శనగపప్పు వేయాలి. ఐదు పచ్చిమిర్చి వేసి, 3 ఎండుమిర్చి వేయాలి. అవి వేగిన తరువాత ఇంగువ వేసి కలపాలి. చివరిలో కొత్తిమీర, కరివేపాకు వేయాలి. అందులో సన్నగా తరిగిన అల్లం ముక్కలు వేయాలి. మిరియాలు కూడా వేసుకోవచ్చు. ఇందులో పచ్చిమిర్చి, ఎండుమిర్చి, మిరియాలు మనకు కారం మరియు ఘాటుగా దద్దోజనం ఉండటానికి ఉపయోగపడతాయి. ఇలా అన్నిటినీ వేసిన తరువాత దానిని కలిపిన అన్నం - పెరుగు మిశ్రమంలో వేసి బాగా కలపాలి. అంతే రుచికరమై దద్దోజనం సిద్ధం. ఇది ఆలయాల్లో ప్రసాదంగా పంచే దద్దోజనంలానే ఉంటుంది. ఇది శివుడికి ఎంతో ప్రీతికరమైనది కూడా.

www.telugupatrika.net



అన్ని రోగాలకు అమృతం వంటి దివ్యౌషధం నవ్వు.

# RAMANA
COACHING CENTER
YOUR SUCCESS IS OUR PASSION



## PSAT
7th AND 8th GRADE

## SAT/ACT PREP
9th TO 12th GRADE

## STAY AHEAD & YOUNG WIZARD
5th TO 12th GRADE

VIRTUAL CLASSES

QUALITY EDUCATION

GUARANTEED SCORE IMPROVEMENT
CONDITIONS APPLY*

## CLAIM YOUR

- FREE TRIAL CLASS
- FREE INFO. SESSION
- NO REGISTRATION FEES
- QUALIFIED & EXPERIENCED TEACHERS
- $12.50/HR ONLY (*SAT CLASS)
- $100 OFF ON UPFRONT PAYMENT

DON'T JUST TAKE OUR WORD FOR IT...



*Our Student*
**Mohsin M.**
Score increased by 540 points



*Our Student*
**Akshata T.**
Scored 1590 on her SATs



*Our Student*
**Veer P.**
Score increased by 500 points

*CEO & PRESIDENT*
**Mr. Ramana Atmakuru**

"We hire **experienced** and **qualified** instructors who adopt a **personalized approach** and lead our students to **success**!"

cumming.ga@ramanacoachingcenter.com (470)560-3336

www.telugupatrika.net

# శివ మహా మంత్రాలు

**నాగేంద్రహారాయ త్రిలోచనాయ**
**భస్మాంగరాగాయ మహేశ్వరాయ**
**నిత్యాయశుద్ధాయ దిగంబరాయ**
**తస్మై న కారాయ నమ:శివాయ**

శివ పంచాక్షరీ మంత్రం **'ఓం నమ:శివాయ'**లోని ఐదు బీజాక్షరాల్లో **'న'** కారం బ్రహ్మను, **'మ'** కారం విష్ణువును, **'శి'** కారం రుద్రుడుని, **'వ'** కారం మహేశ్వరుడిని, **'య'** కారం సదాశివుడిని సూచిస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి.

**'శివ'** అనే మాటకు మంగళం, క్షేమం, భద్రం, శాంతి, శుద్ధత అనే అర్థాలున్నాయి.

ప్రతి వ్యక్తీ కోరుకునేవి ఈ ప్రయోజనాలే. ఈ భావాన్ని ఆశించడం, ఆశ్రయించడం, మనలో ఈ గుణాలను వృద్ధి చేసుకోవడమే శివోపాసన అవుతుంది.

మనిషి తనలో దాగి ఉన్న పంచభూతాత్మకుడైన పరమేశ్వరుడిని గుర్తించడానికి తానే స్వయంగా రుద్రుడిగా మారి రుద్రుడిని అర్చించాలి.

ఈ భావనను బలపరుస్తూ **'నా రుద్రో రుద్రమర్చయేత్'** అంటారు.

అంటే- రుద్రుడు కాకుండా రుద్రుడిని అర్చించలేడని చెబుతోంది మహన్యాసం.

**త్ర్యంబకం యజామహే**
**సుగంధిం పుష్టి వర్ధనమ్**
**ఉర్వారుకమివ బంధనాత్**
**మృత్యోర్ముక్షీయమామృతాత్**

కష్టాల నుంచి, మృత్యువు నుంచి రక్షించాలంటూ పరమశివుడిని వేడుకుంటూ భక్తులు పఠించే మహా మంత్రమిది. మన దేవతల్లో శివుడు ఆది దేవుడు. సృష్టి కంటే ముందే ఆయన ఉన్నారు. సృష్టి రచనా శక్తిని బ్రహ్మదేవుడికి ప్రసాదించింది శివుడే.

శివుడి నుంచే యోగ సంప్రదాయం పుట్టింది. తపస్సు, యోగం, ధ్యానం వంటి వాటితో అంతర్గతంగా ఉన్న ఆధ్యాత్మిక శక్తి మనలో పాజిటివ్ ఎనర్జీని పెంపొందిస్తుంది. శివుడు శక్తి స్వరూపుడు. కాల స్వరూపుడు. ఆది మధ్యాంత రహితుడు. అటువంటి పరమేశ్వరుడిని ఆరాధిస్తే.. మోక్షం తప్పక సిద్ధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

మహా మృత్యుంజయ మంత్రం రుగ్వేదం ఏడో మండలం యాభై తొమ్మిదో సూత్రంలో పన్నెండో మంత్రం. యజుర్వేదంలో, తైత్తరీయోపనిషత్తులోనూ ఈ మంత్ర ప్రస్తావన ఉంది. మార్కండేయుడు ఈ మంత్రాన్ని జపించే శివుడి అనుగ్రహాన్ని, చిరంజీవత్వాన్ని పొందాడని, అందుకే ఈ మంత్రం అపమృత్యు దోషాన్ని నివారిస్తుందని నమ్ముతారు. ఈ మంత్రంలోని



ప్రకంపనలకు అనేక రోగాలను నయం చేసే శక్తి ఉందంటారు.

"సుగంధ పరిమళం కలిగి పుష్టిని వృద్ధి చేసే మూడు కన్నులున్న పరమేశ్వరుడా! నేను నిన్ను పూజిస్తున్నాను. ఈ పూజకు ప్రతిఫలంగా తొడిమ నుంచి దోసపండు విడిపోయినంత సులభంగా సంసార బంధనాల నుంచి విడిపోయేలా అనుగ్రహించు" అనేది ఈ మంత్ర భావం.

ఈ మంత్రంలో మోక్షం అనే దాన్ని అమృతంతో సమానమైనదిగా చెబుతారు. సంసార బంధనాల్లో పడి కొట్టుకుంటూ, కనీసం దైవనామ స్మరణ చేయలేని వారు చాలా మంది ఉంటారు. వారంతా ఎలాంటి వారంటే తీగకు అంటిపెట్టుకుని ఉన్న దోసకాయల్లాంటి వారు.

పచ్చి దోసకాయ తీగకు వేలాడుతున్నప్పుడు దాన్ని తెంపడం అంత సులభం కాదు. పైగా దాన్ని తెంచే ప్రయత్నం చేస్తే కాయతో పాటు తీగంతా కదిలి అల్లకల్లోలం అవుతుంది.

కానీ, దోసకాయ బాగా పండినపుడు తీగ నుంచి తొడిమ చాలా సులభంగా విడివడుతుంది. ఇదే జీవన సారం.

## ఓం నమ: శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

## లింగావిర్భావం



శివుడు అభవుడు. అంటే ఆయన స్వయంగా ఆవిర్భవించిన వాడు.

సాధారణంగా మనిషికి జన్మనిచ్చేది తల్లే కదా! కానీ, శివుడికి తల్లి లేదు. ఆయన స్త్రీ మూలకంగా జన్మించలేదు. శివ ప్రాదుర్భావానికి సంబంధించి ఎన్నో కథలు వ్యాప్తిలో ఉన్నాయి. వాటిలో ప్రధానమైనది.. బ్రహ్మ, విష్ణువు ఒకసారి తమలో ఎవరు గొప్ప అనే అహానికి పోయారు. దీంతో లోకంలో ఏది అత్యంత శక్తివంతమైనదనే వాదానికి దిగారు. ఈ క్రమంలో వారికి ఒక స్తంభం కనిపించింది. దానికి మొదలు, అంతం లేదు. దీంతో ఆ స్తంభం ఆది, అంతం కనుగొనాలని ఇద్దరూ నిర్ణయించారు. ఆ స్తంభం ఎలా ఆవిర్భవించిందో తెలుసుకునేందుకు విష్ణువు దాని మొదలు కనిపెట్టేందుకు కిందికి, బ్రహ్మ దాని అంతం కనిపెట్టేందుకు స్తంభం పైకి పయనించాడు. ఇద్దరూ ఎంత ప్రయత్నించినా దాని మొదలు, చివర కనుగొనలేకపోయారు. చివరకు ఇద్దరు తమ తమ నెలవులకు చేరగా అక్కడ శివుడు కనిపించాడు. తమ కంటే బ్రహ్మాండమైన శక్తి ఆ లోకంలో ఉందని, ఆ శక్తికి ప్రతిరూపమే శివుడని, తాము స్తంభంగా భావించినది మహా లింగమని బ్రహ్మ, విష్ణువులకు అర్థమైంది. ఇదీ లింగావిర్భావ కథనం.

www.telugupatrika.net



నోరు మంచిదైతే ఊరు మంచిది అవుతుంది.




www.telugupatrika.net

contact@nilgirisbakery.com

www.nilgirisbakery.com

- Birthday & Wedding Cakes
- Paninis & Wraps
- Freshly Baked Pizzas
- Chaat & Drinks
- Bombay Specials
- Indian Appetizers and Specials
- Cookies & Bread
- Naan, Biryani & Indian Curries available

Thalapakattu Biryani's (Mutton, Chicken)

2569, Peachtree Pkwy, Suit 260, Cumming, GA 30041
Ph : (470) 253-7678 / (678) 216-9110

# భరతుడిని అందించిన ధన్యుడు

కణ్వ మహర్షి కశ్యప ప్రజాపతి వంశంలో పుట్టాడు. ఈయన మునులందరిలో గొప్ప వాడు. అందుకే ఈయనను 'మునికుల చూడామణి' అంటారు. ఈయన చిన్నప్పటి నుంచి తపోనిష్ఠలో ఉండి జీవితమంతా బ్రహ్మచారిగానే గడిపాడు. సామవేద మంత్రాలు బాగా తెలిసిన వాడు.

కణ్వ మహర్షి ఆశ్రమం మాలినీ నదీ తీరంలో ఉండేది. ఇంద్రుడి ఖాండవ వనం, కుబేరుడి చైత్ర రథం ఎంత గొప్పగా ఉంటాయో కణ్వుడి ఆశ్రమం కూడా అంత గొప్పగా ఉండేది. ఆయన ఆశ్రమంలో ఎప్పుడూ వేదఘోష వినిపిస్తుండేది. అగ్నిహోత్రాలు నిత్యం వెలుగుతుండేవి. శాస్త్ర ప్రవచనాలతో, వేదార్థ మీమాంస గోష్ఠిలో జరిగే వాదనలతో, గొప్ప తపస్సంపన్నులతో దివ్యాశ్రమంలా ఉండేది. అక్కడ పక్షులు గానం చేస్తుంటే, ఏనుగులు చెట్ల నీడల్లో నిలబడి వినేవి. మహర్షులు పెట్టే పిండాలు తినడానికి ఎలుకలు,



పిల్లులు స్నేహంతో వచ్చి వంతులు వేసుకుని తినేవి. ఆ ప్రాంతానికి వచ్చిన రాజర్షులు కానీ, బ్రహ్మర్షులు కానీ కణ్వ మహర్షి వద్ద ఆశీర్వాదం తీసుకోకుండా వెళ్లే వారు కాదు.

ఒకనాడు కణ్వ మహర్షి మాలినీ నదిలో స్నానం చేయడానికి వెళ్లినపుడు ఒక చిన్నపిల్ల ఏడుపు వినిపించింది. కణ్వుడు ఆ దిశగా వెళ్లగా, తామరాకులపై పడుకోబెట్టి ఉన్న చంటిపిల్ల కనిపించింది.

అంతలో ఆకాశవాణి, 'మహర్షీ! ఈ బాలిక మేనక, విశ్వామిత్రుడికి పుట్టిన అమ్మాయి. ఈమెకు శకుంతల అనే పేరు పెట్టు. ఆ అమ్మాయికి పుట్టిన అబ్బాయి గొప్ప చక్రవర్తి అవుతాడు' అని పలికింది.

కణ్వ మహర్షి ఆ శిశువును తీసుకెళ్లి తానే తల్లి, తండ్రి అయి పెంచాడు.

ఆమెను ముద్దుగా పెంచుతూ అన్ని విద్యలు నేర్పించాడు. శకుంతల పెద్దదయి, తండ్రి పూజకు కావాల్సిన పూలు కోసిస్తూ సహాయపడేది.

ఒకనాడు దుష్యంత మహారాజు వేట కోసం వచ్చి అలసిపోయి కణ్వాశ్రమానికి చేరుకున్నాడు. అక్కడ శకుంతలను చూసి, ఆమె గురించి తెలుసుకుని తనను పెళ్లి చేసుకోవాలని కోరాడు. శకుంతల కూడా దుష్యంతుడిని చూసి ఇష్టపడింది.

కణ్వ మహర్షి లేని సమయంలో దుష్యంతుడు శకుంతలను గాంధర్వ వివాహం చేసుకుని చాలా కాలం అక్కడే ఉండిపోయాడు. కణ్వ మహర్షి వచ్చాక నిన్ను తీసుకువెళ్తానని, నీకు పుట్టబోయే వాడే నా తరువాత రాజవుతాడని చెప్పి రాజధానికి వెళ్లిపోయాడు దుష్యంతుడు.

కణ్వ మహర్షి వచ్చి, జరిగింది తెలుసుకుని శకుంతలను దీవించాడు. తన కుమారుడు వంశోద్ధారకుడు కావాలని కోరింది. శకుంతలకు కొడుకు పుట్టాక కణ్వ మహర్షి ఆ పిల్లవాడికి భరతుడు అనే పేరు పెట్టాడు. భరతుడు తన బలంతో క్రూర మృగాలను చంపేస్తుండే వాడు. అందుకే అతడికి 'సర్వదమనుడు' అనే పేరు కూడా ఉండేది.

భరతుడికి యువరాజ పట్టాభిషేకం చేయించాలని తలంచి, ఒకనాడు కణ్వుడు తన పరివారంతో దుష్యంతుడి ఆస్థానానికి పంపాడు. కానీ, దుష్యంతుడు మొదట శకుంతల ఎవరో తనకు తెలియదని, కాబట్టి భరతుడిని యువరాజుగా చేయలేనని అంటాడు. అంతలో ఆకాశవాణి అసలు విషయాన్ని గుర్తుచేసి నిజాలు చెప్పడంతో దుష్యంతుడు.. శకుంతలను, భరతుడిని ఆదరిస్తాడు.

'ధర్మశాస్త్రం' అనేది కణ్వ మహర్షి రచించిన గ్రంథం. ఆయన మహా తపస్వి. బ్రహ్మనిష్ఠుడు. ధర్మప్రవక్త.

మన భారతావనికి భరతుడిని అప్పగించి, భారతదేశం అనే పేరు రావడానికి కణ్వుడే కారణం.

## ఓం నమః శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

# శివగీత



వేదవ్యాస మహర్షి రచించిన పద్మ పురాణం, ఉత్తర ఖండంలో శివగీత ఆవిర్భావం గురించిన వర్ణన ఉంది. సీత కోసం అన్వేషించి.. విసిగి వేసారిన శ్రీరాముడు ఆవేదన చెందాడు. సీత తోడు లేకుండా జీవించడం వ్యర్థమని భావించి ఆత్మ త్యాగంతో జీవితాన్ని ముగించాలని అనుకున్నాడు. ఇంతలో అక్కడకు అగస్త్య మహర్షి వచ్చాడు. జరిగింది తెలుసుకుని రాముడిని ఊరడించాడు. మోహాన్ని విడిచి పెట్టాలని చెబుతూ, పాశుపత దీక్షను ఉపదేశించాడు. దీనినే విరజా దీక్ష అనీ అంటారు. రాముడు తదేక దీక్షతో శివార్చనతో తపస్సులో లీనమయ్యాడు. ఆ తీవ్ర తపస్సుకు మెచ్చిన శివుడు ప్రమథ గణాలతో ప్రత్యక్షమయ్యాడు. భీకరమైన ప్రమథ గణాల శబ్దాలకు కలవరపడిన రాముడు.. అదంతా రాక్షస మాయ అని అనుకుని తన చాపాన్ని ఎక్కుపెట్టాడు. శస్త్రాస్త్రాలను ప్రయోగించాడు. విచిత్రంగా అవన్నీ ఓ మహా తేజస్సులో ఐక్యమయ్యాయి. చివరకు రాముడి చేతి నుంచి కోదండం కూడా జారిపోతుంది. అమ్ములపొది శరీరం నుంచి తనంతట తాను విడిపోతుంది. ఈ హఠాత్పరిణామానికి రాముడు నివ్వెరపోయి.. ఆ మహా తేజస్సు ముందు మోకరిల్లాడు. పరమేశ్వరుడు అక్కడ పార్వతీ సమేతంగా ప్రత్యక్షమై.. రాముడికి దివ్యాయుధాలు ప్రసాదించాడు. శివ ప్రసాదంగా వీటన్నిటినీ స్వీకరిస్తూనే తన సందేహాలను నేరుగా శివుడినే అడిగాడు రాముడు. వాటికి ఓపిగ్గా సమాధానాలు చెప్పాడు శివుడు. ఇలా రాముడు-శివుడు మధ్య జరిగిన సంభాషణే 'శివగీత'గా ఆవిర్భవించింది.

www.telugupatrika.net



అదృష్టాన్ని అమ్మినా పోదు. దురదృష్టాన్ని దాచిన దాగదు...



# సమతామూర్తి ఆధ్యాత్మిక ఖ్యాతి



www.telugupatrika.net

"కులం, మంతం మనిషిని గొప్పవారిని చేయబోవు. ఆధ్యాత్మికత, అంకితభావం, కట్టుబాట్ల వల్ల మనిషి గొప్పవాడు అవుతాడు"

- శ్రీ రామానుజాచార్య

ఎప్పుడో వెయ్యేళ్ల క్రితమే ఆధునిక కాలానికీ అన్వయించే విశ్వ సందేశాన్ని అందించిన ఆధ్యాత్మిక గురువు ఆయన..

కులల వివక్ష, పేద - ధనిక తారతమ్యాలు, అసమానతలపై పోరాడి ఆధ్యాత్మిక ఉద్యమం నడిపిన వైష్ణవ యోగి ఆయన..

వెయ్యేళ్ల క్రితమే జ్ఞాన యజ్ఞం సాగించి, మన సమాజానికి సమతాభావం బోధించిన విశిష్టాద్వైత సిద్ధాంతకర్త ఆయన..

ఆధ్యాత్మిక ఆకాశాన, హైందవ సంస్కృతీ కాంతితో, శ్రీవైష్ణవ సంప్రదాయంలో, విశిష్టాద్వైత సిద్ధాంతంలో అత్యున్నత శిఖరం ఆయన.. పదకొండో శతాబ్ది నాటి శ్రీవైష్ణవాచార్యుడు, విశిష్టాద్వైత సిద్ధాంత ప్రవర్తకుడు, దేశమంతా పర్యటించి పరమత వాదాలను ప్రత్యక్ష సభా సమావేశాలతో, ప్రమాణాలతో వాదించి, గెలిచిన మహానుభావుడు..

భగవాన్ శ్రీ రామానుజాచార్యుడు.

శ్రీ రామానుజుల వారి సమతాస్ఫూర్తి మంత్రం..
మన భారత రాజ్యాంగం ప్రవచించిన సమానతా హక్కు.. రెండూ ఒక్కటే. వెయ్యేళ్ల క్రితం.. వివక్షకు, అసమానతలకు తావులేని సమాజం గురించి కలలు కనడమే కాకుండా, సమతను ఎలా సాధించాలో రామానుజులు ఆచరించి చూపించారు. ఆ విధానాలు నేటికీ అనుసరణీయం. ఈ విషయాన్ని నేటి ప్రపంచానికి చాటి చెప్పడానికే 'సమతామూర్తి' (స్టాట్యూ ఆఫ్ ఈక్విటీ) ఆలయం వెలసింది.

భాగ్యనగరం శివారులోని శంషాబాద్ సమీపంలో గల ముచ్చింతల్ గ్రామంలోని శ్రీరామనగరం 'జీవా' ప్రాంగణంలో 216 అడుగుల ఎత్తయిన రామానుజుల విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇది ప్రపంచంలోనే ఎత్తయిన విగ్రహాలలో రెండవది. 2022, ఫిబ్రవరి 2 నుంచి 14వ తేదీ వరకు శ్రీ రామానుజ సహస్రాబ్ది సమారోహాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజుల సమతా స్ఫూర్తి, భాస్కరుడై ఆయన విరజిమ్మిన జ్ఞానకాంతుల గురించి తెలుసుకుందాం.

ఈ భూమిపై వెయ్యేళ్ల క్రితమే నడయాడి విశిష్టాద్వైతాన్ని ప్రతిపాదించిన తత్త్వవేత్త, ఆస్తిక హేతువాది, సంఘ సంస్కర్త, యతి.. శ్రీ రామానుజాచార్యులు. వెయ్యేళ్ల క్రితమే సమానత్వం గురించి ఆలోచించి, ప్రవచించిన ఆయన గురించి తెలిసింది చాలా తక్కువ. నాటి ఆయన సమతాస్ఫూర్తిని నేటి తరానికి చాటేందుకే ఆయన భారీ విగ్రహాన్ని ముచ్చింతల్‌లోని శ్రీరామనగరంలో ప్రతిష్ఠించారు.

**మహనీయుడు లభించాడు..**

ప్రస్తుత చెన్నై నగరానికి ఇరవై ఐదు కిలోమీటర్ల దూరంలోని శ్రీపెరంబదూరులో క్రీస్తు శకం 1017 (కలియుగ సంవత్సరం 4118)లో జన్మించారు రామానుజులు. కాంతిమతీ దేవి, కేశవ సోమయాజులు తల్లిదండ్రులు. ఈ దంపతులకు మొదట ఇద్దరూ ఆడపిల్లలే జన్మించారు. మూడో సంతానం మగ పిల్లవాడు కావాలని తలచిన కేశవ సోమయాజులు దంపతులు పెరంబదూరుకు సమీపంలోని పార్థసారథి ఆలయం (ఈ ఆలయం ప్రస్తుతం చెన్నైలోని ట్రిప్లికేన్ ప్రాంతంలో ఉంది. ఇది చాలా శక్తివంతమైన క్షేత్రమని పేరు. ఇది దేశంలోని 108 వైష్ణవ దివ్యక్షేత్రాలలో ఒకటి)లో నలభై రోజుల పాటు పుత్ర కామేష్టి యాగం చేశారు. యాగం పూర్తయ్యాక, కాంతిమతీదేవికి ఒకరోజు కలలో నారాయణుడు కనిపించి 'యాగం నిర్విఘ్నంగా పూర్తయింది. నీ కోరిక ఏమిటో చెప్పు?' అని అడిగాడట. 'నాకు నీ అంతటి గొప్ప కుమారుడు కావాలి' అని ఆమె కోరుకుందట. నారాయణుడు నవ్వి- 'నా అంతటి వాడు పుట్టాలంటే నేనే పుట్టాలి. సరే! ధర్మ సంస్థాపన చేయడానికి నీ కడుపులో నా యంతటి వాడు తప్పక పుడతాడు' అని ఆశీర్వదించాడు. కాంతిమతీదేవి ఒక వైశాఖ పంచమి నాడు రామానుజాచార్యులకు జన్మనిచ్చింది. ఆయన మొత్తం ఏడు అంశలతో జన్మించారని అంటారు. ఆయన పుట్టగానే ఆకాశవాణి 'ధీలబ్ధ:' అని గట్టిగా మూడుమార్లు పలికిందట. అంటే- 'మహనీయుడు లభించాడు' అని అర్థం.



www.telugupatrika.net

## రామానుజుల ఆధ్యాత్మిక బోధనలు

శ్రీరామానుజులు ఈ అవనిపై నూటా ఇరవై ఏళ్లు నడయాడారు. ఆయన తన అవతార (ఆయన సాక్షాత్తూ ఆదిశేషుని అవతారంగా భావిస్తారు) పరిసమాప్తి సమయంలో శిష్యులకు డెబ్బై రెండు అంశాలపై వివిధ బోధనలు చేశారు. అవన్నీ 'వైణవన్ కురల్' అనే ద్రవిడ గ్రంథంలో గ్రంథస్తం చేశారు. వాటిలో కొన్ని ముఖ్యలు బోధలు..



- ఆత్మస్తుతి వద్దు.. ఇతరులను ఏ విషయంలోనూ చిన్నబుచ్చవద్దు
- జ్ఞాన, వైరాగ్య, భక్తి సంపన్నులు ఈ దేహాన్ని ఒక వస్త్రంగా భావిస్తారు. అలాంటి వారికి కైంకర్యం చేయండి
- ఆచార్యులపై మీరు చూపే భక్తితో భేదభావాలు పాటించవద్దు
- ఇంద్రియాలకు దాసులు కావొద్దు. సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించండి
- మోక్షానికి ప్రపత్తి కాకుండా ఇతర మార్గాలను అవలంబించే వారితో చేరకండి
- భగవంతుడిని విగ్రహంగానూ, ఆచార్యులను సామాన్యులగానూ, పవిత్ర జలాలను సాధారణ నీరుగానూ, పవిత్ర మంత్రాలను కేవలం శబ్దాలుగానూ భావిస్తూ భగవంతుడిని చిన్నచూపు చూసే వారు నరకంలో ఉంటారు
- కంటికి ఇంపైనవన్నీ భగవంతుడికి సమర్పించవద్దు. భగవంతుడికి సమర్పించదగిన పదార్థాలుగా మన గ్రంథాలలో పేర్కొన్న వాటిని మాత్రమే సమర్పించాలి
- కలిగినంతలో భగవంతుడికి సమర్పించి సంతోషంగా జీవనం సాగించాలి
- రోజులో కొంత భాగం, కనీసం ఒక గంటపాటైనా ఆచార్యులసూక్తులను చెప్పుకోవాలి. రోజూ ఆళ్వారుల, ఆచార్యుల రచనలను చదవాలి
- భగవంతుడికి సమర్పించే ప్రసాదాల పవిత్రత కంటే.. దానిని స్వీకరించే వాడు పరమ పవిత్రుడని తెలుసుకోవాలి
- భగవంతుడి లీలలను తెలిపే రచనలను చదవండి. భాగవతుల కథలు, ఔన్నత్యాలను నిరంతరం స్మరించండి
- విష్ణు భక్తులకు సేవా కైంకర్యాలు చేయండి. మీరు వెళ్లే దారిలో ఎక్కడైనా భాగవత గోష్ఠి కనబడితే.. భగవంతుడి కన్నా ముందు భాగవతులకు నమస్కారం చేయాలి
- కోవెలను, గోపురాన్ని చూడగానే భక్తితో చేతులు జోడించండి. ఎంత అందంగా మలచబడినా.. వింత దేవుళ్ల వైపు అసలు చూడకండి
- శ్రీవైష్ణవులు భగవంతుడిని, భాగవతులైన వైష్ణవులను, ఆచార్య గ్రంథాలను సేవించే సమయంలో వారితో వాదనకు దిగరాదు. ఎవరైనా మిమ్మల్ని ముందు నమస్కరించి, 'దాసుడిని' అనగానే, మిమ్మల్ని మీరు గొప్పగా తలచకూడదు
- ఐశ్వర్యం, లౌకిక సుఖాల వెంట పరుగులు తీసే వారికి దూరంగా ఉండాలి



శ్రమ నీ ఆయుధం అయితే... విజయం నీ బానిస అవుతుంది.







# CUMMING DENTAL SMILES

CALL TODAY: 770-205-0466

EXCELLENT CUSTOMER SERVICE
AFFORDABLE DENTISTRY
FLEXIBLE PAYMENT PLANS
0% INTEREST FINANCING
EMERGENCIES WELCOME
ACCEPT MOST INSURANCES

REAL SAVINGS, REAL DISCOUNTS
SAVE MONEY ON EVERY PROCEDURE
NO EXCEPTIONS
NO LIMITATIONS
NO WAITING PERIODS
NO CLAIMS TO SUBMIT
NO MAXIMUMS

## WHY US

Gentle, Anxiety Free Care
0% Interest - Free Financing
Payment Plans Offered
Digital X-Rays, Insurance Friendly
Family & Total Dental Care
Emergencies Welcome, Comfortable Visits

## MEMBERSHIP PLAN

## $9/ MONTH

LIMITED TIME OFFER
CANCEL ANYTIME
ASK US HOW MUCH YOU CAN SAVE





Dr. Praveen Gudipati
DMD; MPH; FAGD

5570 Bethelview road, #700
Cumming, GA 30040
www.cumming dental smiles.com


www.telugupatrika.net

## లక్ష్మణుడా? ఆదిశేషుడా?

రామానుజుడికి తిరుమల నంబి అనే మామ ఉండేవాడు. ఆయన వేంకటేశ్వరుడిని ప్రసన్నం చేసుకున్న మహా భక్తుడు. తిరుమలలో చెక్క వంతెన మీద నుంచి ఆలయంలోకి వెళ్తుంటే కింద కనిపించేది తిరుమల నంబి ఆలయమే. తిరుమల నంబి.. మేనల్లుడి ముఖం చూసి- 'ముఖం వర్చస్సుతో వెలిగిపోతోంది. సాక్షాత్తూ భగవంతుడే దిగివచ్చినట్టనిపిస్తోంది. ఈ తేజస్సు చూస్తుంటే రామాయణంలోని లక్ష్మణుడు గుర్తుకొస్తున్నాడు' అని పలికి, 'రామానుజుడు' అని పేరు పెట్టాడు. రామానుజుడిది ఆదిశేషుడి అంశ అని కూడా అంటారు.

చిన్ననాటి నుంచే గురువును వెతుక్కోవాలి, కైవల్యం పొందాలనే తపన రామానుజుడికి ఎక్కువగా ఉండేది. ఎందుకంటే, ఆయన రామానుజుడి అవతారంలో ఉన్న ఆదిశేషుడు కాబట్టి, ఆదిశేషుడి ఆవాస స్థలం వైకుంఠం కాబట్టి, రామానుజుడు కైవల్యం కోసం అంత ఆరాటపడేవారట. ఆయన తపనకు తగినట్టు తండ్రి చిన్నప్పుడే ఉపనయనం చేసి ఊళ్లోని గురువుల వద్దకు రామానుజుడిని పంపాడు. పదేళ్లలో నేర్చుకోవాల్సింది పది రోజుల్లోనే నేర్చేసుకుని, ఇంకా నేర్పాలంటూ రామానుజుడు గురువులను అడిగేవాడు. 'నీకు చదువు చెప్పడం మా వల్ల కాదు' అని గురువులు మరికొందరు గురువుల వద్దకు రామానుజుడిని పంపారు. అక్కడా నెలలోనే అంతా నేర్చుసుకున్నాడు. అలా గురువులందరి వద్దా చిన్నతనంలోనే శాస్త్రాలు, సకల విద్యలు, వేదాలు నేర్చుకుని మహాజ్ఞాని అయ్యారు రామానుజులు. ఇదంతా అయ్యాక, మళ్లీ తనకు కైవల్య మార్గం బోధించే గురువు కావాలంటూ రామానుజుడు అన్వేషించడం మొదలుపెట్టాడు. వీడిలాగే ఉంటే సన్యాసిగా మారిపోతాడని భయపడిన

www.telugupatrika.net



## రామానుజుల ఆధ్యాత్మిక బోధనలు

- ◆ భగవంతుడిని, ఆయన భక్తులను దూషణ చేసే వారి వైపు చూపు తిప్పకండి. సత్యాన్ని విశ్వసించే విషయంలో ద్వైదీభావం గల కుహనా మేధావులతో చేరకండి
- ✓ భగవంతుడికి సమర్పించే గంధం, నైవేద్యం, పుష్పాదుల రుచి, వాసన చూడకూడదు
- ◆ సంప్రదాయాలుగా కొనసాగుతున్న ఆచార వ్యవహారాలు ఛాందసంగా మారి, సామాజిక పురోగతికి అడ్డురాక ముందే వాటిని గుర్తించాలి. సమాజ శ్రేయస్సు కోసం వాటిని మానడమో, మార్చుటమో చేయడం ఆచార్యుని ప్రథమ కర్తవ్యం
- ◆ దేవుడిని పూజించడం, మోక్షాన్ని సాధించడం మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరి హక్కు. ఆ హక్కును ధిక్కరించే అధికారం ఎవరికీ లేదు
- ◆ దేవుడి దృష్టిలో అందరూ సమానమే. కుల, మత తారతమ్యాలను పరిశీలించి అర్థం చేసుకోవడం మహత్వం. వైషమ్యాలను పెంచుకోవడం మూర్ఖత్వం
- ◆ ఒక పని వల్ల పదిమందికి మేలు జరుగుతున్నప్పుడు.. తమకు కీడు జరిగినా పది మందికి జరిగే మేలు కోసం తమ కీడును లెక్క చేయవలసిన అవసరం లేదు
- ✓ ఎవరికైనా సమాజ శ్రేయస్సే ముఖ్యం కావాలి కానీ.. వ్యక్తిగత శ్రేయస్సు కాదు
- ◆ మునుపు గురువులు చెప్పినదంతా నిజమేనని గుడ్డిగా నమ్మవలసిన అవసరం లేదు. వారు చెప్పిన దాన్ని తర్కానికి గురిచేసి అది ఒప్పో, తప్పో నిర్ణయించుకోవడం పాపం కాదు. ఈ విషయంలో అధైర్యపడవలసిన పనిలేదు.



## రామానుజుల రచనలు

**శ్రీ రామానుజాచార్యులు ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, భగవద్గీతకు విశిష్టాద్వైత కోణంలో భాష్యం చెప్పి భాష్యకారుడయ్యారు. ఇదే 'ప్రస్థానత్రయం'గా ప్రసిద్ధి పొందింది. ఇంకా ఆయన రచనల్లో 'నవరత్నాలు' ప్రధానమైనవి. అవి..**

**వేదార్థ సంగ్రహం**
**శ్రీభాష్యం**
**గీతా భాష్యం**
**వేదార్థ దీప**
**వేదాంత సారం**
**శరణాగతి గద్యం**
**శ్రీరంగ గద్యం**
**శ్రీవైకుంఠ గద్యం**
**నిత్యగ్రంథ.**

**ఇంకా సనాతన, భారతీయ ధర్మవిద్యల్లో భాగమైన 'ప్రస్థానత్రయం' మరొకటి.**


ఓటమిని పరిగెత్తించు అది నిన్ను విజయం దాకా తీసుకెళ్తుంది!



తండ్రి.. పదమూడేళ్లకే పెళ్లి చేసేశాడు. పెళ్లయిన మూడేళ్లకే తండ్రి కన్నుమూశాడు. తల్లి, ఇద్దరు తోబుట్టువులు, భార్య పోషణ భారం రామానుజుడిపై పడింది.

**గురువు కోసం అన్వేషణ**

ఒకపక్క కుటుంబపోషణ.. మరోపక్క గురువు కోసం అన్వేషణ.. చివరకు కాంచీపురానికి సమీపంలోని తిరుప్పుట్కులిలో యాదవ ప్రకాశుడనే పెద్ద గురువు ఉన్నాడని తెలిసి రామానుజుడు అక్కడకు వెళ్లారు. ఆయన అద్వైత సంప్రదాయ గురువు. అద్వైతం అంటే ఆదిశంకరాచార్య సంప్రదాయం. అదే ఊళ్లో విజయరాఘవ పెరుమాళ్ల అనే విష్ణుమూర్తి ఆలయం ఉంది. అక్కడే స్వామి జటాయువుకు మోక్షం ఇచ్చారని చెప్పుకుంటారు. అక్కడ విష్ణుమూర్తి చేతిలో పక్షి ఉంటుంది. ఆ ఆలయ మంటపంలోనే యాదవ ప్రకాశులు రామానుజుడికి విద్య నేర్పారు. కొంత కాలంలోనే మొత్తం విద్య నేర్చిన రామానుజుడు.. యాదవ ప్రకాశుడిని కొన్ని ప్రశ్నలు అడిగారు. వాటికి ప్రకాశుడు సమాధానం చెప్పలేకపోయారు. దాంతో ఆగ్రహించిన యాదవ ప్రకాశుడు.. 'రామానుజుడు నాకన్నా గొప్పవాడా? గురువునే అయిన నన్ను ఆ ప్రశ్నలు అడగడమేంటి?' అనుకున్నారు.

ఒకరోజు యాదవ ప్రకాశులు రామానుజుడిని పిలిచి, 'నాయనా! నా వళ్లు కాస్త పట్టు' అన్నారు. రామానుజుడు వళ్లు పడుతూ, 'స్వామీ! వేదాలలో, ఉపనిషత్తుల్లో లేనివేవైనా ఉంటే అవి నాకు బోధించండి' అని అడిగాడు. అప్పుడు యాదవ ప్రకాశుడు ఛాందోగ్య ఉపనిషత్తులోని మంత్రార్థాలను వివరించాడు. అందులోని ఒక శ్లోకం- 'తస్య యథా కప్యాసం పుండరీకమేవ అక్షిణే..' (నారాయణుడి కళ్లు పుండరీకం. అంటే తామరపూలలా ఉన్నాయి. ఆ తామరపూలు కోతి పృష్ఠభాగం ఉన్నట్టు ఎర్రగా ఉన్నాయి) గురించి గురువు చెబుతుండగా రామానుజుడి కళ్లంబడి నీళ్లు కారి అవి గురువు గారిపై పడ్డాయి.

'ఎందుకు బాధపడుతున్నావు?' అని గురువు అడిగారు.

'అంతటి నారాయణుడి కళ్లను కోతి పృష్ఠ భాగంతో పోలుస్తారా?' అంటూ రామానుజుడు అదే శ్లోకానికి మరో చక్కని అర్థం చెప్పారు.

'కపి' అనే పదానికి కోతి అనే కాదు.. 'తామరతూడు, సూర్యుడు' అనే అర్థాలు కూడా ఉన్నాయి. అలా తీసుకుంటే సూర్యకాంతితో వికసించిన పద్మం తామరతూడుపైన నిలబడి ఉందనే అర్థం వస్తుందని

## అంతరాలకు పాతర

◈ అందరినీ సమానంగా చూడాలని చెప్పడమే కాక, అందరికీ సమానస్థాయి ఇచ్చిన వాడు శ్రీరామానుజుడు.

◈ మంత్రాలు అందరికీ చెందవని, అవి కొందరికేనని ఆంక్షలున్న ఆ రోజుల్లో తాను సాధనతో సంపాదించిన రహస్య నారాయణ మంత్రాన్ని (ఓం నమో నారాయణాయ) ఆలయం గోపురం ఎక్కి అందరికీ చెప్పారు రామానుజుడు.

◈ కులాల పేరుతో హైందవజాతి చీలిపోయిందనే విమర్శకు జవాబుగా రామానుజుడు ఆలయ నిర్వహణలో అనేక విధులను,



కర్తవ్యాలను అన్ని కులాల వారికి అప్పగించి అందరి చేతా ఆలయ ప్రవేశం చేయించారు. వివిధ బాధ్యతలు అప్పగించారు.

◈ ఆడవాళ్లు వింటారు కనుక వాళ్ల ముందు మగవారు వేదాలు చదువుకోకూడదనే పరిమితులను, భగవంతుడిని ప్రార్థించడానికి కూడా వీల్లేదనే మూర్ఖ నియమాలను తోసిపుచ్చి మహిళలకు కూడా వేదాలను చదివే అవకాశం కల్పించారు.

◈ అంటరానితనాన్ని నిరసించి, నిమ్న కులస్థుడైన ధనుర్దాసును ఆంతరంగిక శిష్యుడిగా పెట్టుకున్నారు

◈ మేల్కోటే తిరునారాయణపురంలో విగ్రహాన్ని సుల్తాన్ నుంచి తిరిగి తీసుకుని వచ్చిన సందర్భంలో ఆ విగ్రహాన్ని అమితంగా ప్రేమించిన సుల్తాన్ కూతురు, గోదాదేవి వలే భగవంతుడి సేవలోనే జీవించి ఆయనలోనే లీనమైతే, ఆమెకు బీబీ నాచ్చియార్ అనే పేరు పెట్టి, ఆమె విగ్రహాన్ని స్థాపించి, పూజలు జరిపించారు రామానుజులు (నాచ్చియార్ అనే తమిళ పేరు తెలుగులో నాంచారమ్మగా మారింది).

◈ రహస్యాలు ఛేదించి, జ్ఞానం, వేదం, పూజ, దేవుడు.. ఇవి అందరికీ చెందుతాయని చాటి చెప్పి కులం, లింగం, మతం, అంటరానితనం లేని సమానతను వెయ్యేళ్ల కిందటే చాటినందుకు రామానుజుడు సమతామూర్తి అయ్యారు.

www.telugupatrika.net

రామానుజుడు వివరించారు. దాంతో అక్కడున్న శిష్యులంతా రామానుజుల తెలివిని మెచ్చుకున్నారు. అలా గురువులకే గురువు అయ్యారు రామానుజుడు.

ఈ విధంగా గురువైన యాదవ ప్రకాశుడితో వాదోపవాదాల్లో రామానుజులే ఎప్పుడూ గెలిచే వారు. దీంతో ఈర్ష్య పెంచుకున్న ప్రకాశకుడు రామానుజుడి హత్యకు పథకం పన్నారు. కానీ, ఆ విషయం తెలుసుకున్న రామానుజుడు తెలివిగా తప్పించుకున్నారు. ఆ తరువాత తన శిష్యగణం నుంచి రామానుజుడిని తప్పించారు ప్రకాశకులు. దీంతో రామానుజుడు అక్కడి నుంచి యమునాచార్యుడనే గురువు దగ్గర చేరడానికి శ్రీరంగం వెళ్లారు. ఈయన వెళ్లేసరికి ఆయన చనిపోయారు. ఇక, అప్పటి నుంచి రామానుజుడు శ్రీరంగంలోనే ఉండిపోయారు.

శ్రీరంగంలో అందరికీ మంత్రోపదేశం

శ్రీరంగంలో ఆధ్యాత్మిక విద్యతో కాలక్షేపం చేస్తున్న రామానుజుడికి, యమునాచార్యుడి శిష్యుడైన పేరాయనంబి– 'తిరుక్కొట్టియూర్‌లో గోష్ఠీపూర్ణుడనే గొప్ప పండితుడున్నాడు. ఆయన వద్దకెళ్లి తిరుమంత్రం, చరమ శ్లోకం నేర్చుకో' అని సలహానిచ్చాడు.. దీంతో రామానుజుడు ఆయన వద్దకు వెళ్లి వాటని నేర్పాలని కోరారు.

'ఆ మంత్రోపదేశానికి కొన్ని అర్హతలుండాలి. అవి నీలో ఉన్నాయో లేదో పరీక్షించి చెబుతా' అన్నారు గోష్ఠీపూర్ణులు. ఆయన పెట్టిన పరీక్షల్లో నెగ్గిన రామానుజుడు ఆ మంత్రోపదేశాన్ని పొందుతారు.

'ఓం నమో నారాయణాయ:' అనేది ఆ అష్టాక్షరీ చరమ శ్లోకం. చరమ శ్లోకమంటే భగవద్గీతలో కృష్ణుడు చెప్పిన చివరి శ్లోకం. దానినే మంత్రంగా తీసుకున్నారు పండితులు.

ఈ మంత్రాన్ని గురువు నుంచి రామానుజుడు పొందారని ఊళ్లోని అందరికీ తెలిసిపోయింది. అందరూ ఆయనను చుట్టుముట్టారు. ఆ తిరు మంత్రాన్ని తమకూ ఉపదేశించిన మోక్షం పొందే మార్గం ఉపదేశించాలని కోరారు. దీంతో రామానుజుడు ఆలోచనలో పడ్డారు. అయితే ఆ మంత్రాన్ని బయటకు చెప్పరాదని, ఎవరికీ ఉపదేశించరాదనేది గురువు గారి నియయం. ఇది రామానుజుడిని ఆలోచనలో పడేసింది. గురువు మాట కాదనలేక, రామానుజుడు పైకి సరేనన్నా.. 'నేను ఈ మంత్రాన్ని పొందడానికి ఎంతోకాలం ఎదురుచూశాను. దాన్ని సామాన్యులందరికీ చెబితేనే మేలు కలుగుతుంది' అని మనసులోనే తలిచారు.



## దివ్య దేశాలంటే..

వైష్ణవ మతంలో పన్నెండు (12) మంది మహాభక్తులను ఆళ్వార్లు అంటారు. రామానుజుని కంటే ముందే విశిష్టాద్వైతాన్ని అనుసరించి, భగవంతుడిపై ప్రేమపూర్వకమైన భక్తిలో మునిగితేలుతూ దివ్య ప్రబంధాలను రాసిన వీరు వాటిని పాశు రాల పేరుతో స్వరబద్ధంగా గానం చేసే వారు. అందుకే వీరు వాగ్గేయకారులుగా పేరొందారు. వారు పాశురాలను గానం చేస్తూ సందర్శించిన నూటా ఆరు (106) నారాయణ క్షేత్రాలే 'దివ్య దేశాలు'. వీటికి తోడు పరమపదంలో ఉన్న రెండు ధామాలను కలిపి నూట ఎనిమిది (108) దివ్యదేశాలుగా వ్యవహరిస్తారు. భూమి మీద ఉన్న 106 క్షేత్రాలను దర్శించి, ఆళ్వారులు ఆరాధించిన నారాయణమూర్తులను సేవించిన వారికి మిగిలిన రెండు పరంధామాలను చేరడం సులువనీ, అదే ముక్తి మార్గమని బోధించారు రామానుజులు. అందుకే వైష్ణవ క్షేత్రాలలో ఆళ్వారుల విగ్రహాలనూ, రామానుజుని విగ్రహాన్నీ ఏర్పాటు చేయడం ఆనవాయితీ. రామానుజుని సమతా మూర్తి విగ్రహం చుట్టూ ఈ 108 దివ్యదేశాల ప్రతిరూపాలనూ ప్రతిష్ఠించారు.

### దేవుడు తిననప్పుడు నైవేద్యం పెట్టడం ఎందుకు? పెట్టేటప్పుడు సరిగా పెట్టకపోవడం ఎందుకు?

విగ్రహాన్ని సజీవ చైతన్యమూర్తిగా భావించే వారు రామానుజులు. అందుకే భగవంతుడి ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా, మారుతున్న రుతువులకు తగినట్టుగా తాజా పదార్థాలతో నైవేద్యాలను తయారు చేసి భగవంతుడికి నివేదించాలని ఆయన చెప్పేవారు. ఇది నాటి అర్చక వర్గాల్లో విమర్శకు కారణమైంది.

'స్వామి తింటాడా ఏమన్నా?' అన్నారు కొందరు రామానుజుల వారి తీరును వెక్కిరిస్తూ.. ఆయన వారికి సరైన విధంగా బదులిచ్చారు.

'తిననప్పుడు పెట్టడం ఎందుకు? పెడుతున్నప్పుడు సక్రమంగా పెట్టాలి' అని రామానుజులు ఈ విషయంలో కఠినంగా వ్యవహరించారు. దీంతో కక్షగట్టిన కొందరు స్వామి వారి తీర్థంలోనే విషం కలిపి రామానుజులపై హత్యాయత్నం చేశారు. అది తెలిసి కూడా స్వామినే తలుచుకుని రామానుజులు ఆ తీర్థాన్ని స్వీకరించారు. దీంతో ఆ విషం ఆయనను ఏమీ చేయలేకపోయింది.

మరోసారి ఆయనకు వేసే భిక్షలో విషం కలిపారు. భర్త బలవంతంతో విషం కలిపిన భిక్షను రామానుజుని పాత్రలో వేసిన ఇల్లాలు కన్నీళ్లతో ఆయనకు నమస్కరించింది. భిక్ష వేసిన గృహిణి నమస్కరిస్తే సన్యాసి ఆ పూట ఉపవాసం ఉండాలనేది నియమం. అది తెలిసీ ఆమె ఎందుకలా చేసిందోనని ఆలోచిస్తూ రామానుజులు ఉపవాసం ఉండిపోయారు. ఆమె వేసిన భిక్షను పక్కన పెట్టేయగా, అది తిన్న కాకి ప్రాణాలు విడిచింది. ఈ సంఘటనతో కలత చెందిన రామానుజులు అప్పటి నుంచి ఆహారం తీసుకోవడం మానివేశారు. దీంతో ఆయన బాగా నీరసించిపోయారు. గురువు గోష్ఠీపూర్ణులు కలుగచేసుకుని అప్పటి నుంచి రామానుజుడికి భోజనం వండి పెట్టే బాధ్యతను ఒక శిష్యుడికి అప్పగించారు.

**శ్రీరామానుజుల కృషి ఫలితంగానే భారతదేశంలో భక్తి ఉద్యమం ఊపందుకుంది. ఊరూరా ఆలయాలు వెలిశాయి.**

www.telugupatrika.net



చిన్న చిరునవ్వు ఎంత కష్టానైనా భరిస్తుంది.

SDK INSURANCE

AN ALL ENCOMPASSING SOLUTION TO YOUR EVERY INSURANCE NEED.





Insurance Companies We are Affiliated with + More

HUMANA, MassMutual, TRANSAMERICA, Protective, Anthem, Banner Life, UnitedHealthcare, Lincoln Financial Group, aetna, Kaiser Permanente, ATHENE, SBLI, AIG, ambetter, Prudential, PennMutual, Nationwide, GUARDIAN, American National, New York Life

Health | Life | Disability | Medicare | Vision | Long Term Care | Dental

Serving Families, Small Business, and Professionals for their Insurance Needs since 1986.

Call Sunil Sachdeva at 678-521-8484

www.sdkinsurance.com | sunil@sdkinsurance.com | renu@sdkinsurance.com



LET US HELP PROTECT YOUR DREAMS.





Kaushalkumar Thakkar, Agent
5400 Lawrenceville Hwy, Suite A
Lilburn, GA 30047
Bus: (770) 280-4340
Mobile: 404.933.7262
Fax: 855.823.8170
kthakkar@amfam.com

Mittal Thakkar, Agency
Branch Manager
for Kaushal Thakkar, Agent
875 Oak Rd Ste 105
Lawrenceville, GA 30044
Bus: (770) 280-4340

AMERICAN FAMILY INSURANCE

24-HOUR CLAIMS REPORTING & CUSTOMER SERVICE 1-800-MYAMFAM (692-6326)

HOME | AUTO | LIFE | BUSINESS | FARM & RANCH AMFAM.COM

American Family Mutual Insurance Company, S.I. and Its Operating Companies, American Family Insurance Company, American Family Life Insurance Company, 6000 American Parkway, Madison, WI 53783 010996 – Rev. 7/17 ©2015 – 6978353



Om Sri Maha Ganapathaye Namaha





Hindu Priest

Phanikumar K. Pidaparthi

Working as Freelance Priest
Available for all Poojas

Cell: 404-944-6366
Ph:770-994-1754
E-mail: phanik71@gmail.com

Well Experienced, Knowledgeable about Hindu Traditional Values and can explain about Poojas. Serving in & out of Georgia, and living in Cumming-GA. Fluent in English, Telugu and Tamil

Ganapathy Homam, Navagraha Homam, Ayushya Homam, Sudarshana Homam Gruhapravesham (New House Pooja),

All Functions can be performed professionally up to your Satisfaction. God bless all.
May everyone be with, full of Courage, Compassion, Grace, Love, Mercy and Forgiveness.

*May the blessings of the Lord be always with you and your family. Thank you all*


www.telugupatrika.net

పరమాత్ముడిని చేరుకునే మార్గాన్ని రహస్యంగా ఉంచడం ఎందుకు?, జ్ఞానం కొందరికే పరిమితం కావాలా? ఇంత గొప్ప విజ్ఞానాన్ని నా ఒక్కడి కోసమే వినియోగిస్తే అది స్వార్థం అనిపించుకోదా? తిరు మంత్రం భగవంతుడిదైతే.. ఆయన అందరివాడైతే, తిరు మంత్రమూ అందరిదీ కాకూడదా?..'

రామానుజుడు ఇలా ఆలోచిస్తూ అక్కడే ఉన్న సౌమ్య నారాయణుడి ఆలయానికి వెళ్లారు. తాను అంతగా



కష్టపడి నేర్చుకున్న ఈ మంత్రార్థ సంపదను అందరికీ పంచాలని నిర్ణయించుకున్నారు. ఊరివాళ్లందరినీ పిలవాలని శిష్యులకు పురమాయించారు. అందరూ అక్కడకు చేరుకున్నారు. అప్పుడు రామానుజుడు ఆలయ శిఖరంపైకి ఎక్కారు. 'అందరూ రండి. వినండి. ఈ మంత్రం మనందరిదీ. నేను నేర్చుకున్నది మీకూ చెబుతాను. దాన్ని జపించండి. అంతరార్థాలు తెలుసుకుని తరించండి' అంటూ 'ఓం నమో నారాయణాయ:' అనే అష్టాక్షరీ మంత్రాన్ని అందరి చేత పలికించారు. ఆచార్యుల వద్ద తాను నేర్చుకున్న విశేషాలను వివరిస్తూ సుదీర్ఘంగా ఉపన్యసించారు.

అప్పటి వరకు కొందరికే పరిమితమైన రహస్యం ఆనాడు అలా బహిర్గతమైంది. కుల, మత, వర్గ, వర్ణ భేదాలేవీ లేకుండా ఊరు ఊరంతా తిరుమంత్రం, చరమ శ్లోకాల విశేషాలను వీనులవిందుగా ఆలకించింది.

మంత్రాన్ని రహస్యంగా ఉంచాలన్న తన మాటను లెక్కచేయని రామానుజుడిపై గురువైన గోష్ఠీపూర్ణుడు ఆగ్రహించాడు. ఎందుకిలా చేశావని ప్రశ్నించారు. 'అందరినీ కరుణించి మోక్ష మార్గానికి మళ్లించే తిరు మంత్రాన్ని నా మనసు లోపల దాచుకోకుండా లోకానికి అంకితం చేయాలనుకున్నాను. వాగ్దాన భంగం చేసినందుకు నేనొక్కడినే నరకానికి వెళ్తాను. కానీ, ఇంతమంది భక్తులు ముక్తి మార్గంలో పరమాత్ముడిని చేరుకోగలిగితే అంతకన్నా కావాల్సిందేముంది?' అని రామానుజుడు బదులిచ్చారు. ఈ జవాబు గురువును ఆలోచింప చేసింది. అయితేనేం.. ఉదాత్తమైన ఆయన ఆశయం పులకింపచేసింది. దాంతో- 'నీ భక్తి మార్గాన్ని లోకమంతా చాటు. అది రామానుజ మార్గమై వర్ధిల్లుతుంది' గురువు ఆశీర్వదించారు.

**అందరికీ ఆలయ ప్రవేశం**

శ్రీరంగంలోని రంగనాథ స్వామికి ధరింపచేసే ధోవతులను ఒక చాకలి రోజూ ఉతికి తెచ్చేవాడు. రామానుజుడు అతడి భక్తికి, సేవాభావానికి సంతోషించి, స్వామి సేవకు తనతో పాటు అతడినీ భాగస్వామ్యుడిని చేశారు. తనతో పాటు చాకలినీ ఆలయ గర్భగుడిలోకి తీసుకుని వెళ్లేవారు. ఇలా ఇంకా ఎంతో మంది దళితులు, నిమ్న కులస్తులకు ఆలయ ప్రవేశం కల్పించారు. కొన్ని ఆలయాలకు దళితులనే పూజారులుగా నియమించారు. ఆ రోజుల్లో నిమ్న కులస్తులను ఆలయాలకు ఆమడ దూరంలో ఉంచేవారు. ఈ కుల వివక్షను రామానుజుడు తులనాడారు. కులం కంటే గుణం ముఖ్యమని చాటారు. భగవంతుడి ముందు అందరూ సమానమేనని సోదాహరణంగా నిరూపించారు.



## ఆయనే లేకుంటే ఆలయాలే లేవు!

**నిజానికి మన నేలపై వెయ్యేళ్ల క్రితం రామానుజుల వారే గనుక నడయాడకుండి ఉంటే.. ఈ రోజు మన నేల పుణ్యభూమి అయ్యేది కాదు. ఆలయాలు ఉండేవి కావు. ఈనాడు మనం దేవుళ్లను పూజిస్తున్న వివిధ ఆరాధన పద్ధతులన్నిటికీ ఆయనే ఆద్యులు. అందుకే రామానుజుడి స్ఫూర్తి మనలో లేకుంటే సనాతన ధర్మనిష్ఠకు అర్థం లభించదు. ఆచరణ సాధ్యం కాదు.**

**అద్వైతం అంటే రెండుగా లేకపోవడం. ఇది ఆదిశంకరుల సిద్ధాంత మార్గం. రామానుజుల ముందు దేశమంతా అద్వైత భక్తి మార్గమే అవలంబించేది.**

రామానుజులు వచ్చాక.. విశిష్టాద్వైతాన్ని ప్రతిపాదించారు. విశిష్టాద్వైతం అంటే ఒక్కటిగా ఉండేందుకు ప్రకృతిని ఆరాధించడం. ఇప్పుడు మన హైందవ ఆధ్యాత్మిక ధర్మంలో ఇదే ఆచరణలో ఉంది. రామానుజుడు అవతరించే సమయానికి వేంగి చాళుక్య సామ్రాజ్యానికి, చోళ సామ్రాజ్యానికి ఒకే ఒక్క వారసుడై ఆంధ్ర, తమిళనాడు, శ్రీలంక ప్రాంతాలన్నింటినీ ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలిన మన తెలుగు వాడు కులోత్తుంగ చోళుడు.. అప్పటికింకా రాజ్యానికి రాలేదు. నాటి మన తెలుగుగడ్డపై కాకతీయ సామ్రాజ్యం స్థిరపడలేదు. కర్ణాటకలో హొయసల సామ్రాజ్యం ఏర్పడలేదు. అన్నిటి కంటే ముఖ్యంగా అప్పటికి ఇంకా సోమనాథ్ దండయాత్ర జరగలేదు. భారతదేశంలో రాజకీయ, సామాజిక అస్థిరతకు దారితీసిన ముఖ్య ఘట్టం.. విగ్రహారాధనను ద్వేషించే మతాల వారి ఏలుబడి మొదలు కావడం. అది జరగడానికి ముందే ఈ నేలపై రామానుజులు అవతరించారు.

### ఏకైక అవయవం ధ్యాయేత్..

భగవదారాధనలో భగవంతుని అంగ, ప్రత్యంగ సౌందర్యం ఆస్వాదిస్తూ ఆరాధన చేయాలని పై ఆగమ వాక్యం చెబుతోంది. కృతయుగంలో సమీపవర్తిగా, త్రేతాయుగంలో సాదృశునిగా, ద్వాపరయుగంలో లీలా విభూతితో జీవులను ఉద్ధరించిన పరమాత్మ కలియుగంలో అర్చామూర్తిగా సేవలు అందుకుంటున్నాడు. కలియుగంలో అందరికీ సేవించదగినది, ఆశ్రయించదగినది పరమాత్ముని అర్చారూపమే. అదే విగ్రహ రూపంలో కోవెలలో కొలువుదీరిన రూపం. మన ఆరాధనలన్నింటికీ ఆలంబనమైన ఆలయ వ్యవస్థను నిలబెట్టడానికి, దానికి గానూ విశిష్టాద్వైత సంప్రదాయాన్ని ప్రవేశపెట్టడానికి విష్ణుమూర్తి అంశ అయిన ఆదిశేషుడే స్వయంగా రామానుజుల రూపంలో ఈ భూమిపై వెయ్యి సంవత్సరాలకు పూర్వం అవతరించారు. అనుకున్నది సాధించి, ఆలయ వ్యవస్థను ఏర్పరిచి, సమానతను సాధించి తన అవతార కార్యాన్ని పరిపూర్తి చేశారు రామానుజులు.

**న చేద్రామాను జేత్యేషా**
**చతురా చతురక్షరీ**
**రామ వస్థాం ప్రపద్యతే**
**జంతవో హస్త మాదృశ:**

'రామానుజ' అనే నాలుగు అక్షరాలు లేకపోతే జనన మరణ స్వభావులమైన మాబోటి వారి గతి ఏమై ఉండేదో'నని భావం.

www.telugupatrika.net







# LOOKING FOR YOUR DREAM HOME?

## Please call me to understand my best value offerings to buy or sell your home.

## About me

- Getting the best deal out of a real estate transaction, be it identifying a dream home or managing a hard-earned investment, is my passion.
- I have been successfully investing in residential & commercial properties for several years. My success in real estate investments has urged me to become a real estate agent with the only objective to benefit my clients from my experience of getting a best deal.
- I have been in the corporate services industry serving both internal and external customers for more than 25 years. I have always strived for 100% customer satisfaction by putting them in front of everything else.
- I strive to bring the same values to my real estate business. I personally guarantee that your valued trust in me will only grow stronger on closing a deal and you would have earned a lifetime friend in the real estate business.

## My Services

- ✔ Identify your dream home
- ✔ Selling your home for the best value
- ✔ Strategies to invest in income producing properties in line with your long-term goals & risk potential
- ✔ Residential leasing

AllTrust Realty

**2475 Northwinds Pkwy #200, Alpharetta, GA 30009**

**Email :sreddy@homesbysr.com**

**O: 678 671-6616 Cell : 770 299-9287**






అందుకే రామానుజుడిని సత్వ గుణ సంపన్నుడని అంటారు. ఆయన కరుణా సముద్రుడు. పరుల దు:ఖాన్ని తన కరుణతో, దయతో పోగొట్టే దయాళుడని రామానుజుల వారి భక్తుల విశ్వాసం.

### ఆయన మార్గం.. విశిష్టాద్వైతం

రామానుజుడు విశిష్టాద్వైత మతాన్ని ప్రబలంగా ప్రతిపాదించారు. దక్షిణ భారతదేశంలో ప్రతిపాదితమైన మూడు ముఖ్య సిద్ధాంతాల్లో విశిష్టాద్వైతం ఒకటి. ద్వైతం, అద్వైతం మిగతా రెండూ. విశిష్టాద్వైతాన్నే వైష్ణవమనీ అంటారు. ఇది వెయ్యేళ్లకు ముందు నుంచే ఉన్నా రామానుజుని వల్లే ఖ్యాతి పొందింది. ఆదిశంకరులు ప్రతిపాదించిన అద్వైత సిద్ధాంతంలో కొన్ని మార్పులు చేసి విశిష్టాద్వైతానికి ఒక రూపం తెచ్చారు రామానుజులు.



విశిష్టాద్వైత సిద్ధాంతం ప్రకారం- దేవుడు ఒక్కడే. అతడు సాకారుడు. అతడే నారాయణుడు. లక్ష్మీదేవి నారాయణుడిలో ఒక భాగం. ఆ దేవుడొక్కడే స్వతంత్రుడు. జీవి, ప్రకృతి పరతంత్రులు. పరమాత్మ నుంచి ఆత్మ జనిస్తుంది. జీవాత్మ పరమాత్మ సన్నిధికి చేరడమే మోక్షం. ఆ మోక్షానికి సాధనం అచంచలమైన విష్ణుభక్తి. మనసా, వాచా, కర్మణా ఆ భగవంతుని శరణాగతి పొందాలి. రామానుజులు తన జీవితమంతా ఈ సిద్ధాంత ప్రచారానికే వినియోగించారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో తిరిగిన ఆయన ఎన్నో ఆలయాల్లో వైష్ణవాగమనాల ప్రకారం విగ్రహ మూర్తులను ప్రతిష్ఠింప చేశారు. ఎన్నో ఆలయాలకు ఆగమ సిద్ధాంతాలను ఏర్పాటు చేశారు. విశిష్టాద్వైతాన్ని ఊరూరా ప్రచారం చేశారు. అంటరానితనాన్ని దూరం చేసేందుకు ప్రయత్నించారు. స్త్రీలను భగవదారాధనకు దగ్గర చేశారు. తుదకంటూ సమతాస్ఫూర్తిని చాటిన ఆ దివ్యమూర్తి, 1137వ సంవత్సరం మాఘ శుద్ధ దశమి, శనివారం నాడు తన నూటా ఇరవై సంవత్సరాల వయసులో వైకుంఠ సాయుజ్యం పొందారు. ఆయన పరమపదించి వెయేళ్లు అవుతున్నా.. ఆయన కాయం ఇప్పటికీ భద్రంగానే ఉందని అంటారు శిష్యులు. ఆయన శ్రీరంగంలోని ఆలయ 4వ ప్రాకారంలో పద్మాసనంలో యోగ భంగిమలో కూర్చుని శరీరాన్ని విడిచిపెట్టారు. ఇప్పటికీ ఆయన శరీరం అక్కడే ఉందని అంటారు. ప్రతి సంవత్సరం రెండుసార్లు ఆయనకు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆ సమయంలో కర్పూరం, కుంకుమపువ్వు కలిపి నూరి.. ఆ మిశ్రమాన్ని శరీరానికి పూస్తారు. దీనివల్ల ఆయన శరీరం ఎర్రగా కనిపిస్తుంది.

## రామానుజుడు ఓ భక్తి పతాక

"దళితులు వెలివాడలను దాటి రాలేని రోజుల్లో.. వచ్చినా వీపునకు చీపురు వేలాడేసుకోవాల్సిన దురదృష్టకర పరిస్థితుల్లో.. భగవంతుని దృష్టిలో అందరూ సమానమేనని చాటి చెప్పారు రామానుజులు. బోధనలతో సరిపెట్టుకోలేదు. ఆలయ సేవల్లో అన్ని వర్ణాలనూ భాగస్వాముల్ని చేశారు. కొందరికి పల్లకి మోసే సేవ అప్పగించారు. ఇంకొందరికి వింజామరలు వీచే అదృష్టం కల్పించారు. మరికొందరికి దివిటీలు పట్టే భాగ్యం ప్రసాదించారు. కులం కాదు.. గుణం గొప్పదని చాటారు. గుణాన్ని మించిన యోగ్యత లేదన్నారు. ఆ మార్పులు ఛాందసవాదులు జీర్ణించుకోలేకపోయారు. శాస్త్ర విరుద్ధమని గగ్గోలుపెట్టారు. అధర్మమంటూ ఆగ్రహించారు. రామానుజులు ఆ విమర్శలను పట్టించుకోలేదు. సాక్షాత్తూ భగవానుడే తాను అందరివాడినని భగవద్గీతలో ప్రకటించినపుడు.. మనలో మనం ఇలాంటి భేదాలు సృష్టించుకోవడం సరి కాదని హితవు పలికారు. మహిళల విషయంలోనూ అంతే.. స్త్రీ మాతృమూర్తిగా జగత్తుకే మాటలు నేర్పుతుందే.. చదువులమ్మ సరస్వతి కూడా ఓ మహిళే. అలాంటి తల్లి నోరారా చదివితే, మంత్రం అపవిత్రం అవుతుందా? కానే కాదు. అయితే, గియితే మరింత పవిత్రం కావాలి కానీ అంటూ మహిళలకు మంత్ర యోగ్యత కల్పించారు. ఆధ్యాత్మిక సాధనకు అవకాశం ఇచ్చారు. ఆ ప్రోత్సాహంతోనే ఎంతోమంది మహిళలు ఆ కాలంలో పండిత చర్చల్లో పాల్గొన్నారు. ఆధ్యాత్మికోన్నతిని సాధించారు. తన తరువాత వచ్చిన ఆధ్యాత్మికవేత్తలకు రామానుజుడు స్ఫూర్తి ప్రదాత. అప్పటి దాకా ప్రపంచమంటే మాయ. ఆ మాయావాదాన్ని ఆయన ఖండించారు. నువ్వు నిజం. నీ బతుకు నిజం. నీ అనుభవాలు నిజం. ఈ జగత్తు అంతా నిజం అని చాటి చెప్పారు. ఆ మూలాల ఆధారంగానే, మధ్వాచార్యులు, వల్లభాచార్యులు, ప్రభుపాదులు.. ఎవరికి వారు తమ సిద్ధాంతాలను నిర్మించుకున్నారు. అలా భక్తి ఉద్యమానికి మూల పురుషులుగా నిలిచారు రామానుజులు.

**రామానుజులు తమిళనాడులో పుట్టి పెరిగారు. దేశమంతటా తిరిగి సమతావాదాన్ని బోధించినా ఎక్కువ కాలం ఉన్నది శ్రీరంగం, కాంచీపురంలోనే. అయినా, ఆయన విగ్రహాన్ని హైదరాబాద్ సమీపంలోనే ఎందుకు ప్రతిష్ఠిస్తున్నామంటే.. ఈ స్థలానికి ఉన్న ప్రత్యేకతే. మేం 2004లో మొదటిసారి ఈ ప్రాంతాన్ని చూశాం. ఈ ప్రదేశం మధ్యలో ఎత్తుగా ఉండి, చుట్టూ పల్లంగా ఉంటుంది. అంటే ఇది కూర్మాకృతిలో ఉండే భూమి. పండితులు ఈ భూమిని చూసినపుడు ఇక్కడ ఏ కార్యం చేపట్టినా లోకానికి అద్భుతమైన ప్రభావాన్ని అందిస్తుందని చెప్పారు. అదే నిజమైంది. ముందుగా ఇక్కడ చిన్న ఆలయం, హాలు కట్టాలనుకున్నాం. కానీ, ఇప్పుడింత అద్భుత ఆలయం ఏర్పడింది".**

**- త్రిదండి చినజీయర్ స్వామీజి**

www.telugupatrika.net



"పరాజయం నుండి గుణపాఠం నేర్చుకోవాలి. విజయం నుండి వినయం నేర్చుకోవాలి."



## వెంకన్న విష్ణువేనని రామానుజుడే చెప్పారు

ఆదిలో తిరుమల తిరుపతిలో కొలువైన దైవంపై వైష్ణవులు, శైవుల మధ్య ఎంతో వివాదం నడిచింది. తిరుమల వేంకటేశ్వరుడు శివుడని, సుబ్రహ్మణ్యేశ్వరుడనీ వాదనలు పుట్టుకొచ్చాయి. దీనిపై తగాదాలు జరిగాయి. అయితే, వేంకటేశ్వరస్వామి విష్ణువు రూపమేనని రామానుజుడే నిర్ధారించారు. అప్పట్లో తిరుమల ప్రాంతాన్ని పరిపాలిస్తున్న యాదవరాజు వద్దకు శైవులు వెళ్లి.. తిరుమలలో వైష్ణవ పూజలకు బదులు శైవారాధనకు అవకాశం కల్పించాలని కోరారు. ఇది తెలుసుకున్న రామానుజుడు యాదవరాజు వద్దకు వెళ్లి శైవులతో వాదనకు దిగారు. పౌరాణిక ఆధారాలను, శాస్త్ర విధానాలను చూపించి, విగ్రహం విష్ణుమూర్తిదేనని ఒప్పించారు. అంతేకాదు.. వేంకటేశ్వరుడి విగ్రహం ఎదుట బంగారంతో చేయించిన వైష్ణవాయుధాలు, శైవాయుధాలు ఉంచి, 'నువ్వు ఏ దైవానివైతే ఆ ఆయుధాలే స్వీకరించు' అని ప్రార్థించి తలుపులు మూశారు. తెల్లవారి తలుపులు తెరిచే సరికి, ధ్రువబేరానికి శంఖుచక్రాలు ఆయుధాలుగా కనిపించాయి. దాంతో మూల విరాట్టు విష్ణువు అవతారమేనని నిర్ధారణైంది. దీంతో తిరుమలలో తిరిగి వైష్ణవారాధన ఆరంభమైంది. తరువాత తిరుమలలో కైంకర్య సేవలు సవ్యంగా జరిగేందుకు రామానుజుల వారు ఏకాంగి వ్యవస్థను ఏర్పాటు చేయించారు. తిరుపతిలోని గోవిందరాజుల ఆలయాన్ని నిర్మింపచేసింది రామానుజులేనని అంటారు.



## సహస్రాబ్ది సమారోహం

శ్రీరామనగరంలో వెలసిన రామానుజుల భారీ విగ్రహాన్ని స్టాట్యూ ఆఫ్ ఈక్విటీ (సమతా విగ్రహం)గా పిలుస్తున్నారు. ఈ విగ్రహావిష్కరణ, ఇతర పూజా కార్యక్రమాలను ఫిబ్రవరి 3 నుంచి 14వ తేదీ వరకు నిర్విఘ్నంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను 'శ్రీరామనుజుల సహస్రాబ్ది సమారోహ' పేరుతో నిర్వహించారు. ఫిబ్రవరి 3న అగ్ని ప్రతిష్ఠ, అష్టాక్షరి జపంతో సమారోహం ప్రారంభమైంది. ఫిబ్రవరి 5న వసంత పంచమి నాడు భారత ప్రధాని నరేంద్ర మోదీ సమతామూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఫిబ్రవరి 8న ధర్మ సమ్మేళనం నిర్వహించారు. ఫిబ్రవరి 11న సామూహిక ఉపనయం, 12న విష్ణు సహస్రనామ పారాయణం, 13న రామానుజాచార్య సువర్ణమూర్తి విగ్రహ ఆవిష్కరణ, 14న మహా పూర్ణాహుతితో ఉత్సవాలు ముగిశాయి.

ఉత్సవాలు జరుగుతున్న సమయంలోనే భారత ప్రధాని మోదీ మొదలుకుని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దంపతులు, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా వంటి ప్రముఖులు సమతామూర్తిని సందర్శించారు.

శ్రీ లక్ష్మీనారాయణ క్రతువు పేరుతో మహా యజ్ఞాన్ని నిర్వహించారు. వేదాల్లో ప్రస్తావించిన విధంగా అన్ని ప్రక్రియలను పాటిస్తూ ఈ రోజుల్లో ఇలాంటి యజ్ఞాలను నిర్వహించడం మాటలు కాదు. 144 పెద్ద యాగశాలల్లో పన్నెండు రోజుల పాటు 1,035 హోమగుండాలలో ఈ యజ్ఞాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 2న మొదలై 14న ముగిసిన ఈ క్రతువులో కొన్ని లక్షల లీటర్ల నెయ్యిని స్వాహా చేశారు. శుద్ధమైన ఆవు పాల నుంచి పద్ధతి ప్రకారం వెలికి తీసిన వెన్న, కాచిన నేయితోనే ఈ హోమగుండాలు ప్రజ్వరిల్ల వలసి ఉంటుంది. ఒక్క లీటర్ నేయికి రెండు వేల రూపాయలు ఖర్చయ్యాయని అంచనా.

శ్రీ రామానుజుల దివ్య క్షేత్రానికి ప్రధాన వాస్తు శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్‌గా శ్రీమాన్ ప్రసాద్ వ్యవహరించారు. ఈయన చినజీయర్ స్వామికి పరమభక్తుడు. ఆయన మార్గదర్శకత్వంలో దేశంలోని వివిధ వైష్ణవాలయాలను సందర్శించి ఈ క్షేత్రానికి తుదిరూపునిచ్చారు. ఇక్కడ ప్రపంచంలోని దాదాపు 195 దేశాలకు చెందిన ప్రతినిధులు తరలివచ్చి ఈ సమతా ప్రాంగణంలో పతాకాలను ఆవిష్కరించారు.

సమతాస్ఫూర్తిని చాటే ఈ క్షేత్రాన్ని సందర్శించడం ఒక ఆధ్యాత్మికానుభూతి. ఈ క్షేత్ర సందర్శనకు నామమాత్రపు రుసుముతో టికెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు.

www.telugupatrika.net

# INDIACO®

NOBODY GIVES YOU INDIA LIKE WE DO!

**WE ARE HIRING!** SCAN THIS CODE TO JOIN OUR TEAM NOW

Puja Supplies, Fasting Items, Eco-Friendly Holi Colors, Pichkari, Idols For Worship, Indian Sweets, Snacks, Lamp Oil, Diyas, And Much More

## AVAILABLE AT INDIACO ATLANTA FOR YOUR THIS YEAR'S UPCOMING FESTIVE CELEBRATIONS!




## 11720 MEDLOCK BRIDGE RD SUITE- 545, JOHNS CREEK, GA 30097

INDIACO.COM/ATLANTA | SUPPORT@INDIACO.COM | (470) 545-0064 | FIND US ON: FACEBOOK.COM/INDIACOATLANTA

## IN 2022 INDIACO WILL BE HOME DELIVERING GROCERIES THROUGH GHAR BAZAAR IN ATLANTA!




EXPERIENCE THE MOST CONVENIENT WAY OF SHOPPING YOUR INDIAN GROCERIES!

GHAR BAZAAR MOBILE APP WILL BE AVAILABLE FOR ATLANTA SOON!

## WHY ORDER THROUGH THE GHAR BAZAAR APP?

- **FREE HOME DELIVERY** (T&C apply)
- **SAME LOW IN-STORE PRICES**
- **FROZEN, FRESH FRUITS, VEGETABLES & DAIRY DELIVERED IN TEMPERATURE CONTROLLED VEHICLES.**
- **ENJOY GROCERY SHOPPING FROM ANYWHERE**
- **NO MEMBERSHIP FEE**

GHAR BAZAAR

FOR LATEST UPDATES STAY TUNED TO FACEBOOK.COM/GHARBAZAARDFW & WWW.INDIACO.COM/ATLANTA

www.telugupatrika.net

# RAJULA'S KITCHEN ATLANTA (INSIDE INDIACO STORE)

## 11720 MEDLOCK BRIDGE RD SUITE- 545, JOHNS CREEK, GA 30097

**WWW.RKUSA.COM | (470) 275-3122 | SUPPORT@RKUSA.COM**

DAILY FRESH ★ CHAATS ★ STREET FOOD ★ WWW.RKUSA.COM ★ FRESH SNACKS

RAJULA'S KITCHEN

INDIAN VEGETARIAN EATERY!






**100% VEGETARIAN FOOD**

**Vegan** OPTIONS AVAILABLE

**STREET STYLE CHAATS, FRESH JUICES, INDIAN SWEETS, SNACKS, AND MUCH MORE . SCAN THE CODE TO CHECKOUT OUR MENU NOW!**

**DAILY FRESH!**

**SPECIAL OFFER!**

**$0.99 PER PACK (5PCS/PACK)**

LIMIT 2 PACKS




**FAMILY SIZE 10 PIECES ROTI PACKS AVAILABLE TOO!**

**MANGO LASSI**




**FRESHLY SQUEEZED SUGARCANE JUICE**

**WE MAKE FRESH EGG FREE PAVS TOO!**

## THE HOME OF $0.99 ROTIS!

This offer is available until Mar 05, 2022 or while supplies last. We are not responsible for any typographical errors. We reserve the right to refuse service to any one or change terms of this offer without giving prior notice to anyone.




**RAJULA'S KITCHEN FRESH IDLI/DOSA BATTER (4 LBS & 8LBS) COMING SOON!**

**FRESH PICKLES & SWEETS AVAILABLE TOO!**



**FIND US ON: FACEBOOK.COM/RAJULASKITCHEN**

www.telugupatrika.net

కవర్ స్టోరీ

# భువిపై వెలసిన అద్భుతం

**సమతా స్ఫూర్తి కేంద్రం అనేక విశేషాల కలబోత. నలభై ఐదు ఎకరాల విస్తీర్ణంలో వెయ్యికోట్ల రూపాయల వ్యయంతో 216 అడుగుల ఎత్తున సమతామూర్తి రామానుజుల వారి విగ్రహాన్ని, ఇతరత్రా ప్రాంగణాన్ని నిర్మించారు. ఇక్కడున్న విశేషాలేమిటంటే..**



## ప్రవేశ ద్వారం

కాకతీయుల నిర్మాణ శైలితో నాలుగు తోరణాలు నిర్మించారు. ఇవి ముప్పై అడుగుల ఎత్తు, 9.6 అడుగుల వెడల్పుతో ఉంటాయి.

గరుడ, హనుమ మండపాలు:

నలభై ఐదు అడుగుల ఎత్తున ఈ రెండు మండపాలు ఉంటాయి. ఒకవైపు గరుడుడు, మరోవైపు హనుమంతుడి విగ్రహాలు పద్దెనిమిది అడుగుల ఎత్తున దర్శనమిస్తాయి. ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను కైలాష్, ఎల్లోరా గుహల శైలిలో నిర్మించారు. తమిళనాడు రాష్ట్రంలోని ప్రాచీన చోళ, పల్లవ కాలం నాటి శైలిలో ప్రవేశద్వారంలోని గోపురాలు నిర్మించారు. ఇందుకోసం రెండు లక్షల చదరపు అడుగుల రాయిని వాడారు.

## జల తరంగిణి

నూట ఎనిమిది అడుగుల వృత్తాకార చుట్టుకొలత.. ముప్పై ఆరు అడుగుల ఎత్తుతో అష్టాదశ పద్మాకృతిలో జల తరంగిని (ఫౌంటెన్) ఉంటుంది. ఫౌంటెన్ పైనున్న తామరపువ్వులో రామానుజాచార్యుల వారి విగ్రహం ఉంటుంది. ఫౌంటెన్ చుట్టూ ఉన్న ఎనిమిది పువ్వులు.. ఎనిమిది జీవరాశుల నుంచి నీళ్లు వెదజల్లి రామానుజాచార్యకు అభిషేకం చేస్తాయి. ఫౌంటెన్ గొట్టంపైన తామసానికి ప్రతీక అయిన సింహాలు, రాజసానికి ప్రతీక అయిన ఏనుగులు, సత్యగుణ ప్రతీకలైన హంసలను తీర్చిదిద్దారు. వీటన్నింటిపై ఆచార్యదేవుడు కొలువుదీరి ఉంటాడు. ఈ ఫౌంటెన్‌ను ఒక్కసారి నీటితో నింపాలంటే లక్ష లీటర్లు అవసరం.

## 108 దివ్య దేశాలు

దేశవ్యాప్తంగా వేర్వేరు కాలాల్లో నిర్మితమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి, అనంత పద్మనాభస్వామి, శ్రీరంగం, ద్వారక, అయోధ్య, ముక్తినాథ్, బద్రినాథ్, నైమిశారణ్యం వంటి నూట ఎనిమిది ఆలయాలను (వీటినే దివ్యదేశాలు అంటారు) ఇక్కడ అదే నిర్మాణశైలిలో రూపుదిద్దారు. వీటి నిర్మాణానికి పద్నాలుగు నెలల సమయం పట్టింది. అందుకోసం ప్రధాన స్థపతి 92 ఆలయాలను సందర్శించి, వాటి చిత్రాలు సేకరించారు.







www.telugupatrika.net



ప్రశస్తమైన బహుమానం క్షమాగుణం.

## సెల్ఫ్ గైడెడ్ టూల్

ఎన్ఎఫ్‌సీ సాంకేతికతతో సెల్ఫ్ గైడెడ్ టూల్ అందుబాటులోకి రానుంది. అంటే, సందర్శకులు 108 దివ్య దేశాల (ఆలయాలు)లోని ఏ ఆలయం వద్దకు వెళ్తే.. ఆ ఆలయం విశిష్టతను నాలుగు భాషల్లో వినవచ్చు.

## దివ్య మండపం

దివ్య దేశాలన్నింటినీ కలిపేదే దివ్య మండపం. లక్షా ఎనభై ఎనిమిది వేల ఐదు వందల చదరపు అడుగుల విస్తీర్ణం, 2,691 అడుగుల పొడవు, 603 అంగుళాల వెడల్పుతో దీన్ని నిర్మించారు. 468 స్తంభాలు.. ఒక్కోటి 12.6 అడుగుల ఎత్తు.. 2.9 అడుగుల వెడల్పుతో ఉంటాయి. రాజస్తాన్‌లోని బీస్‌వాలా నుంచి సేకరించిన నల్లని మార్బుల్‌తో వీటిని తయారు చేశారు. ఇందుకోసం 75 వేల ఘనపుటడుగుల రాయిని వినియోగించారు.

## కృష్ణ పురుష శిలలతో దేవతామూర్తుల విగ్రహాలు

దివ్య దేశాల ఆలయాల్లోని దేవతామూర్తులను తిరుపతి, ఆళ్లగడ్డ, మహాబలిపురం, శ్రీరంగం నుంచి వచ్చిన శిల్పులు మలిచారు. విగ్రహాలు కృష్ణశిలతోనూ, ప్రత్యేకించి పురుషశిలను ఉపయోగించి మలిచారు. ప్రతి విగ్రహానికి ధ్వని పరీక్ష చేసి రాయిని ఎంపిక చేశారు.

## స్తంభాలలోనే ఆలయాలు

భద్రవేది కింద అంతస్తు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. దీనిపై ఉండే స్తంభాలు 22 అడుగుల ఎత్తు ఉంటాయి. ప్రతి స్తంభంలోనూ ప్రత్యేకంగా చిన్న ఆలయం ఉండేలా నమూనా ఉంటుంది. నిర్మాణాల్లో వినియోగించిన టేకును తూత్తుకుడి నుంచి తెచ్చారు.

## ఉజ్జీవన సోపాన మండపం

భద్రవేది పైనున్న సమతామూర్తి వద్దకు నేరుగా వెళ్లేలా రూపొందించిన మెట్ల మార్గమే- ఉజ్జీవన సోపాన మండపం. ఈ మార్గంలో ఆరంగుళాల ఎత్తులో 108 మెట్లు ఉంటాయి.

## తొలి ధ్వజస్తంభం

ప్రపంచంలో రామానుజాచార్య ఆలయానికి తొలిసారిగా ధ్వజస్తంభం పెట్టారు. ఇది 42 అడుగుల ఎత్తులో ఉంటుంది. నవగ్రహాలు, ద్వాదశ రాశులతో కూడిన రూపాలు దీని వద్ద ఏర్పాటుచేస్తారు.

## 3డీ ప్రొజెక్షన్

ప్రదేశ ద్వార మండపంపై 8 ప్రొజెక్టర్లు ఏర్పాటు చేశారు. రామానుజాచార్యుల మూర్తిపై లేజర్ కిరణాలను ప్రోజెక్టర్లతో ప్రసరింపచేస్తారు. 18 నిమిషాల పాటు ఈ లేజర్ షో ఉంటుంది.

## యాళీలు

నల్ల మార్బుల్ రాయితో మండపం ముందు యాళీలను సృష్టించారు. 24 యాళీలు, 34 శుక యాళీలు ఉన్నాయి. సింహం ముఖం, మొసలి దంతాలు, ఏనుగు తొండం.. ఇలా అన్ని జంతువుల లక్షణాలు కలగలిసిన యాళీలు ఆచార్య పురుషుడి ముందు వినయంగా ఉన్నట్టు కనిపిస్తాయి.

## హంపి రథం

దేశంలోనే తొలిసారిగా హంపి రథాన్ని పూర్తి స్థాయిలో పున:సృష్టించారు. ప్రస్తుతం హంపిలోని రథం విమాన గోపురం లేకుండా ఉంటుంది. అయితే, 1856లో బ్రిటిష్ వారు తీసిన ఫొటోలను పరిశీలించి, వాటి ఆధారంగా విమాన గోపురంతో కూడిన రథాన్ని ఇక్కడ సిద్ధం చేశారు. రెండువైపులా 31 అడుగుల ఎత్తులో రథాలు చేయించారు.

## విజయ స్తంభం

రామానుజాచార్యుల కీర్తికి చిహ్నంగా పార్కింగ్ ప్రదేశం సమీపంలో 50.3 అడుగుల ఎత్తులో ఏకశిలతో విజయ స్తంభం నిర్మించారు.

## సమతామూర్తి విగ్రహం



- సమతాస్ఫూర్తి కేంద్రం ఏర్పాటు ఆలోచన 2013లో అంకురించగా, 2014 మే నెలలో బీజం పడింది.
- 250 కిలోమీటర్ల గాలి వేగాన్ని తట్టుకునేలా త్రిదండం, మూర్తి నమూనాను రూపొందించారు.
- ఈ నిర్మాణం భూకంపాలనూ తట్టుకుని నిలుస్తుంది. భూకంప లేఖినిపై తీవ్రత 9గా నమోదైనా విగ్రహం చెక్కుచెదరదు.
- భద్రవేది సహా విగ్రహం ఎత్తు 216 అడుగులు.
- శ్రీరామానుజుల మూర్తి ఎత్తు 108 అడుగులు.
- ఆయన వద్ద ఉంటే త్రిదండం ఎత్తు 153 అడుగులు.
- త్రిదండంపై ఉండే జలపవిత్రం బరువు 6 టన్నులు, ఎత్తు 13 అడుగులు, వెడల్పు 18 అడుగులు.

www.telugupatrika.net



# అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

www.telugupatrika.net









చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా... అన్నారు మన పెద్దలు. మన 'తెలుగు'కు మనమే వెలుగుబాట కావాలి. మన సంస్కృతీ సంప్రదాయాలకు మనమే ప్రతీకగా నిలవాలి. మన 'భాష'ను మనమే కాపాడుకోవాలి. ఈ ప్రయత్నంలో తెలుగు జిలుగులను నేల నలుచెరగులా విరజిమ్మాలనే తలంపుతో అక్షర శ్రీకారం చుట్టుకొంది 'తెలుగు పత్రిక'. ఇది మన పత్రిక... మన అచ్చతెనుగు పత్రిక. ఈ అక్షర మహాయజ్ఞంలో విదేశాల్లో ఉన్న తెలుగువారంతా భాగస్వాములు కావాలి. అందుకే...

**మీ మీ రచనలు పంపండి... మీ అభిప్రాయాలు తెలపండి.**
**మీ బంధువులకు, మిత్రులకు స్వచ్ఛమైన తెలుగులో**
**ఈ పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందజేయండి.**

మీ వ్యాపార ప్రకటనలకు తెలుగుపత్రికను వారధిగా ఎంచుకోండి. తెలుగు కీర్తికి ప్రతీకగా నిలిచే తెలుగు పత్రికను ఆశీర్వదించండి. అక్కున చేర్చుకోండి. ఆదరించండి.

**For more details please contact:**
vidyagraphicsusa@gmail.com,
www.telugupatrika.net

## Our Address:

**Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041,
USA

www.telugupatrika.net

CONNECTING THE COMMUNITY

# BRIDGE

INTERNATIONAL ENGLISH MONTHLY

**Beloved Readers,**

**We are very excited to announce the launch of our English "Bridge Magazine" in the month of January 2022 all over the United States!**

**"Bridge Magazine" is established to bridge the gap between our Indian and American cultures.**

**From the upcoming month, Telugu Patrika and "Bridge magazine" will be published in alternate months.**

**Below is the schedule**

| Bridge Magazine | Telugu Patrika |
|---|---|
| 2022 January | 2022 February |
| 2022 March | 2022 April |
| 2022 May | 2022 June |
| 2022 July | 2022 August |
| 2022 September | 2022 October |
| 2022 November | 2022 December |

**For more details please contact:** vidyagraphicsusa@gmail.com

**Our Address:** **Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041, USA













www.telugupatrika.net

# ఓరి దేవుడో..!?



www.telugupatrika.net

పూజారి అచ్యుతరామయ్య తెల్లవారే నిద్రలేచి స్నానాదికాలు ముగించుకుని గుడి తలుపులు తెరిచాడు.

దేవుడి ముందున్న నిన్నటి పూలనూ, రాములోరి విగ్రహానికి వేసిన నిన్నటి పూలమాలన తీసేస్తూ స్వామి వారి వైపు ఒకసారి తేరిపార చూశాడు.

అతడికి స్వామి ఎందుకో దిగులుగా ఉన్నట్టు అనిపించింది.

'ఏమైంటీ వేళ? రోజూ తాను స్వామికి చేస్తున్న సేవలో లోపమా? పూజా విధానంలో అపశ్రుతా? లేక నా దృష్టి దోషమా? ఏమై ఉంటుంది?' అనే ఆలోచనలో పడ్డాడు అచ్యుతరామయ్య.

యథావిధిగా పద్ధతి ప్రకారం పనులన్నీ చేసుకుంటూ వస్తున్న ఆయనకు దిక్కుతోచలేదు.

మనసు మనసులో లేదు.

ఏవేవో సమస్యల్ని స్వామికి ఈ ఉదయమే విన్నవించుకుందామనుకున్నాడు.

కానీ స్వామి వారి ముఖం చూసే సరికి అతని మనసు చెదిరింది.

పూజంతా పూర్తిచేసి, మంగళహారతి ఇస్తూ 'స్వామీ' అని మొదలుపెట్టబోయేంతలో 'ఆగవయ్యా అచ్యుతరామయ్యా!' అనే మాట చెవినపడింది.

## ఓం నమః శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

### శివరాత్రి చాటే సత్యం



శివుడి అర్చనలోని వస్తువులన్నీ మనకు ఆయన ప్రసాదించినవే.

- శివ జటాజూటంలోని గంగానది నీళ్లను అనుగ్రహిస్తుంది.
- శివుడి నేత్రమైన సూర్య కిరణాల వల్ల పూలు లభిస్తున్నాయి.
- శివుడి తలపైన గల చంద్రుడి దయతో పండ్లు లభిస్తున్నాయి.
- బిల్వ దళాలు చేతికి అందుతున్నాయి.

ఇవన్నీ శివ ప్రసాదాలే..

ఇలా శివుడు మనకిచ్చిన సంపదల న్నింటినీ ఆయనకే అర్పించడం శివార్చన. దీని పరమార్థం ఏమిటంటే- ఈ ప్రపంచంలోని సంపదలన్నీ స్వార్థం కోసం కాదనీ, అవి సమస్త ప్రాణుల సుఖ సంతోషాల కోసం పరమేశ్వరుడు సృష్టించినవని గ్రహించడం. మానవ జీవనం భోగమయం కారాదని, త్యాగ మయం కావాలని చాటే మహా పర్వమే- మహా శివరాత్రి. అను నిత్యం మంగళ కరమైన భావాలను మనిషి తన ఎదలో పదిలం చేసుకోవాలి. జీవితాన్ని ఒక పూజా కుసుమంగా రూపొందించాలి. తనలో అందరినీ, అందరిలో తననూ చూసుకుని ఈ ప్రపంచాన్ని శివుడిగా భావించడమే మనిషి కర్తవ్యం. మహా శివరాత్రి పర్వదినం అందచేసే సందేశం ఇదే. ఈ శివ భావనతో పరమశివుడిని ఆరాధిస్తేనే లోకమంతా శివ (మంగళ)మయం అవుతుంది.

'ఎప్పుడూ నీ సమస్యలేనా? ఎంత దేవుడినైనా నాకూ తలకు మించిన భారాలున్నాయని ఆలోచించవా?'.. సాక్షాత్తూ రాములోరే అన్నట్టుంది. పూజారి తేరుకునేలోపే మళ్లీ అదే స్వరం ఇలా పలికింది-

'అవునూ! సంచీలో ఏమిటి పట్టుకెళ్తున్నావు?'.

'ఏమున్నాయి స్వామీ! కొబ్బరిచిప్పలు, స్వీటు ప్యాకెట్టూనూ.. ఇవి భక్తులు తమరికి సమర్పించుకున్నవే' కూడబలుక్కుంటూ బదులిచ్చాడు అచ్యుతరామయ్య.

'చూశావా! అవన్నీ భక్తులు నా కోసం తెచ్చినవి. ఒక్క ముక్కయినా నాకు పెట్టవా? నైవేద్యం అంటావు. ఒక్క కోవా ముక్క, ఒక్క కొబ్బరిచెక్క నా కోసం ఏనాడైనా ఉంచావా? అరటిపళ్లు అన్నీ పట్టుకెళ్తున్నావ్? నా కోసం ఒక్కటైనా ఉంచావా?.. అంతేనయ్యా! మీ భక్తులంతా. ఇలా చూపించి అలా పట్టుకెళ్లిపోతారు. నేను తినను కాబట్టి నా ముందు పెడతారు.. నైవేద్యం అంటూ! చూపులు నాకూ.. మేపులు మీకూనా? నిజంగా నేను తింటే ఈ ప్రసాదాలూ, నైవేద్యాలు మీకు ఉంటాయా?' సూటిగా ప్రశ్నించింది ఆ స్వరం.

'ఏమైంది స్వామీ? నీకూ సమస్యలేనా?' అన్నాడు పూజారి.

'నాకేముంటాయయ్యా? అయినా ఈ భక్తులు మరీ తెలివి మీరిపోతున్నారయ్యా! నేను వారికి అన్ని అవయవాలతో పాటు అనుభవించడానికి మనసు, ఆలోచించడానికి బుద్ధీ ఇచ్చాను. వీళ్లకు బద్ధకం మరీ ఎక్కువైంది. మనసును నియంత్రించుకోలేక లేనిపోని సమస్యలు కొనితెచ్చుకుంటారు. బుద్ధితో ఆలోచించి, వివేకాన్ని తట్టిలేపి తమ సమస్యల్ని తామే పరిష్కరించుకోవచ్చు. కానీ బద్ధకం బుద్ధిని బొజ్జోపెట్టేస్తుంది. అందుకే ఇదిగో ఇలా నా మెదడును తింటారు. ఎలాగయ్యా.. వేగేది?'

'ఏమైంది స్వామీ' అంటూ మళ్లీ అమాయకంగా ప్రశ్నించాడు పూజారి.

'ఇంకా ఏమైంది స్వామీ అని నెమ్మదిగా అడుగుతావేమయ్యా? ఒక్కో భక్తుడు ఒక్కో విధంగా వేధించి తింటున్నాడనుకో'.

అచ్యుతరామయ్య ఏం చెప్పాలో తెలియక తలదించుకున్నాడు.

'పెళ్లి చేయాలంటూ ఒకడొస్తాడు. చేస్తానా? అది నచ్చకపోతే ఏదో కారణం తల్లిదండ్రులకు చెప్పి తప్పించుకోవచ్చు కదా! ఊహూ.. నువ్వు నిర్ణయించాక తప్పుతుందా స్వామీ? అంటూ మళ్లీ నాకే తలంటిపోస్తారు. సరే.. సమస్యలొస్తాయి సంసారమన్నాక. వెధవది బుద్ధి ఉంది కదా! అదీ నేనిచ్చినట్టు వాడుకుంటారా? సొంత పైత్యం జోడించి విపరీతంగా ఆలోచిం..చీ.. చించీ.. వింత పోకడలు పోతారు. నేనిచ్చింది ఇచ్చినట్టు అనుభవించి, సమస్యలొచ్చినపుడు నా దగ్గరకు వస్తే ఏదైనా చేద్దును. అలా చెయ్యరే. సొంత బుద్ధితో.. అదే.. దాన్ని ఇంగ్లిషులో ఏదో అంటారే.. ఆ.. 'ఈగో ప్రాబ్లం'.. ఒకటి. తీరా గొంతు పట్టేసే సమయానికి నేను గుర్తొస్తాను. అందేనయ్యా.. మానవ ప్రయత్నం అంటారు. బాగానే ఉంది. మకరి బారినపడ్డ కరి తన ప్రయత్నం చేసి అలసిపోయి, శరణాగతికై దీనంగా ప్రార్థించాక అప్పుడు వెళ్లా.. కరిని కాపాడటానికి. చేసే పనిలో నిజాయితీ లేనపుడు నేను ఈ మనుషులకు ఎలా సాయపడగలను చెప్పు!. ఆ కరి ఎంత దీనాలాపన చేసింది? అందుకే కదా.. 'సిరికింజెప్పక..' అంటూ ఉరికాను. ఇక్కడ అలాంటి దీనాలాపనలేవీ? కొబ్బరికాయలూ, అభిషేకాలూ అంటూ నన్ను ప్రలోభపరిచే ప్రయత్నాలు చేస్తారు కానీ, మీ మానవ ప్రయత్నం మీరు చేయరు కదా!'.

'ఎవరు స్వామీ?' దీనంగా అడిగాడు పూజారి.

'ఎవరో ఎందుకయ్యా?' అని స్వామి చెప్పబోయేంతలో భక్తులు రావడం, వారి గోత్రనామాలతో స్వామికి అష్టోత్తర శతనామార్చనలు చేయడం, మంగళహారతి,



# ఓం నమః శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

## తానే శివుడై చేసే పూజ



మనిషి శివుడిని నిష్కల్మషంగా పూజించాలనుకుంటే, తన ఆత్మ అంతా శివుడే నిండి ఉన్నట్టు భావించాలి. మనిషి తన చేసే శివారాధన ద్వారా చతుర్విధ ముక్తులూ పొందుతాడని భగవత్పాదుల ఉపదేశం. ఆ చతుర్విధ ముక్తుల గురించి తెలుసుకుందాం.

◆ భక్తుడు తానే శివుడై చేసే పూజలో శివుడి సారూప్యం (సమాన రూపం) ఉంటుంది. అందుకే ఇది 'సారూప్య ముక్తి'.

◆ శివభక్తులతో సాహచర్యం చేస్తూ శివాలయాలను సందర్శించడం వల్ల శివుడి సమీపానికి చేరుకున్నట్టు అవుతుంది. కనుక 'సామీప్య ముక్తి'.

◆ ఈ ప్రపంచం అంతా శివమయమే కాబట్టి, ఈ లోకంలో తానూ ఉన్నందుకు మనిషికి 'సాలోక్య ముక్తి' లభిస్తుంది.

◆ శివారాధన వల్ల శివుడితో మానసికమైన అనుసంధానం ఏర్పడుతుంది. ఈ కారణంగా 'సాయుజ్య ముక్తి' లభిస్తుంది.

ఇలా శివుడి పూజ వల్ల చతుర్విధ ముక్తులనూ ఇహలోకంలోనే పొందుతున్న మనిషి ధన్యుడు.

ఈ చతుర్విధ ముక్తులను పొందడానికి అనువైన వేదిక.. మహా శివరాత్రి పర్వం. ధన్యులమవుదాం.. రండి!.

www.telugupatrika.net

తీర్థాధికాలతో మధ్యాహ్నం వరకు అచ్యుతరామయ్య హడావుడిలో పడిపోయాడు. తర్వాత మధ్యాహ్నం గుడి తలుపులు మూసి ఇంటికి బయల్దేరబోతూ ఉంటే, మళ్లీ స్వామి పిలిచినట్టయింది.

'ఏమయ్యా అచ్యుతా! నే చెప్పేది సాంతం వినకుండానే వెళ్లిపోతావేం?' అని స్వామి స్వరం గద్దించింది.

'అవునవును స్వామీ! మరిచేపోయాను. ఏదీ ఇప్పుడే కదా కాస్త తెమిలింది' అంటూ స్తంభాన్ని ఆనుకుని కూర్చున్నాడు అచ్యుతరామయ్య.



'ఇప్పుడు చెప్పు స్వామీ' అన్నట్టు బాసింపట్టు వేసుకున్నాడు.

స్వామి చెప్పిందంతా విని అపరాధం చేసినట్టు తలదించుకున్నాడు పూజారి అచ్యుతరామయ్య.

మళ్లీ స్వామి ఇలా చెప్పడం మొదలుపెట్టాడు.

'కక్కుర్తిపడి పోనీ.. కాస్త పాలో, మరోటో తాగినానే అనుకో.. ఓ ఇంకా పోలోమని ప్రవాహంలా జనం క్యూ కట్టి చెంబులకు చెంబులు పాలు తాగు.. తాగు అంటూ ఊపిరాడకుండా పోస్తారు. పొరమారే వరకూ ఆగదనుకో ఆ ఆరగింపు. ఇక ఆ ద్రవమంటే 'యాక్' అనిపిస్తుందా లేదా చెప్పు? బోలెడు ప్రచారం.. ఫలానా చోట విగ్రహం పాలు తాగుతుందని, తేనె జుర్రుకుంటుందని..'

తలాడిస్తూనే ఇబ్బందిగా కదిలాడు పూజారి.

'అసలు విషయం ఏమిటంటే..' అంటూ దేవుడు ఇంకా ఏదో చెప్పబోతుంటే, 'ఆగు స్వామీ! ఆకలిగా ఉంది. ఇంటికెళ్లి కాస్త భోజనం అయిందనిపించి, కాసేపు నడుం వాల్చి మళ్లీ వస్తాను. నువ్వూ కాస్త విశ్రాంతి తీసుకో' అంటూ పూజారి లేచాడు.

'చూశావా! నా ఒక్కడి బాధా వినడానికి నీకు సమయం లేదు కానీ, నేను మాత్రం మీ అందరి చిన్నా, పెద్దా భవసాగరాలు, వాటి ఘోష వినాలి. దాటించాలి. ఏమిటోనయ్యా.. ఇంత స్వార్థం పనికి రాదు' అంటూ స్వామి అందుకున్నాడు.

'స్వార్థం కాదు స్వామీ.. అలసట. వస్తాగా మళ్లీ' అంటూ అచ్యుతరామయ్య భుజాన సంచీ తగిలించుకుని బయల్దేరాడు.

సాయంత్రం ఐదు గంటలకు మళ్లీ స్వామి ఎదుటకు వచ్చాడు పూజారి.

ఈసారి స్వామి మరింత దిగులుగా కనిపించాడు.

'ఎందుకు స్వామీ! అంతకంతకూ అంత దిగులైపోతున్నావు?' అంటూ ఆదుర్దాగా అడిగాడు పూజారి.

'ఏమవుతుందయ్యా! ఎప్పుడూ ఉండేదే. ఆ భక్తురాలు చంచల మళ్లీ వచ్చింది. ప్రతిసారీ వచ్చినప్పుడల్లా ఏదో ఒక సమస్య చెప్పి తీర్చమని వేడుకుంటుంది. నా మెదడు తింటూందనుకో. మొదటి రోజు వచ్చింది. తీరిగ్గా కూర్చుని.. భర్తతో తగువు పెట్టుకుంది. కళ్లనిండా నీళ్లతో 'నా భర్త నేను చెప్పినట్టు వినేలా చేయి స్వామి. నీ పట్ల ప్రేమ ఎక్కువయ్యేలా చూడు స్వామీ' అంటూ ప్రాధేయపడింది.

పాపం అనిపించి ఆ పనిలో పడ్డా.. రెండ్రోజుల తరువాత వచ్చి 'మా మధ్య గొడవలు ఆయన తెచ్చే సంపాదన సరిపోకనే స్వామీ. ఆ మార్గమేదో చూడు స్వామీ' అంది.

'అదెట్లా?' అన్నాన్నేను.

'ఏం చెప్పను? ఇది వరకు ఇలాగే చేస్తూన్న నిక్షేపంలాంటి ఉద్యోగం మానేసి సంవత్సరం పాటు ఇంట్లో కూర్చున్నాడు. నా ఒక్క జీతంతో ఎన్నని సర్దడానికవుతుంది స్వామీ! చాలా యాతన పడుతున్నా.. రెండు నెలల నుంచి. పోనీ ఏదో ఇంట్లో పడుంటాడనుకుంటే ఈగోలు, సుపీరియారిటీ కాంప్లెక్సులూ, అనుమానాలూనూ. ఏం చేయాలి స్వామీ' అంటూ బోరున విలపించింది.

'ఇప్పుడు అతనికి ఉద్యోగం కావాలి. అంతేగా?' అన్నాను.



## ఓం నమః శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

### శివరాత్రి కృష్ణ పక్షంలోనే ఎందుకు వస్తుందంటే..



సాధారణంగా ప్రతి నెలలో పౌర్ణమి నుంచి అమావాస్య వరకు ఉన్న పక్షాన్ని కృష్ణ పక్షం అంటారు. ఈ తిథులలో రోజులు గడిచే కొద్దీ చంద్రుడు క్షీణిస్తూ ఉంటాడు. అందుకే ఆయనను క్షీణ చంద్రుడు అనీ అంటారు. ఈ కాలాన్ని కృష్ణ పక్షమని అంటారు. జ్యోతిష శాస్త్ర ప్రకారం చంద్రుడు మనః కారకుడు. అంటే మనసుపై ప్రభావం చూపుతాడు. అమావాస్య నాటికి, ఆయన మనసును నిస్తేజంగా మార్చేస్తాడని అంటారు. తద్వారా మనుషుల ఆలోచనా తీరు, వారిలోని ఉత్సాహం కృష్ణ పక్ష కాలంలో కొంచెం మందగిస్తాయి. అలాంటి సమయంలో భగవంతుని మీద మనసును లగ్నం చేయడం వల్ల రెండు లాభాలు ఉన్నాయి.

ఒకటి– నిస్తేజంగా ఉన్న మనసు భగవన్నామ స్మరణతో ఉత్తేజితం అవుతుంది.

రెండు– ఎటువంటి కష్టం వచ్చినా ఆ భగవంతుని మీద భారం వేసే నమ్మకం కలుగుతుంది. అంటే, అమావాస్య నాటికి నిస్సత్తువుగా మారిపోయే మనసు భగవన్నామ స్మరణతో ఉత్సాహాన్ని పుంజుకుంటుంది.

www.telugupatrika.net



గర్వం పతనానికి కారణం. వినయం వివేకవంతుని లక్షణం.

# HOTEL MOTEL APPROVED LIGHTS








**SONA LED LIGHTING**

www.sonaled.com

Sona Led Lighting
Patel Plaza
1685 Church Street,
Suite 210 Decatur,
GA 30033

**404.500.5791**

Jay: 770.546.7860
sonaledlighting@gmail.com

**Solar Panel Led Lights**














Efficent Flood Lights

www.telugupatrika.net

'అంతే స్వామీ!' అంది.
ఏదొకటి చేద్దాంలే అనుకునేంలోపే మళ్లీ వచ్చింది.
'స్వామీ.. స్వామీ..' అంటూ పిలిచింది.
వినక తప్పక 'చెప్పు తల్లీ' అన్నాను.
'మా ఆయనకు ఉద్యోగం ఇప్పించినా కుదురులేదు. వచ్చిన జీతమంతా ఫ్రెండ్స్‌కూ, జల్సాలకు తగలేస్తున్నాడు. ఇది వరకే నయం' అంది అని స్వామి చెప్పాడు.
'ఆ మాత్రం మొగుడిని కంట్రోల్ చేసుకోలేదా ఆమె' అన్నాడు అచ్యుతరామయ్య.
'అయ్యో రాత. అదే విషయం నేనూ అడిగితే అంత చాకచక్యమే ఉంటే నీ దగ్గర ఈ విన్నపాలెందుకు స్వామీ.. అంది. పైగా ఉద్యోగం సంగతలా ఉంచితే, తనకు, తన పిల్లలకు ఇప్పటికే పాస్‌పోర్టులున్నాయట. కాబట్టి అక్కడెక్కడో అమెరికాలో ఉంటున్న వాళ్ల బంధువుల మనసులో దూరి నేను ఈమెనూ, ఈమె పిల్లలనూ అమెరికా పిలిపించుకోవాలని సిఫార్సు చేయాలట! ఇదెక్కడి బాగోతమో నాకర్థం కావట్లేదు అచ్యుతరామయ్యా! అక్కడ జీతాలు బాగుంటాయి కదా! తానూ, తన పిల్లలు ఏదో చిన్న ఉద్యోగం చేసుకుని బతికేస్తారట. మరి మీ ఆయన సంగతో అని అడిగితే.. ఆయనకు సరిపడా ఉద్యోగాల దుబాయ్‌లో ఉంటాయట. ఇక్కడాడినట్టు అక్కడ ఆడటానికి కుదరదట. వెంటనే పనిష్మెంట్ ఉంటుందట. ఓరి నాయనో.. అన్ని వివరాలూ సేకరించి మరీ నా దగ్గరకు వస్తుందయ్యా.. డైరెక్షన్ కూడా ఇస్తుందయ్యా' అంటూ స్వామి వాపోయాడు.
అచ్యుతరామయ్య నేల మీద పరుచుకున్న తువ్వాలు దులిపి భుజాన వేసుకుంటూ ఇంటికి బయల్దేరాడు.
ఒకట్రెండు రోజులు గడిచిపోయాయి.



ఓరోజు స్వామి కంగారుగా, 'అయ్యో.. అయ్యో.. చంచల వచ్చేస్తుందయ్యా. ఆమెకు కనిపించకుండా నన్నెక్కడన్నా దాచేయవయ్యా' అన్నాడు.
'నీవు సర్వాంతర్యామివి స్వామీ! నేను నిన్ను ఎక్కడ దాచగలను? కోరిన వరాలిచ్చే దేవుడవు!' దెప్పిపొడుపుగా అన్నాడు అచ్యుతరామయ్య.
'నిజమే! కానీ, ఇలా ఇంటర్వెల్ అనేది లేకుండా దేని మీదా నా కాన్‌సన్‌ట్రేషన్ కుదరనివ్వకుండా ఎప్పటికప్పుడు కొత్త కొత్త కోరికలతో నా బుర్ర తినేస్తుంటే నా తల తిరిగిపోతుందయ్యా! ప్లీజ్.



నన్ను నీ వెనుక దాచుకోవా?' బతిమలాడాడు స్వామి.
'ఇందుగలడందులేడని సందేహము వలదు… చక్రి సర్వోపగతిన్' అంటూ పొగిడించుకుని మరీ పొంగిపోయావు కదా.. అవన్నీ నిజమే అయినా.. ఇప్పుడు బెంబేలు పడిపోతే ఎలా' అన్నాడు పూజారి అచ్యుతరామయ్య.
'అయితే తప్పదంటావా?'
'తప్పుతుందా.. అంతేగా మరి' బదులిచ్చాడు పూజారి.

## ఓం నమః శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

## శివరాత్రులు ఐదు రకాలు



మాఘ మాసం, కృష్ణ పక్షంలో అర్ధరాత్రి ఉండే చతుర్దశి తిథి నాడు వచ్చేది మహా శివరాత్రి. ఈ తిథి శివపూజకు ఉద్దిష్టమైనది. అమావాస్య ముందు వచ్చే కృష్ణ చతుర్దశి తిథి ఇంకా పవిత్రమైనది. ఈ కారణంగానే ప్రతి మాసంలోనూ వచ్చే కృష్ణ చతుర్దశి తిథులు మహా శివరాత్రులుగా ఉంటాయి. సంవత్సరంలోని పన్నెండు శివరాత్రులతో మాఘ మాసంలో వచ్చే శివరాత్రి శివుడికి బాగా ఇష్టమైనది. కాబట్టే దీనిని మహా శివరాత్రి అన్నారు. స్కంద పురాణంలో శివరాత్రులు ఐదు రకాలని చెప్పారు.

**1. నిత్య శివరాత్రి:** ప్రతి రోజూ రాత్రి పూట చేసే శివారాధన.

**2. పక్ష శివరాత్రి:** ప్రతి పదిహేను రోజులకు ఒకసారి శివార్చన కోసం నిర్దేశించిన రాత్రి.

**3. మాస శివరాత్రి:** ప్రతి మాసంలోనూ శివపూజకు ఉద్దేశించిన శివరాత్రి ఇది.

**4. మహా శివరాత్రి:** మిగతా శివరాత్రులు ఏవి కుదిరినా, కుదరకపోయినా ఏడాదికి ఒకసారి వచ్చే మహా శివరాత్రి నాడు శివపూజ చేయడం పుణ్యప్రదం.

**5. యోగ శివరాత్రి:** యోగి అయిన వాడు తన యోగ బలంతో యోగ నిద్రలోకి వెళ్లే రాత్రి యోగ శివరాత్రి.

www.telugupatrika.net

Since 1983
# CHERIANS
INTERNATIONAL GROCERIES



YOUR LARGEST SELECTION OF INDO-PAK GROCERIES, FRESH PRODUCE, SNACKS, SWEETS, SPICES, AYURVEDIC MEDICINES, LUGGAGE, COOKWARE, AND MUCH MORE...

Atlanta - Decatur
751 Dekalb Industrial Way
Decatur, GA 30033
(404)299-0842

Alpharetta - Cumming
2255 Peachtree Parkway
Cumming, GA 30041
(770)888-4141

Duluth - Gwinnett
3890 Satellite Boulevard
Duluth, GA 30096
(770)476-0522

GUARANTEED LOW PRICES, EVERYDAY!

WWW.CHERIANS.COM | INFO@CHERIANS.COM

www.telugupatrika.net

# శివుడు శ్మశానవాసుడెందుకయ్యాడు?



**మన దేవీ, దేవతల్లో అందరూ వివిధ సౌందర్యమైన ప్రాంతాలను పీఠంగా చేసుకుని కొలువుదీరి ఉన్నారు కదా! మరి శివుడు ఒక్కడే శ్మశానాన్ని ఆవాసంగా ఎందుకు చేసుకున్నాడు?**

అవును. దేవతలంతా స్వర్గాన్ని ఆవాసంగా చేసుకుంటే శివుడు మాత్రం బూడిద కుప్పల మధ్య కొలువై ఉంటాయి. శివుడికి ఇష్టమైన ప్రాంతం శ్మశానం. శవాలను దహనం చేసే ఈ ప్రాంతంలో శివుడు ఎందుకు కొలువై ఉంటాడో సాక్షాత్తు పార్వతీదేవికి కూడా ఒకసారి అనుమానం వచ్చింది. ఇదే విషయాన్ని మహాదేవుడి వద్ద ఆమె ప్రస్తావించింది. అందుకు శివుడు ఏమి సమాధానం ఇచ్చాడంటే–
'పార్వతీ! నేనేమీ శ్మశానంలో కావాలని కూర్చోవడం లేదు. లోకంలో ఉగ్రమైన భూతాలన్నీ కొలువై ఉన్న ప్రాంతం శ్మశానం. ఇక్కడ ఏ ఒక్క పుణ్య కార్యం జరగకుండా భూత ప్రేతాత్మలు అడ్డుకుంటున్నాయి. దీన్ని గమనించిన బ్రహ్మ స్వయంగా నా వద్దకు వచ్చి ఓ విన్నపం చేశాడు. లోకంలో మంగళ కార్యాలేవీ జరగడం లేదు. దీనికి కారణం ఉగ్ర భూతాలన్నీ లోకంలో కొలువై ప్రతి మంగళ కార్యాన్ని అడ్డుకుంటున్నాయి. పైగా, ఈ లోకంలో సంచరించే ప్రతి బిడ్డా మీ బిడ్డలే కదా! అన్ని ప్రాణులకు తల్లిదండ్రులు పార్వతీ పరమేశ్వరులే కదా!. మీ పిల్లలు చేసే తప్పొప్పులను సరిదిద్దుతూ వారిని అదుపు ఆజ్ఞల్లో ఉంచేందుకు శ్మశానంలోనే కొలువై ఉండాలని ప్రార్థించాడు. అందువల్లే నేను శ్మశానంలో కొలువై ఉన్నాను'.
ఇది మొదటి కారణం కాగా, శివుడు శ్మశానంలోనే ఉండటానికి మరో రెండు కారణాలు కూడా ఉన్నాయి.
1. జీవించి ఉన్న సమయంలో నేనే గొప్ప అని జబ్బలు చరుచుకునే జనులు.. వాడు పేదవాడు కానీ.. ధనవంతుడు కానీ.. చనిపోయాక వచ్చేది శ్మశానానికే. అంటే ఇక్కడ ప్రతి ఒక్కరూ సమానమే. ఈ విషయాన్ని లోకానికి చాటి చెప్పేందుకునే శ్మశానంలో ఉంటున్నాడు శివుడు.
2. మరో కారణం ఏమిటంటే– జీవించి ఉన్నంత కాలం నా వాళ్లు.. నా వాళ్లు అని లోకులు బంధాలను పెనవేసుకుంటారు. తీరా చనిపోయాక శ్మశానంలో ఒంటరిగా మిగిలిపోతారు. వెంట ఎవరూ రారు. శవాన్ని చివరిగా మరుభూమిలో దించిన తరువాత కనీసం వెనక్కి కూడా తిరిగి చూడరు. అలా శ్మశానంలో వదిలి వెళ్లిన వారికి తోడుగా నేనున్నాను అని చెప్పేందుకే శ్మశానంలో తాను నివసిస్తున్నట్టు పార్వతికి మరో సందర్భంలో శివుడు చెబుతాడు.

మహా మృత్యుంజయ మంత్రం మంత్రార్థాన్ని వివరిస్తారా?

**త్ర్యంబకం యజామహే**
**సుగంధిం పుష్టి వర్ధనమ్**
**ఉర్వారుకమివ బంధనాత్**
**మృత్యోర్ముక్షీమయామృతాత్**

కష్టాల నుంచి, మృత్యువు నుంచి రక్షించాలంటూ పరమశివుడిని వేడుకుంటూ భక్తులు పఠించే మహా మృత్యుంజయ మంత్రమిది. మన దేవతల్లో శివుడు ఆది దేవుడు. సృష్టి కంటే ముందే ఆయన ఉన్నారు. సృష్టి రచనా శక్తిని బ్రహ్మదేవుడికి ప్రసాదించింది శివుడే.
శివుడి నుంచే యోగ సంప్రదాయం పుట్టింది. తపస్సు, యోగం, ధ్యానం వంటి వాటితో అంతర్గతంగా ఉన్న ఆధ్యాత్మిక శక్తి మనలో ఆశావహ దృక్పథాన్ని పెంపొందిస్తుంది. శివుడు శక్తి స్వరూపుడు. కాల స్వరూపుడు. ఆది మధ్యాంత రహితుడు. అటువంటి పరమేశ్వరుడిని ఆరాధిస్తే.. మోక్షం తప్పక సిద్ధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ఆయనను ఈ మృత్యుంజయ మంత్రంతో కొలుస్తారు.

## ఓం నమః శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

## అభిషేక ప్రియుడు

శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని నానుడి. మనిషి ఏ కష్టాన్ని ఎదుర్కొన్నా, ఏ సుఖాన్ని కాంక్షించినా శివుడి దయ తప్పనిసరి. ఏవైనా కోరికలతో, సంకటాలతో మనం పూజారుల వద్దకు వెళ్తే, వారు వెంటనే ఇచ్చే, సమాధానం– 'అభిషేకం చేయండి.. అన్నీ సర్దుకుంటాయి' అని. వారలా ఎందుకు చెబుతున్నారంటే, అభిషేకంతో శివుడిని సులభంగా ప్రసన్నం చేసుకోగలగడమే కాదు, అభిషేకం ద్వారా శివుడి ప్రసన్నతను పొందితే సర్వ కార్యాలు అనుకూలిస్తాయని.
సృష్టిలోని అన్ని రూపాలూ శివుడివే కనుక, ఆయనను నీటితో తడిపినా, పాలతో కడిగినా, పండ్లు, తేనె, పెరుగులతో అభిషేకించినా సంతుష్టి చెందుతాడు. శివతత్వాన్ని గురించి తెలుసుకోవడం అంటే మన గురించి మనం తెలుసుకోవడమే. జీవుడే దేవుడని గ్రహించడమే శివతత్వ సారం. సర్వ ప్రాణులపై దయ, జాలి, ప్రేమతో ప్రవర్తించడం, స్వార్థాన్ని విడనాడి జీవించడమే శివతత్వం. ఒకరికొకరు సహకరించుకోవడం, ఆనందాన్ని పంచుకోవడమనే శివతత్వాన్ని అందరూ గ్రహించి తమ జీవితాల్లో మానసిక ప్రశాంతతను పెంచుకుని జన్మను సార్థకం చేసుకోవాలి.

www.telugupatrika.net



ఆశలేని చోట ప్రయత్నం ఉండదు.

MARUTHI foods
Since 2008

Now we are in
# CUMMING

Fresh
Telugu Curries &
Pickles available

## South Indian Sweets & Snacks



Serving Atlanta
Since 2008

Andhra Style
Sweets & Snacks

We cater for all
Occasions!

**Dosa, Idli Batter also available**

1790 Peachtree Parkway, Suite 212, Cumming, GA 30041

www.maruthifoods.com,

To place an order: (404)-578-7500, 770-232-0121

Monday Closed

Tues-Sunday : 10.00am - 3.00pm, 5.00pm - 9.00pm

www.telugupatrika.net

# రసదృష్టి.. యోగదృష్టి

**తేది:** అతివేగంగా సాగే అనంత కాలవాహినిలో రోజులు, నెలలు, సంవత్సరాలకు విలువేముంది?

**స్థలం:** దరహాస చంద్రికలు నిండిన హృదయాంగణం

**రాగమయి చెల్లాయి జ్యోతికి..**

**చిరమంగళ శుభాకాంక్షలతో..**

మమతల పరిమళాల్ని వెదజల్లుతూ, మీ ఆంతరంగానికి అద్దం పడుతూ – మీ ఉత్తరం ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఇలాగ మీలాంటి ఆత్మీయుల నుండి ఉత్తరాలు వచ్చినపుడే మానసిక మృత్యువులోంచి మేల్కొని, తాత్కాలికంగా, సజీవుణ్ణవుతాను. అందువల్ల నేనొకవేళ, ఏ కారణంగానైనా, ఉత్తరాలు రాయటం ఆలస్యమయినా, మీరు మాత్రం అక్కడి విశేషాలను తెలుపుతూ ఉత్తరాలు రాస్తూ ఉండండి.




ఉత్తరం కాస్త చిన్నగా ఉన్నా, చాలా బావుంది.

ప్రతి పదం వెనుక – మీరు దాక్కుని కబుర్లు చెప్పే మీ కళ్లు – అందాల అనురాగ అరవిందాలను వెదజల్లుతున్నట్లు అనిపించింది.

ప్రతి వాక్యంలో నుంచి అదృశ్యంగా దూకే ఆప్యాయతల జలపాతాలు మనస్సును హర్షంతో ముంచెత్తాయి.

మద్రాసు సముద్ర మాంత్రిక సాయంత్రాల మత్తు మనస్సును ఇంకా వెంటాడుతూనే ఉంది.

అల్పకాలంలో అనల్పమైన అనురాగ లతలు మనస్సంతా పెనవేసుకొన్నాయి.

అక్కడ – మిమ్మల్ని శ్రమ పెట్టినా – మీరు అందించిన ఆప్యాయత, ఆత్మీయత, అనురాగం మమతల్ని – ఇంకా మరువలేక పోతున్నాను.

ఉత్తరం చదువుతున్నప్పుడు మీరు ఎదురుగ్గా కూర్చొని కబుర్లు చెప్తున్నట్లు అనిపించింది.

అందమైన అనుబంధాల రంగులవలలో మనస్సుని ముడివేసి, గుండెలనిండా – ప్రత్యూషంలో విచ్చి పరిమళించే పారిజాత ప్రసూనాల్లాగా – అనురాగ లతల్ని పూయించి, అవర్ణనీయ ఆనందతీరాలకు – త్రోసివేసినందుకు – అన్నయ్యగా ఎలా కృతజ్ఞతలను తెలపగలను!?

మరొక్కమారు – సుధలను పొంగించే మీ మమతల దరహాస మకరంద ధారలో తడవటం తప్పు!

ఏమ్మా! అన్నయ్యకు ఉత్తరం రాయటానికి కూడా అనుమతి కావాలా?!

వెంటనే ఓపికున్నంత పెద్ద ఉత్తరం రాయండి.

ఎదురు చూస్తూ ఉంటాను.

తమ్ముడు – గోపి ఎలా ఉన్నారు ?

గోపీ ఇచ్చిన "గోపాలుడి" అధరాల్లోంచి విచ్చుకునే దరహాస చంద్రికలు నా మనో మైదానమంతా ఆక్రమిస్తున్నాయి.

గోపి రోజూ జ్ఞాపకం వస్తున్నారు.

గోపి ఆధ్యాత్మికంగా బాగా ఎదిగారు!

ఇంకా చాలా ఎత్తుకు ఎదుగుతారు.

తన గోవర్ధనగిరి గొడుగు నీడలో చాలామంది తల దాచుకుంటారు.

జీవితాన్ని – ప్రశాంతంగా అనుభవించే గోపీని చూస్తుంటే నాకు చాలాసార్లు ఈర్ష్య కూడా కలుగుతుంది.

ఎందుకో సి. నారాయణరెడ్డిగారు అన్న కవితాచరణాలు జ్ఞాపకం వస్తున్నాయి.

**పొదలోని వెదురు బొంగు**
**మొదలంటూ విరిగిందనా నీ బాధ!**
**రఘురాముని చేతిలో విల్లై**
**రాక్షసుల్ని పరిమార్చలేదా!**
**పురి విప్పి ఆడే నెమలి**
**ధర మీద కొరిగిందనా గోడు!**
**బాలకృష్ణుని మౌళిపింఛమై**
**ప్రపంచాన్ని మురిపిస్తుంది చూడు!**
**కొండమీద నుండి**
**చెంగున దూకిన సెలయేరు**
**ఇసుక పర్రలోకి ఇంకి పోయిందనా దిగులు?**
**పాతాళ గంగ ఝరియై మరలా**
**పైకిలేస్తుంది చూడు.**

## ఓం నమః శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

## శివం.. ఆనందం



ఏది సత్యమో.. ఏది నిత్యమో అదే నిజమైన ఆనందం. నిజమైన సుఖం. ఈ స్థితినే భగవద్గీతలో కృష్ణుడు– 'దు:ఖసుఖాత్యయం' అని నిర్వచిస్తాడు. అంటే దు:ఖానికి, సుఖానికి అతీతమైన స్థితి అని అర్థం. ఇంద్రియాల వల్ల వచ్చే హాయి కలిగినట్టే కలిగి అలాగే పోతుంది. అదెంత కలిగిందో అంతా ఉండదు. సున్నా అవుతుంది. చివరకు దు:ఖంగా కూడా మారిపోవచ్చు. ఒక రేఖకు చివర సుఖమైతే, మరో చివర దు:ఖం ఉంటుంది. రెండింటి మధ్య బిందువు దగ్గర అది సుఖ, దు:ఖాలను దాటిన స్థితి అవుతుంది. ఇక్కడ ఏ అలజడీ ఉండదు. ఇదే నిజమైన ఆనందం. దీన్నే శివం అంటారు. అందుకే స్వచ్ఛమైన ఆనందానికి ఒక రూపాన్ని ఊహిస్తే అదే శివ స్వరూపం. సుఖదు:ఖాల మధ్య బిందువుకు ఎలా చేరుకోవాలి? అనే ప్రశ్నకూ శివ స్వరూపమే సమాధానం. శివుడు యోగ ముద్రలో కూర్చోవడమే కాదు.. ఆయన మెడ చుట్టూ పాము చుట్టుకుని ఉంటుంది. ప్రతికూల పరిస్థితుల్లోనూ అదరక, బెదరక, కదలక యోగముద్రలో కూర్చోవడమే ఆనంద మార్గమని శివుడు తన రూపంతో చెబుతున్నాడు. చుట్టూ ఎన్ని కష్టాలపాములు చుట్టుకుని ఉన్నా భయపడకుండా ఉండటమే ఆనందమంటే. అదే శివం.

www.telugupatrika.net



'అనుమానాలు ఎక్కువైతే సంతోషం దూరమవుతుంది."

ప్రపంచాన్ని మరచి, ప్రశాంతంగా సముద్రతీరంలో ధ్యాన ముద్రలో కూర్చుని తీరాన్ని చుంబించటానికి పరుగెత్తుకొచ్చే అందమైన అలల్ని - కలలాంటి మన జీవితంలోంచి అవలోకించటం ఎంతో హాయిగా ఉంటుంది.
ఆ హాయి, ఆ అదృష్టం గోపికి దక్కుతున్నాయి.
పైగా అన్నయ్య ఆప్యాయతలను ఆస్వాదిస్తూ, మీలాంటి చెల్లాయి - అనురాగమాలికలతో అలంకరించబడటం - అందరి జీవితాల్లో సాధ్యంకాదు.
వీటన్నింటికి పైగా సోదరి (మీ) సుస్మిత దీపకాంతులు గోపీ హృదయ బృందావనాన్ని రోజూ రాగరంజితం చేస్తాయి.
అందుకే గోపీ అంత అదృష్టవంతుడు.
నవ్వుతూ, మమతల మంచు తుంపరలు విసురుతూ మాట్లాడే గోపీ మాటలు రోజూ జ్ఞాపకం వస్తున్నాయి.
నన్ను జ్ఞాపకం చేస్తూ గోపీకి - నా శుభాకాంక్షలు అందజేయగలరు.
ఏమ్మా! రోజూ ఎలా కాలక్షేపం చేస్తున్నావు?! మరీ అంత చిన్న ఉత్తరం రాశావేమిటి? అన్నయ్యతో మనసు విప్పి పంచుకోవటానికి బొత్తిగా విశేషాలు కరువయ్యాయన్న మాట!
లేదా పంచుకోవటం ఇష్టం లేదా?!
ఇక్కడి నా జీవితం మామూలే!
శవం శీర్షాసనం వేసినట్లుంటుంది.
చాలా భాగం మా పాప సౌమ్యతో ఆడుతూ ఉంటాను. ఇపుడు కాస్త పెద్దయింది. కాబట్టి బాగా అల్లరి చేస్తూ ఆడుతుంది.
పారిజాత సుమదళాల్లాంటి పాపల బోసినవ్వుల అమల సంగీతం వినటం ఎంతో పారవశ్యాన్ని కలిగిస్తుంది.
ఆ సంగీతంలో భగవంతుడు తన సున్నితమైన చేతి వేళ్లలోంచి సరిగమలను జారవిడుస్తున్నట్లు అనిపిస్తుంది.
ఆ తర్వాత ఏదైనా పుస్తకం చదవటం, టేప్‌రికార్డర్‌లో పాటలు వింటూ నిద్రలోకి జారుకోవటం, ఎవరైనా స్నేహితులు వస్తే కలవటం, ఇక కాలేజీ, క్లాసులు మామూలే.
ఇవీ నా రోజు వారి కార్యక్రమాలు.
అపుడపుడు టి.వి., మా ఉదయ్‌హోమ్ వర్క్, ఇంకా సమయం మిగిలితే, సరదాగా మీ వదినగారితో శోభన్‌బాబు లెవల్లో ఫైట్ చేయటం, వీలున్నపుడల్లా ఇంటిపై భాగానికి వెళ్ళి ఈజీఛైర్‌లో కూర్చుని పైన ఎగిరే పక్షుల్ని తిలకించటం, నీలాకాశంపై అందమైన దూదిపింజల్లాంటి మేఘాలపై మానసికంగా స్వారి చేయటం ఇలాంటి పనులు అవకాశం ఉన్నప్పుడల్లా చేస్తుంటాను.
నాకు చిన్నప్పటి నుండి కూడా 'ప్రకృతి అందాల్లో అతీంద్రియానుభూతుల అస్పష్టకాంతులను' అనుభవిస్తూ ఉండటం అలవాటు.
ప్రకృతిలో పరవశిస్తున్నపుడు - ఓ తపస్సు చేస్తున్నట్లు ధ్యాన ముద్రలో పరమాత్మ ఒడిలోకి చేరుతున్నట్లు అనుభూతి కలుగుతుంది.
దీన్ని 'రసదృష్టి' అంటారు.
ఓ రచయిత అన్నట్లు 'రసదృష్టి' ముదిరితే 'యోగదృష్టి' అవుతుంది.
ఓ రచయిత మాటల్లో చెప్పాలంటే - "సూర్యోదయ అరుణ కాంతులు సముద్ర కెరటాలపై నాట్యం చేయటం; పశ్చిమ దిగంతంలో సూర్యాస్తమయ సింధూర కాంతులు; శరత్కాల వినిర్మల నీలాకాశంలో ఎగిరే తెల్లని కొంగలు; గడ్డి మొలకలపై ఇంద్రధనస్సు వర్ణాలతో ధగధగలాడే మంచు బిందువులతో ప్రత్యక్షమయ్యే ప్రభాతం; నీళ్ల ఒడ్డున ఊగిసలాడే తెల్లని రెల్లు పూలు; ముగ్ధ వధువు మాదిరిగా మృదువుగా, సిగ్గుగా సంధ్యాకాశం మీద ప్రత్యక్షమయ్యే నెలవంక - ఈ రసమయ ప్రకృతి అంతా మనలో ఆనంద ప్రకంపనలను రేకెత్తిసాయి" పరమాత్మకు దగ్గరగా తీసుకెళుతాయి.

**(శ్రీరామ్ గారు తన ఆత్మీయులకు రాసిన లేఖల్లోని ఒక భాగం)**

## ఓం నమ: శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

# శివుడి చేతిలో సుదర్శనం




శివుడి ఆయుధం త్రిశూలం.. విష్ణువు ఆయుధం సుదర్శన చక్రం. కానీ, శివుడూ సుదర్శన చక్రాన్ని ధరించాడని శివ పురాణం చెబుతోంది.
పరమేశ్వరుడి అవతారాల్లో ఒకటైన వామదేవ మూర్తిది సాక్షాత్తూ విష్ణు స్వరూపమే. ఆయన చేతిలో శంకు, చక్రాలుంటాయి. శివకేశవ ఏకత్వాన్ని రూఢి చేస్తూ- 'శివాయ విష్ణు రూపాయ.. శివ రూపాయ విష్ణవే' అనే మంత్ర భాగం ఉండనే ఉంది. ఇది కాకుండా ఉపమన్యు మహర్షి శివుడు తనకు దర్శనమిచ్చిన అవతారంలో చేతిలో సుదర్శన చక్రం ఉందని చెబుతారు. ఇంకా రుద్రుడి చేతిలో ఓ మహత్తరమైన ఆయుధం ఉంటుంది. అదే- త్రిశూలం. దానిని 'విజయం' అని పిలుస్తారు. త్రిశూలాన్ని ధరించినందునే శివుడిని శూలి అని కూడా అంటారు. భూమిని బద్దలు కొట్టి, సముద్రాలను ఎండగట్టి, నక్షత్ర సమూహాలను కూల్చేసే శక్తి ఈ ఆయుధానికి ఉంది. ఈ శూలం మూడు కొనలు కనుబొమ్మల్లా, నిలువెత్తున ఉండి భయంకరంగా కనిపిస్తుంది. అలాగే, శివుడి చేతిలో గండ్ర గొడ్డలి ఒకటి ఉంటుంది. వీటితో పాటు సుదర్శన చక్రం, వజ్రాయుధం, అమ్ములపొదిలో పినాకం అనే ధనుస్సు, కత్తి, పాశం, అంకుశం కూడా ఉంటాయి.

www.telugupatrika.net

**మనం నిత్యం వాడే మాటల్లో అనేక జాతీయాలు దొర్లుతుంటాయి. వాటిని చాలా వరకు యథాలాపంగా వాడేస్తుంటాం కానీ, నిజానికి వాటికి నిజమైన అర్థమేమిటో చాలామందికి తెలియదు. కానీ, వాడుకలో మాత్రం చాలా 'పలుకుబడి'లో ఉంటాయి. అంటే, ఎక్కువగా వ్యావహారికంలో ఉంటాయి. వాటి అర్థం తెలియకున్నా.. సరిగ్గా ఆ సందర్భానికి తగినట్టు మాత్రం వీటిని వాడేయడమే ప్రత్యేకత. అలా వాడేస్తుండే కొన్ని పలుకుబడుల గురించి తెలుసుకుందాం.**

# రోకలికి చిగుళ్లు మొలుస్తాయా?

## జైనుడి చేతిలో పేను!

జైన మతం అహింసకు పెద్దపీట వేస్తుంది. సూక్ష్మజీవులు చనిపోతాయని నీళ్లు వడగట్టుకుని తాగుతారు. నడిచేటపుడు కాళ్ల కింద సూక్ష్మజీవులు చనిపోతాయని నెమలీకలతో నడిచినంత మేరా నేలను



ఊడుస్తారు. నేలను దున్ని వ్యవసాయం చేయరు. జైనుల అహింసా సిద్ధాంతం ఆచరించ సాధ్యం కాని స్థాయిలో ఉంటుం దనే విమర్శ కూడా ఉంది. వెనకటికి ఒక జైనుడి తలలో పేలు పడ్డాయి. అందులో ఒకటి అతడి చేతికి చిక్కింది. దాన్ని చేతిలోకి తీసుకున్నాడే కానీ ఏం చేయాలో అర్థం కాలేదు. చంపకుంటే మనసు శాంతిం చదు. చంపితే మత ధర్మం ఒప్పుకోదు. 'చంపడమా? వదిలిపెట్టడమా? అనే సంఘర్షణలో జైనుడితో పాటు ఆ పేను కూడా నరకం అనుభవించింది. ఒక విషయాన్ని ఎటూ తేల్చుకోలేకుండా ఉన్నప్పుడు లేదా ఒక అవకాశం చేతికి చిక్కినప్పటికీ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి ఎదురైనపుడు 'జైనుడి చేతిలో పేను' అనే జాతీయాన్ని ఉపయోగిస్తారు.

## జాపరమేశ్వరా!

ఆపదలో ఉన్నపుడు ఉపయోగించే జాతీయం ఇది. ఆపదలో ఉన్న వ్యక్తి 'దేవుడా.. కాపాడు' అంటాడు. దీనికి సమానమైనదే 'జాపరమేశ్వరా'. 'తన ఇబ్బంది గ్రహించి జాపరమేశ్వరా అని పారిపోయాడు', 'జాపరమేశ్వరా అని వెనక్కి తిరిగి చూడకుండా పారిపోవడం తప్ప వేరే మార్గం లేదు' అనే మాటలు వింటుంటాం. జా.. పరమేశ్వరా అనే పదాలతో ఏర్పడిన జాతీయమే ఈ 'జాపరమేశ్వరా'. 'జా' అంటే హిందీలో 'వెళ్లు' అని అర్థం. 'పరమేశ్వరా' అనేది ఇష్టదైవాన్ని తలుచుకోవడం.

## జిల్లేడు పెళ్లి

'అదీ ఓ పెళ్లేనా? జిల్లేడు పెళ్లి' అనే మాటలు అసహనంతోనో, ఆగ్రహంతోనో వినిపిస్తుంటాయి. ఉత్తుత్తి పెళ్లి, దొంగపెళ్లి, ఎవరూ గుర్తించని పెళ్లిని జిల్లేడు పెళ్లి అంటారు. పూర్వం ఇద్దరు భార్యలు చనిపోయిన వ్యక్తి మూడో పెళ్లి చేసుకోవాలనుకుంటే అతడికి మొదట జిల్లేడు మొక్కతో పెళ్లి చేసేవారు. అంటే 'మూడు' అనేది మంచిది కాదన్న ఉద్దేశంతో ఈ పని చేసేవారు. దీంతో వరు వరుడు చేసుకునే మూడో పెళ్లి కాస్తా నాలుగో పెళ్లి అయ్యేది. ఈ వ్యవహారం నుంచి పుట్టిందే- 'జిల్లేడు పెళ్లి.'

## రోకలి చిగుళ్లు

'రోకలికి చిగుళ్లు కోయవద్దు.. జరిగే పనేనా కాదా అనేది చెప్పు', 'నువ్వు చెప్పిన పని పొరపాటున కూడా సాధ్యం కాదు.. రోకలికి చిగుళ్లు మొలుస్తాయా?' వంటి మాటలు వింటుంటాం. చెట్టునో, కొమ్మనో నరికి ఎండబెట్టి రోకలిగా చెక్కుతారు. ఇక అలాంటి రోకలి చిగుళ్లు వేయడం అనేది అసంభవం అనే విషయం అందరికీ తెలుసు. అసాధ్యం, అసంభవం అనుకునే పనుల విషయంలో ఈ జాతీయాన్ని వాడుతుంటారు.

## ఓం నమః శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

## శివగీతాసారం



◈ హృదయానికి మధ్య భాగంలో జ్యోతి స్వరూపమై శివుడు ప్రకాశిస్తుంటాడు. యోగ సాధకులే ఆ జ్యోతి స్వరూపుడైన శివుడిని దర్శించగలుగుతారు.

◈ జాగ్రత్, స్వప్న అవస్థల్లో జీవుడు అరిషడ్వర్గాలతో బంధితుడై ఉంటాడు. సుషుప్తి అవస్థలో జీవుడే శివుడవుతాడు.

◈ జీవుల్లో ఉండే ఆత్మశక్తిని పరమాత్మ అంశగా గుర్తించాలి. జీవుడు తాను చేసిన కర్మలను బట్టి స్థావర, జంగమ దేహాలను పొందుతాడు.

◈ మనసు, బుద్ధి, అహంకారం, చిత్తం అనే నాలుగు అంశాలతో అంత:కర ణంలో ప్రతిబింబించే శివాంశే జీవి.

◈ దుమ్ముధూళి అంటుకున్న అద్దం ఎలా ప్రతిబింబాన్ని సరిగా చూపించ లేదో, దుష్ట భావనలతో నిండిన మనసు ఆత్మ స్వరూపమైన దైవాన్ని చూడలేదు.

www.telugupatrika.net



బతుకు ముళ్లుగా ఉంటే ఆలోచన పువ్వులా ఉండాలి.

CPA SM
America Counts on CPAs




We will answer all
of your Questions..
as they impact your Tax
and Financial situations...!

Our primary goal is to assist our clients to realize their business and financial objectives, by providing the highest quality of Accounting, Tax and advisory services.

Reddy CPA the clients are assured that a dedicated experienced professional will manage their account. On behalf of our clients we are aggressive and diligent to find creative solutions to their accounting, tax and financial issues. We are deeply committed to
superior client service, and believe in providing honest and considered advice to those who engage our services.

**Services**

- Tax Preparation and Planning
- Tax Advisory
- Business incorporation
- Payroll Service
- Business Accounting and Financial
- Statements
- Unlimited Consultations
- Books a Mess: No Problem!

Please contact us if you have any questions and we can assist you

reddy CPA

1255 Peachtree Pkwy,
Cumming, GA 30041, USA.

Email: info@reddycpa.com

O:770 599 5111,
F:770999 0695

www.reddycpa.com

www.telugupatrika.net

www.telugupatrika.net

అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

www.telugupatrika.net









చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా... అన్నారు మన పెద్దలు. మన 'తెలుగు'కు మనమే వెలుగుబాట కావాలి. మన సంస్కృతీ సంప్రదాయాలకు మనమే ప్రతీకగా నిలవాలి. మన 'భాష'ను మనమే కాపాడుకోవాలి. ఈ ప్రయత్నంలో తెలుగు జిలుగులను నేల నలుచెరగులా విరజిమ్మాలనే తలంపుతో అక్షర శ్రీకారం చుట్టుకొంది 'తెలుగు పత్రిక'. ఇది మన పత్రిక... మన అచ్చతెనుగు పత్రిక. ఈ అక్షర మహాయజ్ఞంలో విదేశాల్లో ఉన్న తెలుగువారంతా భాగస్వాములు కావాలి. అందుకే...

మీ మీ రచనలు పంపండి... మీ అభిప్రాయాలు తెలపండి.
మీ బంధువులకు, మిత్రులకు స్వచ్ఛమైన తెలుగులో
ఈ పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందజేయండి.

మీ వ్యాపార ప్రకటనలకు తెలుగుపత్రికను వారధిగా ఎంచుకోండి.
తెలుగు కీర్తికి ప్రతీకగా నిలిచే తెలుగు పత్రికను ఆశీర్వదించండి.
అక్కున చేర్చుకోండి. ఆదరించండి.

**For more details please contact:**
vidyagraphicsusa@gmail.com,
www.telugupatrika.net

**Our Address:**

**Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041,
USA

CONNECTING THE COMMUNITY

# BRIDGE

INTERNATIONAL ENGLISH MONTHLY

**Beloved Readers,**

**We are very excited to announce the launch of our English "Bridge Magazine" in the month of January 2022 all over the United States!**

**"Bridge Magazine" is established to bridge the gap between our Indian and American cultures.**

**From the upcoming month, Telugu Patrika and "Bridge magazine" will be published in alternate months.**

**Below is the schedule**

| Bridge Magazine | Telugu Patrika |
|---|---|
| 2022 January | 2022 February |
| 2022 March | 2022 April |
| 2022 May | 2022 June |
| 2022 July | 2022 August |
| 2022 September | 2022 October |
| 2022 November | 2022 December |

**For more details please contact:** vidyagraphicsusa@gmail.com

**Our Address:**

**Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041, USA













www.telugupatrika.net



ఆంగ్లమాన క్యాలెండర్ ప్రకారం సంవత్సర క్రమంలో మూడో నెల- మార్చి. ఇది మనకు, తెలుగు పంచాంగం ప్రకారం ఫాల్గుణ మాసం. చైత్రాది మాస పరిగణనలో ఇది పదకొండవ మాసం. మార్చి నెల మాఘ - ఫాల్గుణ మాసాల కలయిక. మార్చి 2వ తేదీ వరకు మాఘ మాస తిథులు.. ఆపై మార్చి 31 ఫాల్గుణ మాస తిథులు కొనసాగుతాయి. ఫాల్గుణ మాసంలో వచ్చే పండుగలు, పర్వాలలో మహా శివరాత్రి, అమలకి ఏకాదశి, నృసింహ ద్వాదశి, వసంత పూర్ణిమ, హెూలీ, రామకృష్ణ పరమహంస జయంతి వంటివి ముఖ్యమైనవి.

2022- మార్చి 1, మంగళవారం, మాఘ బహుళ చతుర్దశి నుంచి

2022- మార్చి 31, గురువారం, ఫాల్గుణ బహుళ చతుర్దశి వరకు..

శ్రీప్లవ నామ సంవత్సరం- మాఘం- ఫాల్గుణ మాసం- శిశిర రుతువు- ఉత్తరాయణం

# ఘన ఫాల్గుణం

www.telugupatrika.net

తెలుగు సంవత్సరాల వరుసలో చివరి మాసం (పన్నెండవది) ఫాల్గుణ మాసం. శిశిర రుతువుకు ఇది చివరి నెల. ఈ కాలంలో ఉసిరికలు విరగకాస్తాయి. అందుకే కాబోలు ఉసిరిక పేరుతో ఫాల్గుణ మాసంలో ఒక ఏకాదశి కూడా ఉంది. దీనిని 'అమలిక ఏకాదశి' అంటారు.

ఫాల్గుణ మాసం.. చెట్లన్నీ ఆకులు రాల్చే కాలం. చలి తీవ్రత తగ్గుతుంది. వానలు కూడా అంతగా ఉండవు. వసంతానికి స్వాగతం పలికే ఈ మాసం.. మనసుకు ఆహ్లాదాన్ని కలిగించే వాతావరణంతో విరాజిల్లుతుంది. ఫాల్గుణ మాసం గృహ నిర్మాణానికి అత్యంత అనుకూలమైన మాసమని మత్స్య పురాణంలో ఉంది. ఫాల్గుణ మాసంలో గృహ నిర్మాణం ప్రారంభించడం వల్ల సువర్ణ, పుత్ర లాభం కలుగుతుందని అంటారు. ఉత్తర ఫల్గుణి నక్షత్రంతో కూడిన పున్నమి కలది కావడం వల్ల ఈ మాసానికి ఫాల్గుణమనే పేరు స్థిరపడింది. నువ్వులు, ఉసిరికలు, చూత కుసుమం (మామిడిపూత) విరివిగా వాడటానికి కొన్ని నెలలు ప్రత్యేకమై ఉన్నాయి. వాటిలో ఫాల్గుణ మాసం ఒకటి.




ఇక, దశావతారాల్లో అతి ముఖ్యమైనదైన నృసింహస్వామి ద్వాదశి ఈ మాసంలోనే వస్తుంది. ఇంకా కామ దహనం, ద్వాపర యుగాది, శ్రీకంఠ జయంతి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం, పొట్టి శ్రీరాములు జయంతి, హెూలీ పూర్ణిమ, శ్రీలక్ష్మీ జయంతి, చైతన్య మహాప్రభు జయంతి, రంగ పంచమి, పాపవిమోచన ఏకాదశి ఈ మాసపు ప్రధాన పర్వాలు.



ప్రేమించే వ్యక్తికి దండించే అధికారం ఉంటుంది.



# బాబా నీ రూపం అద్భుతం





అందరి అంతరాల్లో సర్వాంతర్యామిగా కొలువై ఉండే
బాబా లేనిచోట ఈ లోకంలో ఎక్కడుంది?
సరిగ్గా మధ్యాహ్న వేళకు షిర్డీ వీధుల్లో
ఇంటింటికి ఏదో రూపంలో భిక్షకు వెళ్తారు...
ఉదయం, సాయంత్రం వేళల్లో సేవకుడి రూపంలో
లెండీ వనంలోని మొక్కలకు నీళ్లు పోస్తారు.
ఎవరైనా భక్తుడు బాధతో అర్థిస్తే ఆర్తిగా అక్కున చేర్చుకుని స్వాంతన కలిగిస్తారు.
ఎవరైనా సహాయం కోరితే పరుగున వెళ్ళి చేయూతనిస్తారు.
అలసిసొలసిన భక్తులకు అపన్నహస్తం అందించి సేద దీరుస్తారు.
ఒకటా, రెండా.. ఒకే సమయంలో వేనవేల రూపాల్లో
భక్తజన బాంధవుడై పిలిస్తే పలుకుతారు.
భక్తులంతా ఆయన బంధుగణమే.. జగమంతా ఆయన స్వస్వరూపలీల..
పరేశ్వర స్వరూపమై అవతరించి ఈ నేలను పావనమొనర్చిన
బాబా గురించి చెప్పడానికి అక్షరాలేం సరిపోతాయి?
ఆయన అవతార ప్రాశస్త్యాన్ని దర్శించడానికి వేయి కనులైనా చాలవు కదా!
అయినా.. ఒక చిన్న ప్రయత్నం చేసింది 'సాయివిద్య ఫౌండేషన్'.
శ్రీసాయి సచ్చరిత్రలోని అద్భుత ఘట్టాలకు అద్దం పట్టే
బాబా చిత్రాలను ఏర్చికూర్చి అద్భుతమైన ఆల్బమ్‌ను రూపొందించింది.
వీటిని చూడటంతోనే సచ్చరిత్రలోని సన్నివేశాలు కళ్లకు కడతాయి.
బాబా చిన్ముద్ర రూపం చిరకాలం మదిలో పదిలంగా ఉండిపోతుంది.
అంతర్జాతీయ నాణ్యత ముద్ర ప్రమాణాలతో బాబా ఆశీర్వాదంతో రూపుదిద్దుకున్న
ఈ ఆల్బమ్‌ను సొంతం చేసుకోవడం అంటే.. బాబాను మీ వాడిని చేసుకోవడమే



It's a Life Time Opportunity

Cost of the Album Now only **61 Dollars** +Postage Charges

## SHIRDI SAI LIFE SIZED ALBUM




**వెంటనే మీ కాపీని బుక్ చేసుకోండి**

TELUGU PATRIKA
Vidya Graphics Pvt. Ltd.
Plot No.49, LIG Dharmareddy Nagar, Phase-I
Kukatpally, Hyderabad - 500 085. INDIA.
Ph: 040 - 23445566, 23052633

VIDYA GRAPHICS. INC
2105 Matthews View,
Cumming GA 30041, USA
Ph: +1 678 640 7682
www.saividyafoundation.org

www.telugupatrika.net

It's a Life Time Opportunity

Cost of the Album Now only **61 Dollars** +Postage Charges



# నమో నారాయణాయః





ఈ కలియుగంలో భక్తులపాలిట కొంగు బంగారమై
వారు కోరిందే తడువుగా వారి కోర్కెలు తీర్చే
కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి
'వేం' అనగా సమస్త పాపాలను,
'కట' దహించునది అని అర్థం.
స్వామివారి నామం ఒక్కసారి స్మరిస్తే చాలు చేసిన పాపాలన్నీ
పటాపంచలవుతాయి.
ఆయన్ని కనులారా దర్శించుకున్న చాలు ముక్తి మార్గం లభిస్తుంది.
సాలగ్రామ శిలామూర్తిగా స్వయం వ్యక్తుడై సాక్షాత్కరించి,
దివ్య మంగళ విగ్రహ సౌందర్యంతో భక్తులకు దర్శనమిస్తూ
అఖిలాండకోటి బ్రహ్మాండాలను చల్లగా కాపాడే స్వామి
తిరుమల పుణ్యక్షేత్రంలో కొలువుదీరిన వెంకటేశ్వరుడు.
అంతర్జాతీయ నాణ్యత ముద్రణ ప్రమాణాలతో
వేంకటేశ్వరుని ఆశీర్వాదంతో రూపుదిద్దుకున్న ఈ ఆల్బమ్‌ను
సొంతం చేసుకోవడం అంటే.. వేంకటేశ్వరుని మీ వాడిని చేసుకోవడమే.

## BALAJI LIFE SIZED ALBUM

LIMITED EDITION




TELUGU PATRIKA
Vidya Graphics Pvt. Ltd.
Plot No.49, LIG Dharmareddy Nagar, Phase-I
Kukatpally, Hyderabad - 500 085. INDIA.
Ph: 040 - 23445566, 23052633

VIDYA GRAPHICS. INC
2105 Matthews View,
Cumming GA 30041, USA
Ph: +1 678 640 7682
www.saividyafoundation.org

**వెంటనే మీ కాపీని బుక్ చేసుకోండి**



## మాఘ బహుళ చతుర్దశి/మహా శివరాత్రి

### మార్చి 1, మంగళవారం

మాఘ కృష్ణ (బహుళ) చతుర్దశి తిథి మహా శివరాత్రి (మార్చి 1) పర్వతిథి. శైవమతంలో అతి విశేషమైన, సర్వోత్కృష్టమైన పండుగ శివరాత్రి. ఈనాడు భక్తులు ఉదయాన్నే లేచి, స్నానాదులు చేసి, శివపూజ చేసి, ఉపవాసం ఉండి, రాత్రంతా మేల్కొని ఉండి మర్నాటి ఉదయం పారణ చేస్తారు. రాత్రంతా శివపూజలు, అభిషేకాలు, అర్చనలు, శివలీలా



కథన పఠనాలతో గడుపుతారు. పూర్వం శ్రీశైల క్షేత్రంలో ఈ ఉత్సవం ఎంత గొప్పగా జరిగేదో పాల్కురికి సోమనాథుడు తన 'పండితారాధ్య చరిత్ర'లో గ్రంథస్తం చేశాడు. శివరాత్రి నాడు పూజలు, జాగరణాదులు చేసే వారు సర్వపాప విముక్తులై అంత:కాలంలో శివ సాయుజ్యం పొందుతారని, శివరాత్రి వ్రతాన్ని ఆచరించని వారు జన్మ సహస్రములలో కొట్టుమిట్టాడుతారని పురాణాలు ఉద్ఘోషిస్తున్నాయి (శివరాత్రి పర్వ విశేషాల గురించి లోపలి పేజీల్లో చూడవచ్చు). మాఘ కృష్ణ చతుర్దశి నాడు రటంతీ చతుర్దశి వ్రతం కూడా ఆచరిస్తారని చతుర్వర్గ చింతామణి చెబుతోంది. ఈ తిథి నాడు అరుణోదయాన్నే స్నానం చేసి యమ తర్పణం చేయాలని శాస్త్ర వచనం. ఈనాడు కృష్ణ చతుర్దశీ వ్రతం, సర్వకామ వ్రతం చేయాలని హేమాద్రి వ్రత ఖండంలో ఉంది. ప్రధానంగా ఇది- శివరాత్రి పర్వదినం. శివయోగ యుక్తమైన ఈ తిథి మహా శివరాత్రి పర్వదినమని 'శివరాత్రి మహాత్మ్యం' అనే గ్రంథం చెబుతోంది. అలాగే, ఈనాడు విష్ణు చిత్తరామానుజ స్వామి తీర్థం కూడా. మాఘ బహుళ చతుర్దశి నాడు సూర్యోదయానికి ముందే స్నానం చేసి యమునికి గల పద్నాలుగు నామాలతో తర్పణం, నువ్వులు, దర్భ, నీరు కలిపి వదలాలి. ఈనాడు పులగం తినాలి. శివుడికి బిల్వార్చనం చేసి, తుమ్మి పూలతో పూజించాలి. ప్రతి రోజూ రాత్రి శివుడిని పదకొండు సార్లు తలుచుకుని నిద్రపోవాలని, అలా శివుడిని తలుస్తూ రాత్రులు నిద్రపోవడం వల్ల ప్రతి రాత్రి శివరాత్రి అవుతుందని అంటారు. అలా కనీసం ఏడాదికి ఒక్కసారైనా రోజంతా శివుడిని తలచుకుని ఆధ్యాత్మికతను ఆస్వాదించే పర్వమే- శివరాత్రి.

## మాఘ బహుళ అమావాస్య/మన్వాది

### మార్చి 2, బుధవారం

మాఘ కృష్ణ (బహుళ) అమావాస్య మాఘ మాసపు చివరి రోజు. పితృకర్మలు నిర్వహించడానికి ఇది అనువైన తిథి. ఈ దినం మన్వాది అని ఆమాదేర్ జ్యోతిషీ గ్రంథంలో



పేర్కొన్నట్లుగా, ఈనాడు నవనీతధేను దానం చేయాలని పురుషార్థ చింతామణి చెబుతోంది. ఈనాడు శ్రీకృష్ణుడి సోదరుడైన బలరాముడిని యథాశక్తి కొలవాలని అంటారు. మాఘ కృష్ణ అమావాస్య కుంభ సంక్రమణ ప్రయుక్త విష్ణుపద పుణ్యకాలం. ఈ కాలంలో సుజన్మావాప్తి వ్రతం, సంక్రాంతి స్నాన వ్రతం చేయాలని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది.

## ఫాల్గుణ శుద్ధ పాడ్యమి

### మార్చి 3, గురువారం

ఫాల్గుణ శుద్ధ పాడ్యమి, మార్చి 3వ తేదీ, గురువారం నుంచి ఫాల్గుణ మాసం ఆరంభమవుతుంది. ఇది ఫాల్గుణ మాస ఆరంభ తిథి. ఫాల్గుణ శుద్ధ పాడ్యమి నాడు భద్ర చతుష్టయ, గుణావాప్తి, పయో తదితర వ్రతాలు ఆచరించాలని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథం చెబుతోంది. పాడ్యమి నుంచి మళ్లీ చంద్ర దర్శనం. మీన సంక్రమణ దినం కూడా.

## ఫాల్గుణ శుద్ధ విదియ

### మార్చి 4, శుక్రవారం

ఫాల్గుణ శుద్ధ విదియ తిథి రామకృష్ణ పరమహంస జయంతి తిథి. ఈనాడు పశ్చిమబెంగాల్‌తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలలో గల రామకృష్ణ మఠాలలో, కాళీ మందిరాలలో విశేష ఆరాధనలు జరుగుతాయి. విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలని అనుభవపూర్వకంగా ప్రపంచానికి మొట్టమొదటిసారిగా చాటిన గురువు- రామకృష్ణ పరమహంస. ఈయన పుట్టినప్పటి పేరు గదాధర్ చటోపాధ్యాయ. పశ్చిమబెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనంలో ఈయన పాత్ర, ప్రభావం చాలా ఉన్నాయి. స్వామి వివేకానంద ఈయన శిష్యులలో ప్రథముడు. సృష్టిని ఏకత్వంతో చూడాలని, అన్ని జీవుల్లోనూ దైవత్వాన్ని దర్శించాలని, అన్ని మతాల సారాంశము ఒక్కటేనని, కామం, స్వార్థం, కామవాంఛనాల నుంచి విడివడితేనే భగవంతుడిని దర్శించుకోగలమని, మానవ సేవే మాధవ సేవ అని, ఒక గమ్యానికి ఎన్నో దారులున్నట్టే.. భగవంతుడిని చేరడానికి అనేక మార్గాలున్నాయని.. రామకృష్ణ పరమహంస బోధించారు.

www.telugupatrika.net



ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుంది.



## ఫాల్గుణ శుద్ధ తదియ
### మార్చి 5, శనివారం

ఫాల్గుణ శుద్ధ తదియ.. పూర్వాభాద్ర కార్తె దినం. ఈనాడు మధూక వ్రతం, సౌభాగ్య తృతీయా వ్రతం వంటివి చేయాలని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథం చెబుతోంది.

## ఫాల్గుణ శుద్ధ చతుర్థి
### మార్చి 6, ఆదివారం

ఫాల్గుణ శుద్ధ చతుర్థి.. మంగళకరమైన తిథి. ఈనాడు అవిఘ్న గణపతి వ్రతాన్ని ఆచరించాలని స్మృతి కౌస్తుభం చెబుతోంది. ఈనాడు వినాయకుడిని దుంఢి గణపతిగా పూజించాలి. రాజవ్రతం చేయాలి. ఈ పూజా



ఫలం వలన పోయిన అధికారం తిరిగి సిద్ధిస్తుందని అంటారు. అలాగే, సంతానాన్ని కోరే వారు ఈనాడు పుత్ర గణపతి వ్రతం ఆచరించాలని మరికొన్ని వ్రత గ్రంథాలలో ఉంది. ఈరోజు నువ్వు బిళ్లలతో భోజనం, నువ్వుల దానం, హోమం పూజ, అగ్ని వ్రతం వంటివి కూడా చేస్తారని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది. ఈ తిథి నాడు చేసే నువ్వుల దానం కారణంగానే ఈ చతుర్థికి తిల చతుర్థి అనే పేరు కూడా ఉంది.

## ఫాల్గుణ శుద్ధ పంచమి
### మార్చి 7, సోమవారం

పంచమి తిథి సాధారణంగా అనంత పంచమీ వ్రతాచరణకు అనువైనదని అంటారు. కాబట్టి ఈనాడు అనంత పంచమీ వ్రతం ఆచరించాలని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది. అలాగే, తెలుగు క్యాలెండర్లలో ఈనాడు శ్రీకంఠ జయంతిగా పేర్కొన్నారు. అయితే, ఇది ఏ దైవానికి లేదా ఎవరికి సంబంధించినదనే వివరాలు తెలియ రావడం లేదు.

## ఫాల్గుణ శుద్ధ షష్ఠి
### మార్చి 8, మంగళవారం

ఫాల్గుణ శుద్ధ షష్ఠి తిథి.. స్కంద షష్ఠి పర్వం. కుమారస్వామిని ఈనాడు విశేషంగా పూజిస్తారు. ఇంకా వివిధ వ్రత గ్రంథాలలో పేర్కొన్న ప్రకారం.. ఫాల్గుణ శుద్ధ షష్ఠి నాడు అర్క సంపుట సప్తమీ, కామదా సప్తమీ, త్రిగతి సప్తమీ, ద్వాదశ సప్తమీ తదితర వ్రతాలను ఆచరించాలి.

అలాగే, మార్చి 8- అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఈనాడు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో విజయం సాధించిన, ఆదర్శంగా, స్ఫూర్తిమంతంగా నిలుస్తున్న నారీమణుల విజయానికి ప్రతీకగా ఈ దినోత్సవాన్ని ఏటా మార్చి 8న నిర్వహిస్తున్నారు. అలాగే, మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించడం కూడా ఈ దినోత్సవం లక్ష్యం.

## ఫాల్గుణ శుద్ధ సప్తమి
### మార్చి 9, బుధవారం

ఫాల్గుణ శుద్ధ సప్తమి తిథి సూర్య సంబంధమైనది. చతుర్వర్గ చింతామణిలో పేర్కొన్న ప్రకారం.. అర్క సంపుట సప్తమీ, కామదా సప్తమీ, త్రిగతి సప్తమీ, ద్వాదశ సప్తమీ తదితర వ్రతాలను ఈనాడు ఆచరించాలి. ఇవన్నీ సూర్యుడికి సంబంధించిన పర్వాలే.

## ఫాల్గుణ శుద్ధ అష్టమి
### మార్చి 10, గురువారం

ఫాల్గుణ శుద్ధ నవమి.. మాసిక దుర్గాష్టమి తిథి. మాసానికి రెండుసార్లు (శుద్ధ/బహుళ) వచ్చే అష్టమిలు దేవీ ఆరాధనకు ఉద్దిష్టమైనవి. ఇక, ఫాల్గుణ శుద్ధ అష్టమి తిథి నాడు లలిత కాంతీదేవి వ్రతం చేస్తారని తిథి తత్వం అనే వ్రత గ్రంథంలో ఉంది. ఈనాడు దుర్గాష్టమి అని ఆమాదేర్ జ్యోతిషీ అనే మరో గ్రంథంలో పేర్కొన్నారు.

## ఫాల్గుణ శుద్ధ నవమి
### మార్చి 11, శుక్రవారం

అష్టమి మాదిరిగానే నవమి తిథి కూడా దుర్గా సంబంధమైనదే. ఫాల్గుణ శుద్ధ నవమి నాడు ఆనంద నవమీ వ్రతం చేస్తారని చతుర్వర్గ చింతామణిలో ఉంది. అలాగే, ఈనాడు దుర్గాపూజ చేయాలని ఆయా వ్రత గ్రంథాలు చెబుతున్నాయి.

## ఫాల్గుణ శుద్ధ ఏకాదశి/కోరుకొండ ఏకాదశి/అమలకి ఏకాదశి
### మార్చి 14, సోమవారం

ఫాల్గుణ శుద్ధ ఏకాదశి అనేక విధాలుగా ప్రసిద్ధమై ఉంది. వీటిలో మొదట చెప్పుకోవాల్సింది 'అమలిక ఏకాదశి' గురించి. అమలికం అంటే ఉసిరికాయ. అంటే ఇది ఉసిరికాయతో ముడిపడిన ఏకాదశి. అందుకే దీనిని అమలైక్యాదశిగా వినుతికెక్కింది. కార్తీక మాసంలో మాదిరిగానే ఫాల్గుణ మాసంలో మళ్లీ ఉసిరిక ఉపయోగానికి రెండు రోజులను మన పెద్దలు ప్రత్యేకించారు.

www.telugupatrika.net



ఫాల్గుణ శుద్ధ ఏకాదశి వివరణలో 'ఆమలకే వృక్షే జనార్ధనః' అని ఆమాదేర్ జ్యోతిషీ గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఆమలక వృక్షం జనార్ధన స్వరూపమనీ, దాని కింద ఆమలైకాదశి వ్రతాన్ని నిర్వహించాలని శాస్త్ర వచనం. ఫాల్గుణ శుక్ల ద్వాదశి నాడు ఆమలకి వ్రతం ఆచరిస్తారని చతుర్వర్గ చింతామణి చెబుతోంది. చైత్ర మాసంలో ఆమలక ఫలాలు వైద్యానికి మంచివని అనుభవజ్ఞుల మాట. దీనిని బట్టి కార్తీక మాసం నుంచి చైత్ర మాసం వరకు గల ఆరు మాసాల్లోనూ ఉసిరిని ఏదో విధంగా వాడాలని మన పెద్దలు నియమం విధించారు. అధిక మాస ప్రశంస లేని సాధారణ సంవత్సరాల్లో మనకు ఇరవై నాలుగు ఏకాదశులు వస్తాయి. ఆ ఇరవై నాలుగు ఏకాదశులకు ఇరవై నాలుగు వివిధ నామాలు ఉన్నాయి. విష్ణువు చర్యలను బట్టి శయనైకాదశి, పరివర్తనైకాదశి, ప్రబోధిన్యేకాదశి, వ్రత నియమాన్ని బట్టి నిర్జలైకాదశి, ఫలైకాదశి, వీర పూజనాన్ని బట్టి భీష్మైకాదశి, ఇంద్రైకాదశి మొదలైనవి ఏర్పడ్డాయి. కానీ, అన్నింటిలోకి ఒక పండుతో సంబంధించిన ఏకాదశి ఆమలైకాదశి ఒక్కటే. ఏకాదశి వంటి గొప్ప తిథిలో ఉసిరిని జత చేయడం వల్లనే అమలకిలో ఏదో విశిష్టత ఉందని భావించవచ్చు. మన తెలుగు సంప్రదాయంలో కొన్ని పండుగలు వచ్చే నెలలో కొన్ని ఫలాలు పూజనీయం, వరణీయమై భాసిల్లుతున్నాయి. వాటిని ఆయా తిథుల్లో భుజించాలని మన పెద్దలు ఆరోగ్యరీత్యా నియమం విధించారు. ఆయా తిథి నియమాలను అనుసరించి ఆహారాన్ని, ఫలాలను తీసుకోవడం వల్ల ఎనలేని ఆరోగ్యం చేకూరుతుంది. ఈ క్రమంలోనే చైత్ర మాసంలో అశోక కలికా ప్రాశనం, ఫాల్గుణ మాసంలో ఆమ్రపుష్ప భక్షణం, కార్తీకంలో బిల్వపత్ర పూజ, ఆశ్వయుజంలో శమీ వృక్ష పూజ వంటి వాటి వల్ల మనుషులకు ఆరోగ్యం చేకూరుతుంది. షడ్రసాల్లో ఉప్పు తప్ప మిగతా అన్ని రసాలు ఉసిరికలో ఉన్నాయి అని మన వైద్య గ్రంథాలన్నీ ఎలుగెత్తి చెబుతున్నాయి. ఇది మహత్తరమైన ఔషధీ గుణాలు గల ఫలం. అమృతాఫలం అనే గ్రంథంలో నలభై పేజీల్లో కేవలం ఉసిరిక ఔషధీ గుణాల గురించి ఉందంటే దీని ప్రశస్తిని అర్థం చేసుకోవచ్చు. అలాగే, ఫలజాతులు అనే గ్రంథంలోని యాభై పేజీల్లో దీని సర్వాంగాల గురించి వర్ణనలు ఉన్నాయి. వైద్యం, పారిశ్రామికంగా దీని ఉపయోగాల గురించి, వాగ్భటంలో పుంజీల కొద్దీ శ్లోకాలలో దీని రసాయనిక, కాయకల్పాది చికిత్సోపయోగాలను విపులీకరించారు. తెల్ల ప్లేగు అనే క్షయ వ్యాధి రాకుండా మానవుని రోగనిరోధక శక్తిని పెంపొందించే మహా ఔషధి ఉసిరిక. ఇంత ప్రాధాన్యం కలది కాబట్టే మన వ్రత నియమాల్లో దానికో స్థానాన్ని కలిగించి, దాని కోసం ఏకంగా ఏకాదశినే ప్రత్యేకించిన మన పెద్దల లోకహితం ఎంత విశిష్టమైనదో అర్థం చేసుకోవచ్చు. కాబట్టి ఫాల్గుణంలో ఉసిరికను ఆహారంలో తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పొందవచ్చు.



**కోరుకొండలో నరసింహస్వామి కోవెల**

మన వంటకాల్లో ఏదో విధంగా ఉసిరి వాడాలనేది ఈ పర్వం ఉద్దేశం. బహుశా ఉసురు (ప్రాణం) నిలిపేది కాబట్టి తెలుగులో ఇది ఉసురుకాయ.. కాల క్రమంలో ఉసిరి కాయ అనే పేరు స్థిరపడి ఉంటుంది. అరవం, కన్నడం, మలయాళంలో దీనిని నెల్లికాయ అని పిలుస్తారు. సంస్కృతంలో ఉసిరికాయకు ఐదారు పేర్లు వరకు ఉన్నాయి. ఆమలకం (గుణమును ధరించునది), ధాత్రి (దాది వంటిది), వయస్థ (వయస్సున నిలుపునది), ఫలరవ (సారవంతమైనది), అమృత (అమృతము వంటిది), శీతఫలి ( శీతవీర్యము కలది) అనే అర్థాలు కలిగిన పేర్లు ఉసిరికాయకు ఉన్నాయి. అలాగే, ఫాల్గుణ శుద్ధ ఏకాదశి మరో విధంగా కూడా ప్రసిద్ధమై ఉంది. ఈనాడు చిత్రరథుడు పరశురాముడిని పూజించాడని పురాణగాథ. దీనినే ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాల వారు 'కోరుకొండ ఏకాదశి' అనీ అంటారు. కోరుకొండలో నరసింహస్వామి కోవెలలో ఈనాడు గొప్ప తిరునాళ్ల జరుగుతాయి. కాకతీయుల అనంతరం ప్రసిద్ధికెక్కిన కాపయ నాయకుని కాలం నుంచి ప్రసిద్ధమైన క్షేత్రం ఇది. ఈనాడు వేలకొద్దీ జనం అక్కడికి వస్తారు. గోదావరి తీరంలో ఈ తీర్థకాలాన్ని పురస్కరించుకుని 'కోరుకొండ ఏకాదశికి కోడి గుడ్డులంత' అనే సామెత ఒకటి ఉంది. ఈ సామెత మామిడి కాయలకు సంబంధించి వాడతారు. మకర సంక్రాంతికి మంచి పూత మీద ఉండిన మామిడికాయలు ఇప్పటికి కోడిగుడ్డు పరిమాణానికి ఎదుగుతాయి. ఇది చెప్పడానికే పై సామెతను గోదావరి తీర ప్రాంతవాసులు తమ సంభాషణల్లో ప్రయోగిస్తుంటారు.

ఫాల్గుణ శుద్ధ ఏకాదశి నాడే మీన సంక్రమణం కూడా.

## ఫాల్గుణ శుద్ధ ద్వాదశి/నృసింహ ద్వాదశి

**మార్చి 15, మంగళవారం**

ఫాల్గుణ శుద్ధ ద్వాదశి నృసింహ ద్వాదశిగా ప్రతీతి. ఈ ద్వాదశి తిథి పుష్యమితో కూడి వస్తే ద్వాదశి గోవింద ద్వాదశి అనీ, ఆనాడు గంగా స్నానం మహా పాతక నాశనంగా ఉంటుందని తిథి తత్త్వం అనే గ్రంథంలో ఉంది. ఈనాడు మనోరథద్వాదశీ, సుకృత ద్వాదశీ, సుగతి ద్వాదశీ, విజయా ద్వాదశీ తదితర వ్రతాలు ఆచరించాలని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో వివరించారు. ఈనాడు ఆమలకీ వ్రతం చేస్తారని కూడా పేర్కొన్నారు. ఇది కూడా ఉసిరికాయ సంబంధమైన పర్వమే కావడం విశేషం. ఇంకా, ఈ తిథి నాడు పుండరీకాక్ష పూజలు కూడా చేసే ఆచారం ఉంది.

www.telugupatrika.net

# WELCOME TO INTERNATIONAL STUDENTS

## I-20 Issue (F-1 Student)

**International Students Accepted**

SEVIS Certified (F-1 Student)
Georgia State Education Commission Approved

www.atlantauniv.org
Phone (678) 731-7141
Text (678) 477-5275

***Degree Program***

***Bachelor of Business Administration***
***Master of Acupuncture and Oriental Medicine***
***Certificate in Massage Therapy***



**Atlanta University of Health Science**

**302 Satellite Blvd, NE, Suite 109, Suwanee, GA 30024**
**(678) 731-7141, (678) 477-5275 admission@atlantauniv.org**


www.telugupatrika.net



## ఫాల్గుణ శుద్ధ త్రయోదశి
### మార్చి 16, బుధవారం

ఫాల్గుణ శుద్ధ త్రయోదశి.. హోలీ పర్వానికి రెండ్రోజుల ముందు వచ్చే పర్వం. ఈనాడు కామదహనం నిర్వహిస్తారు. వీధుల కూడళ్లలో మంటలు వేస్తారు.

అలాగే, ఈనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి



ప్రాణాలర్పించి, అమరజీవి అయిన పొట్టి శ్రీరాములు గారి జయంతి. ఈయన భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడు. జాతిపిత మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం ఈయన జీవితాంతం పాటుబడ్డారు. ఈయన 1901, మార్చి 16న మద్రాసులో జన్మించారు. వీరి పూర్వీకులది నెల్లూరి జిల్లాలోని పడమటిపాలెం. 25 ఏళ్ల వయసులో భార్యను, బిడ్డను కోల్పోయిన ఈయన వైరాగ్యంతో సబర్మతి ఆశ్రమంలో చేరారు. అనంతరం స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 1952, అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి గారి ఇంట్లో ఈయన నిరాహార దీక్ష ప్రారంభించారు. 1952, డిసెంబర్ 15న దీక్షలోనే పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచారు. తదనంతర పరిణామాలతో అదే ఏడాది డిసెంబర్ 19న ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది.

## ఫాల్గుణ శుద్ధ చతుర్దశి
### మార్చి 17, గురువారం

ఫాల్గుణ శుద్ధ చతుర్దశి నాడు కూడా హోలికా దహన్ నిర్వహిస్తారు. దీనిని 'చోటీ హోలీ'గా వ్యవహరిస్తారు. ఇంకా ఈనాడు లలితా కాంత్యాఖ్యదేవీ వ్రతం ఆచరించాలని తిథి తత్త్వం అనే గ్రంథంలో ఉంది. అలాగే, ఈనాడు మహేశ్వర వ్రతం చేయాలని చతుర్వర్గ చింతామణి అనే గ్రంథం చెబుతోంది.

## ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి
### మార్చి 18, శుక్రవారం

ఫాల్గుణ శుద్ధ ఇది వసంత పూర్ణిమ తిథి. ఫాల్గుణ శుద్ధ పౌర్ణమిని మహా ఫాల్గుణీ అనీ వ్యవహరిస్తారు. దీనినే హోలికా పూర్ణిమా అనీ అంటారు. కొన్ని వ్రత గ్రంథాలు దీనిని డోలా పూర్ణిమగా వర్ణించాయి. ఈ పూర్ణిమ నాడు దక్షిణాది ప్రాంతాలలో కామ దహనం చేయడం ఆచారం. అందుకే ఈ పూర్ణిమను కాముని పున్నమి అంటారు. కాముడు ఈ రోజున దహనమయ్యాడని పురాణగాథ. అందుకే పంచాంగకర్తలు ఈ తిథిని కామదహన దినమని రాస్తారు. దక్షిణ భారతంలో కామదేవుని దహన దినంగానే కానీ, ఇది ఉత్తరాదిలో మాదిరిగా హోలికా దహన దినంగా అంత ప్రఖ్యాతం కాదు.

హోలిక అనే రాక్షసిని దగ్ధం చేసిన దానికి గుర్తుగా కామదహనం పేరిట మంటలు వేసే ఆచారం ఏర్పడిందని అంటారు. హోలిక అనే రాక్షసి పేరును బట్టే దీనిని హోలీ పర్వదినం అనే పేరు స్థిరపడింది. ఉత్తరాదిలో ఈ పర్వాన్ని చోటీ హోలీగా వ్యవహరిస్తారు.

### హోలిక రాక్షసి వృత్తాంతం

హోలిక అనే రాక్షసి దహనమైన వృత్తాంతానికి ప్రతీకగా హోలీ పండుగ వ్యాప్తిలోకి వచ్చిందని హేమాద్రికాండం, భవిష్యత్తు పురాణం, ధర్మసింధు, నిర్ణయసింధు అనే గ్రంథాలు చెబుతున్నాయి. వీటి ప్రకారం.. హిరణ్యకశిపుడి సోదరి హోలిక. కుమారుడైన ప్రహ్లాదుడు విష్ణుభక్తి పరాయణుడు కావడంతో ఆగ్రహించిన హిరణ్యకశిపుడు అతడిని ఎలాగైనా సరే వధించాలని అనేక ప్రయత్నాలు చేస్తాడు. విష్ణుమూర్తి అనుగ్రహం వల్ల ప్రహ్లాదుడు అటువంటి ప్రయత్నాలన్నిటినీ అధిగమించి క్షేమంగా ఉంటాడు. చివరకు హిరణ్యకశిపుడు ఒక ఉపాయం ఆలోచిస్తాడు. బ్రహ్మదేవుడి వరం వల్ల అతడి సోదరి హోలికకు ఓ పై వస్త్రం లభిస్తుంది. ఎంతటి భయంకరమైన అగ్ని అయినా ఆ వస్త్రం ధరించిన వారిని ఏమీ చేయదు. హోలికను ఆ వస్త్రాన్ని ధరించాలని చెప్పి, ప్రహ్లాదుడిని ఆమె ఒడిలో కూర్చోబెట్టి, తన భటుల చేత నిప్పు అంటింపచేస్తాడు హిరణ్యకశిపుడు. విష్ణుమాయ చేత హోలిక కప్పుకున్న ఆ మాయా వస్త్రం గాలికి ఎగిరిపోయి, చివరికి ఆ మంటల్లో ఆమే దగ్ధమవుతుంది. ప్రహ్లాదుడు క్షేమంగా బయటపడతాడు. ఈ విధంగా హోలిక దగ్ధమైన వృత్తాంతానికి ప్రతీకగా హోలీ పండుగ వ్యాప్తిలోకి వచ్చిందని చెబుతారు. దైవభక్తి ముందు ఎటువంటి మాయోపాయాలు పనిచేయవని, తన భక్తులను కష్టాల నుంచి కాపాడి, వారికి అన్నివేళలా భగవంతుడు



www.telugupatrika.net



రక్షగా ఉంటాడనే సందేశాన్ని ఈ వృత్తాంతం తెలియ చెబుతుంది.

ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడే లక్ష్మీ జననమని అంటారు. అందుకే ఈ తిథిని లక్ష్మీ జయంతి తిథిగానూ వ్యవహరిస్తారు. ఈ తిథి నాడు నైమిశారణ్యంలో గడిపితే విశేష ఫలితాలు కలుగుతాయని గదాధర పద్ధతి అనే వ్రత గ్రంథంలో వివరించారు.

మధుర మీనాక్షి దేవి తపస్సు చేసి సుందరేశ్వరస్వామిని ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడే వివాహం చేసుకుందని అంటారు. అందుకే దక్షిణాది రాష్ట్రాల్లోని పలు ఆలయాల్లో ఈ పూర్ణిమ నాడు కల్యాణ వ్రతం ఆచరించే సంప్రదాయం ఉంది.

భగవద్గీత, కృష్ణతత్వాన్ని విస్తృతంగా ప్రచారం చేసిన చైతన్య మహాప్రభు వారి జయంతి తిథి కూడా ఈనాడే.

### ఫాల్గుణ బహుళ పాడ్యమి
### మార్చి 19, శనివారం

ఫాల్గుణ బహుళ పాడ్యమినే హోలీ పర్వదినంగానూ భావిస్తారు. ఫాల్గుణ పూర్ణిమ తరువాత దినమే కొన్ని ప్రాంతాల వారికి కొత్త సంవత్సర ఆరంభ దినం కూడా. హోలీ వసంతాగమన సూచిక పర్వం. వసంతాన్ని ఆహ్వానిస్తూ పిల్లా, పెద్దా అందరూ ఆనందోత్సాహాలతో రంగునీళ్లు, పూలు ఒకరిపై ఒకరు చల్లుకుని ఆనందిస్తారు. ఇలా ఒకరినొకరు రంగునీళ్లతో తడుపుకోవడం అనే ప్రక్రియ దాదాపు రోజంతా సాగుతుంది. ఎర్ర రంగు నీళ్లను వసంతాన్ని చల్లుకోవడాన్ని కొన్ని ప్రాంతాల్లో రంగ్‌లీల అంటారు. పూర్ణిమ నాడు మంటలు వేసే తతంగం పూర్తి కాగానే, ఈ రంగ్‌లీల ఆరంభమవుతుంది.

హోలీ పర్వం అతి ప్రాచీనమైనదే కాక.. ఆధునికమైనది కూడా. అంతేకాదు, వివిధ దేశాల్లో కూడా ఈ వసంత వేడుక ఆచరణలో ఉంది. హోలీ వసంత రుతు సంబంధ పర్వం. ఈ సమయానికి రాగి రంగుతో చిగుళ్ల ఆకు పచ్చరంగుతో పత్రాలు పలు రకాల రంగులతో పువ్వులు పోటమరిస్తాయి. తొలకరి పంటలన్నీ ఇంటికి చేరతాయి. పునాస పంటలన్నీ పసిడి ముఖాల పసిమితో ఉంటాయి. ఈ రంగుల వాతావరణమే హోలీలో వాడే రంగులకు ప్రతీక అని అంటారు.

ఇంకా ఫాల్గుణ బహుళ పాడ్యమి తిథి నాడు ధూళి వందనం అనే పండుగ చేస్తారని కొందరు చెబుతారు. మొత్తానికి ఇది వసంతారంభోత్సవ సమయం. అయితే, మన తెలుగు క్యాలెండర్ల ప్రకారం.. పౌర్ణమి నాడే హోలీ పర్వమని పేర్కొన్నారు.

### ఫాల్గుణ బహుళ విదియ
### మార్చి 20, ఆదివారం

ఫాల్గుణ బహుళ విదియ కూడా కామ మహోత్సవంగానే వ్యవహారికంలో ఉంది. అయితే, ఇది ఆచరణలో మాత్రం ఎక్కడా కనిపించదు. ఇక్కడ 'కామ' ప్రస్తావనను బట్టి ఇది కూడా హోలీ సంబంధ పర్వంగానే భావించాలి. హోలీ మర్నాడే వచ్చే తిథి కాబట్టి, ఇది దానికి అనుబంధంగా వచ్చే తిథిపర్వమని భావించవచ్చు.



### ఫాల్గుణ బహుళ తదియ
### మార్చి 21, సోమవారం

ఫాల్గుణ బహుళ తదియ తిథిని కల్పాది దినంగా ఆయా వ్రత గ్రంథాలు పేర్కొంటున్నాయి.

### ఫాల్గుణ బహుళ చతుర్థి
### మార్చి 22, మంగళవారం

ఫాల్గుణ బహుళ చతుర్థి వినాయక పూజకు ఉద్దిష్టమైన తిథి. దీనినే సంకష్ట హర చతుర్థి అని కూడా అంటారు. ఇంకా ఈ తిథి వ్యాసరాజ స్మృతి దినంగా కూడా ప్రసిద్ధి. వ్యాసరాయ స్వామి శ్రీకృష్ణదేవరాయలకు సమకాలికుడు. రాజ వ్యవహారాలు, యుద్ధ విషయాలలో రాయల వారు ఈయన సలహాలు సూచనలు పొందే వారని ప్రతీతి. రాయచూరు యుద్ధంలో రాయలు విజయానికి వ్యాసరాయల వారి వ్యూహమే కారణమని అంటారు. చతుర్థి తిథి ఘడియల్లోనే పంచమి తిథి కూడా ప్రవేశిస్తోంది. ఈ కారణంగా ఇదేరోజు రంగ పంచమి వ్రతాలను ఆచరించాలి.

### ఫాల్గుణ బహుళ షష్ఠి
### మార్చి 23, బుధవారం

ఫాల్గుణ బహుళ షష్ఠి దేవసేనకు అధిపతి అయిన కుమారస్వామిని పూజించడానికి అనువైన తిథి. ప్రత్యేకించి తమిళనాట షష్ఠి నాడు ఈయనకు ప్రత్యేక పూజలు జరుగుతాయి. కుమారస్వామి.. వివిధ ప్రాంతాల్లో స్కందుడు, సుబ్రహ్మణ్యేశ్వరుడు, షణ్ముఖుడు అనే పేర్లతోనూ ప్రసిద్ధమై ఉన్నాడు.

www.telugupatrika.net

### ఫాల్గుణ బహుళ అష్టమి
**మార్చి 25, శుక్రవారం**

ఫాల్గుణ బహుళ అష్టమి తిథి.. సీతాదేవి పుట్టిన రోజు. ఈమె జనక మహారాజు కుమార్తె. రాముడి భార్య. ఈమె పూర్వం వేదవతి అనే




కన్యక. కుశధ్వజుడు, మాలావతి అనే ముని దంపతులకు జన్మించింది. పుట్టిన వెంటనే పురిటింటి నుంచి వేదఘోష వెలువడటంతో వేదవతి అనే పేరు పెట్టారు. ఒక సందర్భంలో తల్లిదండ్రులను పోగొట్టుకున్న వేదవతి తపోదీక్షలోకి వెళ్లిపోయింది. విష్ణును తప్ప వేరెవరినీ పెళ్లాడనని ప్రతినబూనింది. తపోదీక్షలో ఉన్న ఆమెను రావణుడు తాకుతాడు. దీంతో ఆగ్రహోద్రగురాలైన ఆమె అయోజనిగా ఈ భూమిపై తాను తిరిగి పుట్టి నిన్ను పుత్రమిత్ర కళత్రంగా సర్వనాశనం చేస్తానని శపిస్తుంది. అన్నట్టే యోగాన్ని సృష్టించుకుని ఆహుతైపోతుంది. పిమ్మట భూమిలో జనకుడికి పసిబిడ్డగా దొరకగా, సీతగా నామకరణం చేసి పెంచుకుంటాడు. రాముడిని పెళ్లాడి.. తదనంతరం చోటుచేసుకున్న పరిణామాల రీత్యా రావణ సంహారానికి కారకురాలవుతుంది. ఇంకా ఈనాడు కాలాష్టమి, శీతలాష్టమి అనే పర్వాలు కూడా జరుపుకుంటారని ఆయా వ్రత గ్రంథాలలో ఉంది.

### ఫాల్గుణ బహుళ ఏకాదశి
**మార్చి 28, సోమవారం**

ఫాల్గుణ బహుళ ఏకాదశి పాప విమోచన ఏకాదశిగా ప్రసిద్ధి. ఇంకా స్మార్త ఏకాదశి అనీ అంటారు. నీలమత పురాణంలో తెలిపిన ప్రకారం ఈనాడు కాశ్మీర్‌లో ఛందో దేవపూజ చేస్తారు. అలాగే, ఈనాడు కృష్ణైకాదశి వ్రతం ఆచరిస్తారని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది. ఈ ఏకాదశినే కామద ఏకాదశి అని కూడా వ్యవహరిస్తారు. తెలుగు సంవత్సరంలో ఇది చివరి ఏకాదశి. ఈ ఏకాదశి ఆవిర్భావం వెనుక ఆసక్తికరమైన కథ ఉంది.

పూర్వం కుబేరుని పుష్ప వాటికలో అప్సరసలు విహరిస్తుండే వారు. ఎంతో అందమైన ఆ ఉద్యానవనంలో దేవతలతో పాటు మునీశ్వరులు తపస్సు చేసుకుంటుండే వారు. ఆ పుష్ప వనానికి ఒకనాడు ఇంద్రుడు తన పరివారంతో వస్తాడు. ఆ వనంలో మేధావి అనే పేరు గల మునీశ్వరుడు ఉన్నాడు. ఇంద్రుని పరివారంలో ఉన్న మంజుఘోష అనే అప్సరస.. మేధావి ముని తపస్సుకు భంగం కలిగించాలని ఎత్తులు వేస్తుండేది. ఈ క్రమంలో ఒకనాడు ఆమె పట్ల మోహావేశుడైన ముని.. తన తపస్సును వదిలి ఆమెతో గడుపుతుంటాడు. కొన్నాళ్లకు తన లోకానికి వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని ఆ మునిని మంజుఘోష అడుగుతుంది. అయితే మేధావి ముని ఆమె అభ్యర్థనను తిరస్కరిస్తాడు.



అలా యాభై ఏడు సంవత్సరాల తొమ్మిది నెలల మూడు రోజులు గడిచిపోయాయి. చివరకు ఆమె తనతో గడిపిన కాలాన్ని లెక్క వేసుకోవాలని మునికి చెబుతుంది. ఆమెతో గడిపిన రోజుల్ని లెక్కబెట్టుకున్న మేధావి ముని.. అన్ని రోజులు వృథామైపోయినందుకు చింతిస్తాడు. ఆ కోపావేశంలో మంజుఘోషను దారుణంగా శపిస్తాడు. తనకు శాపవిమోచనం ఇవ్వాలని ఆమె అభ్యర్థిస్తుంది. శాంతించిన ముని.. ఫాల్గుణ బహుళ ఏకాదశి నాడు పాప



విమోచన వ్రతాన్ని ఆచరించాలని తరుణోపాయం చెబుతాడు. ఆయన సలహాను అనుసరించి మంజుఘోష ఈ ఏకాదశి నాడు పాప విమోచన వ్రతాన్ని ఆచరిస్తుంది. ఫలితంగా ఆమె శాప విమోచనాన్ని పొందుతుంది. ఆమెకు శాప విముక్తి కలిగించిన ఏకాదశి కాబట్టి ఇది శాప విమోచన ఏకాదశి అయ్యింది.

ఫాల్గుణ బహుళ ఏకాదశి నాడు సూర్యోదయానికి ముందే లేచి, కాలకృత్యాలు తీర్చుకుని, స్నానం చేసి, ఆ రోజు ఉపవాసం ఉండి, ఏదైనా ఆలయాన్ని దర్శించుకోవాలి. విష్ణు సహస్ర నామాన్ని పారాయణం చేయాలి.

### ఫాల్గుణ బహుళ ద్వాదశి
**మార్చి 29, మంగళవారం**

ఫాల్గుణ బహుళ ద్వాదశి నాడు ప్రదోష వ్రతాన్ని ఆచరిస్తారు. ఈనాడు నృసింహ ద్వాదశి వ్రతం ఆచరించాలి. నీలమత పురాణం అనే వ్రత గ్రంథంలో మాత్రం ఈనాడు ఫాల్గుణ శ్రవణ ద్వాదశి వ్రతం ఆచరించాలని ఉంది. యోగేశ్వర భగవానుడిని పూజించాలని మరికొన్ని వ్రత గ్రంథాలలో ఉంది.

### ఫాల్గుణ బహుళ చతుర్దశి
**మార్చి 31, మంగళవారం**

ఫాల్గుణ బహుళ చతుర్దశినే పిశాచ చతుర్దశి అని కూడా అంటారు. ఈ తిథి నాడు శివపూజ చేసి పిశాచాల శాంతి కోసం బలి ఇవ్వాలని నీలమత పురాణంలో ఉంది.



www.telugupatrika.net



ఈరోజు చేయవలసిన పనిని రేపటికి వాయిదా వేయకు.

# Home Decorators of America

*Decorate Your Home Like a Palace with Furniture You Have Never Seen Before!*





- One of a Kind Designer Furniture
- Custom Indian Furniture
- Chandeliers - Free Installation
- Custom Draperies
- Indian all Wool & Cashmere Silk Rugs

*12 Months Same as Cash!*

- Free Delivery
- Anywhere in the U.S.
- No Installation Fees
- No Designer Fees - Free Quotes
- Room by Room Layouts









**Call Shyam Garg 478-361-5558 or Lynn Gunter 770-584-9094**

(Inside Global Mall) 5675 Jimmy Carter Blvd., Ste 102 & 103, Norcross, GA 30071
Show Room Hours: Open 7 Days - 12:00 pm to 8:00 pm • Tel: 770-209-8999 • Tollfree: 1800-567-5686
e-mail: shyamgarg@sonalimports.com • www.thesonalfurniture.com • www.sonalimports.com

www.telugupatrika.net

# మహేశా పాపవినాశా

ఓం నమ: శివాయా
నవనీత హృదయా
తమ: ప్రకాశా
తరుణేందు భూషా
నమో శంకరా! దేవదేవ




మహేశా పాపవినాశా కైలాసవాసా ఈశా
నిన్ను నమ్మినాను రావా నీలకందరా దేవా
మహేశా పాపవినాశా కైలాసవాసా ఈశా
నిన్ను నమ్మినాను రావా నీలకందరా దేవా

భక్తియేదో, పూజలేవో తెలియనైతినే ॥భ॥
పాపమేదో పుణ్యమేదో కాననైతినే దేవా ॥భ॥
మహేశా పాపవినాశా కైలాసవాసా ఈశా
నిన్ను నమ్మినాను రావా నీలకందరా దేవా

మంత్రయుక్త పూజచేయ మనసు కరుగునా ॥మం॥
మంత్రమో, తంత్రమో ఎరుగనైతినే ॥మం॥
నాదమేదో వేదమేదో తెలియనైతినే ॥నా॥
వాదమేల పేదబాధ తీర్చరావయా స్వామీ ॥వా॥
మహేశా పాపవినాశా కైలాసవాసా ఈశా
నిన్ను నమ్మినాను రావా నీలకందరా దేవా




ఏకచిత్తమున నమ్మిన వారికి శోకము తీర్తువో రుద్రయ్య ॥ఏ॥
ప్రాతకముగ చిరు వేట చూపి నా ఆకలి దీర్చగ రావయ్య ॥ప్రా॥
దీటుగ నమ్మితి గనవయ్యా వేట చూపుమా రుద్రయ్యా ॥దీ॥
వేట చూపుమా రుద్రయ్యా.. వేట చూపుమా రుద్రయ్యా ॥వే॥

ఈ గీతం బహుళ ప్రేక్షకాదరణ పొందినది. 1954లో వచ్చిన 'కాళహస్తి మహాత్మ్యం' చిత్రంలోనిదీ పాట.
శివుడి పాటలు తెలుగు సినిమాల్లో అనేకం వచ్చాయి. అవన్నీ వేటికవే ప్రత్యేకం. అలాగే ఈ పాట కూడా ఎంతో ప్రత్యేకం. తోలేటి ఈ గీత రచయిత కాగా, **ఘంటసాల వెంకటేశ్వరరావు** గారు రాగయుక్తంగా, శివభక్తి ప్రతిఫలించేలా ఆలపించారు. ఈ గీతానికి ఆర్.సుదర్శనం, ఆర్.గోవర్దనం మంచి బాణీలు అందించారు.
భక్తి, ఆధ్యాత్మికత అంటే తెలియవు.. మంత్రాలు, తంత్రాలు రావు.. నాదమేదో, వేదమేదో తెలియదు. ఇవేవీ తెలియని, రాని ఓ సాధారణ భక్తుడు తనకు వేట దొరకాలని, ఆ రోజుకు ఆకలి తీర్చాలని శివుడికి భక్తితో, తనకు తోచిన పదాలతో ప్రార్థిస్తూ పాడుకునే పాట ఇది. తప్పక వినాల్సిన పాట ఇది.

## ఓం నమ: శివాయ

**మార్చి 1, 2022, మంగళవారం**

**మహా శివరాత్రి పర్వదినం**

## శివసహస్ర నామాల ఆవిర్భావం



విష్ణు సహస్ర నామాల గురించి, వాటి విశేషాల గురించి మహా భారత కథ చెబుతుంది. మళ్లీ అంతటి శక్తి కలిగిన శివ సహస్ర నామాలు ఎలా ఉద్భవించాయి? దాంతో పాటుగా శ్రీ మహావిష్ణువు చేతిలోకి సుదర్శన చక్రం ఎప్పుడు వచ్చి చేరింది? అనే విషయాలను గురించి వివరించి చెప్పే కథా సందర్భం శివ పురాణం కోటి రుద్ర సంహిత 35, 36 అధ్యాయాలలో కనిపిస్తుంది.
సర్వ ఆపదల నుంచి ముక్తిని పొందడం కోసం శివ రూప ధ్యానం, శివ సహస్ర నామ పఠనం ఉపకరిస్తాయని మహా విష్ణువుకు సాక్షాత్తూ శివుడే చెప్పాడు. నిత్యం శివ సహస్ర నామాలను పఠించినా, పఠింప చేసినా దు:ఖమనేది ఉండదు. ఆపదను పొందిన వారు శివ సహస్ర నామాలను యథావిధిగా వందసార్లు పఠిస్తే శుభం కలుగుతుంది. ఈ స్తోత్రం రోగాలను నాశనం చేసి విద్యను, ధనాన్ని, సర్వ కార్యాలను నిత్య శివభక్తిని అందిస్తుంది. ఇలాంటి ఉత్తమ ఫలితాలు ఎన్నెన్నో శివ సహస్ర నామ పఠనం వలన దక్కుతాయని శివ సహస్ర నామ పఠన ఫలంలో శివుడే చెప్పాడు.



www.telugupatrika.net

# ప్రేమంటే.. ఏమిటంటే..

ప్రేమ.. సినిమాల్లో దీనికి మించిన హిట్ సబ్జెక్ట్ లేదు. ఈ ప్రేమకథా సినిమాల్లో హీరోల సంగతెలా ఉన్నా హీరోయిన్లదే కీలక'పాత్ర'. ఆయా ప్రేమకథల్లో జీవిస్తూ నటించే వీరు నిజ జీవితంలో ప్రేమలో పడ్డారా? ప్రేమ గురించి వీరి ఫీలింగేమిటి?.. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో మంచి అవకాశాలు అందిపుచ్చుకుంటున్న ముగ్గురు హీరోయిన్లు ప్రేమ గురించి తమ మనసులో మాటేమిటో చెబుతున్నారు.. చదివేయండి మరి..



## నా ప్రేమకథలు చాలానే ఉన్నాయి..

"అందరిలాగానే నా జీవితంలోనూ చిన్న చిన్న ప్రేమకథలు చాలా ఉన్నాయి. అవన్నీ స్కూల్ డేస్‌లోనివే. అవిప్పుడు తలుచుకుంటే నవ్వొస్తుంది. నిజానికి అవే అందమైన జ్ఞాపకాలేమో!?. స్కూల్ డేస్‌లో నాకు పువ్వులిచ్చిన వాళ్లున్నారు. నేనూ పువ్వు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన సందర్భాలున్నాయి. ఇప్పుడైతే ప్రేమకు చోటులేదు. ఎందుకంటే సినిమాల్లో బిజీ కదా!. ప్రస్తుతం కెరీర్..లైఫ్.. వీటితోనే నా ప్రేమ. అందమైన ప్రేమకథల్లో నటించినపుడు చిన్ననాటి అనుభూతులు గుర్తుకువస్తాయి. 'ఊహలు గుసగుసలాడే..', 'ప్రేమకథ' వంటివి నేను చేసిన, నాకు నచ్చిన ప్రేమకథా సినిమాలు"

**- రాశిఖన్నా**



## సినిమాతోనే నా ప్రేమ

"అందరం ఏదో స్టేజ్‌లో ప్రేమలో పడతాం. ఇది అసహజమేమీ కాదు. ఈ ప్రేమలో ఓడుతాం.. ఒక్కోసారి గెలుస్తాం.. అందరిలాగే నిజ జీవితంలో నాకూ ప్రేమకథ ఉంటుంది. అయితే ప్రస్తుతానికి నేను సినిమాతో మాత్రమే ప్రేమలో ఉన్నా. భవిష్యత్తులో ఒకవేళ ప్రేమలో పడితే ఆ ప్రేమకథను తప్పకుండా అందరికీ నేనే చెబుతా. ప్రేమించడం అంటే జీవించడమే కదా!. ప్రేమ లేని జీవితం జీవితమే కాదు. మనల్ని మనం ప్రేమించుకుంటూ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ప్రేమిస్తే జీవితం చాలా అందంగా మారిపోతుంది"

**- పూజాహెగ్డే**

## నచ్చినోడు దొరికితే..

"జాకీ భగ్నానీతో నా ప్రేమను ఆస్వాదిస్తున్నా. మనసుకు నచ్చినోడు దొరికితే జీవితం పండుగే. నా జీవితంలోని అన్ని రోజులు ప్రేమకే అంకితం. నటిగా చాలా ప్రేమకథా సినిమాల్లో నటించాను. వాటి ద్వారా ప్రేమ ఇంకా ఎంత అందమైనదో తెలిసి వచ్చింది. నేను చేసిన సినిమాల్లోని లవ్ సీన్స్ నాకు ప్రేమ గురించి మరింత తెలియచెప్పాయి. ఒక్కో పాత్ర ఒక్కో జీవితాన్ని, ఒక్కో రకమైన ప్రేమను పరిచయం చేశాయి. ప్రేమ జీవితం ఎప్పటికీ ప్రత్యేకం"

**- రకుల్‌ప్రీత్‌సింగ్**



www.telugupatrika.net

CardioVascular Group



# Your Heart is Our Specialty

Cardiovascular Group is dedicated to keeping you healthy and conquering heart disease. Our experienced team of doctors will walk you through every step of learning about heart care and treating heart problems and conditions.

## NINE CONVENIENT LOCATIONS

Lawrenceville | Snellville | Duluth | Johns Creek | Buford
Suwanee | Gainesville | Dacula | Loganville

## WE WOULD LOVE TO HEAR FROM YOU

Our business hours are Monday - Friday, 9:00 am - 5:00 pm.

**(770) 962–0399** or visit us online at **www.cvgcares.com**



### Sreeni R. Gangasani, M.D.

Dr. Gangasani specializes in clinical cardiology, cardiac catheterization, pacemaker implantation, echocardiography and heart failure.

Dr. Gangasani cares for patients at our Suwanee, Lawrenceville, Buford, Duluth and Hamilton Mill offices.



### Salil J. Patel, M.D.

Dr. Patel specializes in preventive cardiology and management of advanced cardiac disease.

Dr. Patel cares for patients at our Lawrenceville and Johns Creek offices.

www.telugupatrika.net

www.telugupatrika.net


# THE COURT OF FLAVORS

## @ GLOBAL MALL

ARE YOU IN THE MOOD FOR FRESHLY MADE

- HOT PIZZA
- VEGETARIAN THALI
- CHAAT
- DOSA
- INDO-CHINESE OR CUSTOM MADE PAAN



**COME DINE WITH US!**

WELCOMING OUR NEWEST ADDITION

Amul
Veg. Restaurant

amsglobalmall.com

Global MALL

5675 Jimmy Carter Blvd. • Norcross GA 30071 • Phone. 770 416 1111

www.telugupatrika.net


# The funeral home of choice for Hindu Services

**At Wages & Sons, we understand that the individual soul has no beginning and no end and may pass into another incarnation after death.**

We adhere to the traditional Hindu funeral – a cremation followed by the ashes being returned to a sacred river or another holy place. The cremation process releases the soul from the body, allowing it to move on to another incarnation.

Providing superior care and unparalled attention to detail, Wages & Sons will help you arrange a beautiful, natural and pure service – all while treating your loved one with dignity and honor every step of the way.



## Our Services

Funeral Services
Cremation Services
Keepsake Jewelry
On-Site Cremation Services
Immediate Services



Wages & Sons
FUNERAL HOMES & CREMATORIES

Lawrenceville
(678) 500-8007

Honoring Life. *No Regrets.*
WagesAndSons.com

Stone Mountain
(678) 500-8717

Find us on Facebook Facebook.com/WagesAndSons

©Wages & Sons




www.telugupatrika.net


# DESI BROTHERS
## FARMERS MARKET

PHONE : (470) 740-2555
FAX : (470) 246-5720
EVERYDAY : 10AM-09PM

## Vipul's Kitchen

PHONE : (470) 740-2555
TUE-SUN : 11AM-08PM

2255 PLEASANT HILL RD #450, DULUTH, GA 30096 | 470-740-2555

DESI BROTHERS FARMER MARKET | Memphis - Austin - Sugarland - Duluth | Open Everyday 10-09

www.telugupatrika.net




